ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 9 జనవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 279 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## కేటీఆర్‌పై మరో ఫిర్యాదు..

ఓఆర్ఆర్ టోల్ అక్రమాలపై ఏసీబీ దర్యాప్తు చేయాలంటూ యుగేందర్ గౌడ్ ఫిర్యాదు



# త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు

## సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
## కాంగ్రెస్ కార్యకర్తలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు



**హైదరాబాద్, జనవరి 8 (అక్షరం న్యూస్)**
: రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. అందువల్ల ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి అధ్యక్షతన గాంధీభవన్‌లో బుధవారం జరిగిన టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ(పీఏసీ) భేటీలో సీఎం పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ జనవరి 26 నుంచి రైతు భరోసా అందించబోతున్నామని, వ్యవసాయ కూలీల కుటుంబాలకు రూ. 12 వేల చొప్పున ఇవ్వనున్నామని చెప్పారు.

## ఫార్ములా ఈ రేస్ కేసులో
# టాప్ గేర్‌లో ఎంక్వైరీ..

## విచారణలో సంచలనాలు వెల్లడి!



**హైదరాబాద్, జనవరి 8 (అక్షరం న్యూస్)**
తెలంగాణ రాజకీయాన్ని షేక్ చేస్తోన్న ఫార్ములా ఈ రేసు కేసులో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఫార్ములా ఈ రేస్ ఎంక్వైరీపైనే ఏసీబీ, ఈడీ ఆఫీసులు ఫుల్ ఫోకస్ పెట్టాయి. నిందితులుగా ఉన్న అధికారులపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నాయి. డబ్బుల బదిలీలో కీలకంగా వ్యవహరించిన బీఎల్ఎన్ రెడ్డిని ఈడీ విచారించింది. ఫెమా ఉల్లంఘన, మనీలాండరింగ్ కోణంలోనే విచారణ జరిగింది. ఎఫ్ఈవో కంపెనీకి డాలర్లలో చెల్లించేందుకు ఆర్‌బీఐ అనుమతి తీసుకోకపోవడంపై ఈడీ ఫోకస్ పెట్టింది. అనుమతులు లేకుండా 55 కోట్లు ఎఫ్ఈఓకి బదిలీ చేయడంపై ఈడీ ఆరా తీసింది.అయితే తమకున్న పరిధిలోనే డబ్బులను బదిలీ చేశామని ఈడీ ముందు హెచ్ఎండీఏ అధికారి బీఎల్ఎన్ రెడ్డి చెప్పారు. ఉన్నతాధికారుల అనుమతితోనే ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు ద్వారా డబ్బులు బదిలీ చేసినట్టు ఈడీకి సమాచారం ఇచ్చారు

## సింగరేణికి స్పెషల్ క్యాంపెన్
# 4.0 పురస్కారం

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా బలరామ్ స్వీకరణ




**హైదరాబాద్, జనవరి 8 (అక్షరం న్యూస్)**
పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ ఎక్కువ సంఖ్యలో ప్రదేశాలను పరిశుభ్రం చేసినందుకు సింగరేణి కాలరీస్ కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్పెషల్ క్యాంపెన్ 4.0 లో ఎక్కువ ప్రాంతాలను పరిశుభ్ర పరిచిన (మ్యాగ్జిమమ్ నెంబర్ ఆఫ్ సైట్స్ క్లీన్డ్ ) విభాగంలో అవార్డు వరించింది.ఢిల్లీలో బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో

## స్వయం సహాయక సంఘాలకు
# సోలార్ పవర్ ప్లాంట్ లు

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ..
స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి
త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం
స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు
జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ..



హైదరాబాద్, జనవరి 8 (అక్షరం న్యూస్)

రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యంగా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటును ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం

# తిరుపతిలో పెను విషాదం..

## వైకుంఠ ద్వార దర్శన టికెట్ల కోసం వెళ్లి..తిరుపతిలో
# తొక్కిసలాటలో ఆరుగురు మృతి





**తిరుపతి జనవరి 8 (అక్షరం న్యూస్)**
తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకన్ల జారీ సందర్భంగా అపశృతి జరిగింది. శ్రీనివాసం, బైరాగిపట్టెడ, సత్యనారాయణపురం కేంద్రాల వద్ద భక్తులు టోకెన్ల కోసం భక్తులు పోటీ పడడంతో తోపులాట జరిగింది. ఈ తోపులాటలో నలుగురు భక్తులు మరణించారు. ఇందులో తమిళనాడుకు చెందిన భక్తురాలు మల్లిక అక్కడికక్కడే మరణించగా, మరో ముగ్గురు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఘటనలో మరో ఆరుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. తొక్కిసలాటలో గాయపడిన వారిని అధికారులు, పోలీసులు రుయా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.బాధితుల హాహాకారాలతో రుయా ఆసుపత్రి ఎమర్జెన్సీ ప్రాంగణం గందరగోళంగా మారింది. వైద్యులు వేగంగా స్పందించి బాధితులకు చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుంది. వైకుంఠ తిరుపతిలో ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణునివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, బైరాగిపట్టెడలోని రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎంఆర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవకోనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైకుంఠ ద్వార దర్శనం టోకన్లు జారీ చేస్తున్నారు.ఈ క్రమంలో బుధవారం ఉదయం నుంచి

# తిరుపతిలో పెను విషాదం..

క్యూ లైన్లలో భక్తులు పడిగాపులు కాస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి బైరాగి పట్టెడ పార్కు వద్ద భక్తులను క్యూలోకి అనుమతించడంతో ఉద్రిక్తత ఏర్పడింది. భక్తులు పెద్ద ఎత్తున రావడంతో తోపులాట జరిగింది. తిరుమల వైకుంఠ ద్వార దర్శన టికెట్ల జారీలో అపశృతి చోటు చేసుకుంది. వైకుంఠ దర్శన టికెట్ల కోసం భక్తులు ఎగబడడంతో జరిగిన తొక్కిసలాటలో మృతుల సంఖ్య ఆరుగురికి చేరింది. టికెట్ల కోసం భక్తులు పెద్దఎత్తున రావడంతో టీటీడీ సిబ్బంది పద్మావతి పార్కు నుంచి క్యూలైన్‌లోకి వారిని ఒక్కసారిగా వదిలారు. దీంతో శ్రీనివాసం, బైరాగిపట్టెడ, సత్యనారాయణపురం కేంద్రాల వద్ద పెద్దఎత్తున తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో తమిళనాడు (%ఖుఎఆశ్రీ చీఏుఐబ%)కు చెందిన మల్లిక (%మీుశ్రీశ్రీఱఅఏు%) సహా పలువురు భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో వారిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు.
అయితే మల్లిక అనే మహిళను ముందుగా ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అనంతరం రుయాకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందింది. కాగా, తొక్కిసలాటలో గాయపడిన మిగిలి వారిని సిమ్స్, రుయాకు తరలించారు. రుయాలో చికిత్సపొందుతూ మరో ముగ్గురు భక్తులు మృతిచెందారు. దీంతో మృతుల సంఖ్య నాలుగుకు చేరింది. అయితే తాజాగా స్విమ్స్‌లో చికిత్సపొందుతూ మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. మృతుల సంఖ్య ఆరుకు చేరింది.

**సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి..**

కాగా, ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్, హోంమంత్రి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టోకెన్ల కోసం వెళ్లి పలువురు భక్తులు తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి వెళ్లి సహాయ చర్యలు చేపట్టాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు వెంటనే మెరుగైన వైద్య సహాయం అందించాలని ఆదేశించారు. తొక్కిసలాట జరిగిన ప్రాంతాలు, ఇతర ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. క్షతగ్రాతులకు అందుతున్న చికిత్సపై అధికారులతో ఫోన్లో మాట్లాడి వివరాలు ఆరా తీశారు. జిల్లా, టీటీడీ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

# ఫార్ములా ఈ రేస్ కేసులో టాప్ గేర్‌లో ఎంక్వైరీ..

బీఎల్ఎన్ రెడ్డి. 46 కోట్ల రూపాయలను విదేశీ మారక దవ్యం రూపంలో చెల్లించినట్టు ఈడీ ముందు స్పష్టం చేశారు. రెండవ దఫా రేసింగ్‌కు ఆటంకం లేకుండా ఉండేందుకు చెల్లింపులు చేశామని ఈడీ ముందు బీఎల్ఎన్ రెడ్డి స్టేట్‌మెంట్ ఇచ్చారు. రెండవ దఫా రేసింగ్ అడ్వాన్స్ చెల్లించకపోతే రేసు రద్దయ్యే అవకాశం ఉండటంతోనే డబ్బులు చెల్లించామని ఈడీ ముందు స్టేట్మెంట్ ఇచ్చినట్టు సమాచారం. రేస్ సక్రమంగా నిర్వహించేందుకు స్పాన్సర్ లేకపోవడంతో %ఎవీణాూ%నే రంగంలో దిగి డబ్బులు చెల్లించినట్టు ఈడీ ముందు బీఎల్ఎన్ రెడ్డి వివరించారు.
ఫార్ములా–ఈ రేస్ కేసులో ఏ2గా ఉన్న అరవింద్‌కుమార్‌ను ఏసీబీ విచారించింది. గతంలో పురపాలక శాఖ స్పెషల్ సీఎస్‌గా ఉన్న అరవింద్.. అగ్రిమెంట్ సమయంలో కీలకంగా వ్యవహరించారు. ఈ కేసులో దానకిషోర్ స్టేట్‌మెంట్ ఆధారంగా అరవింద్‌ను ఏసీబీ విచారించింది. హైదరాబాద్‌లో సీజన్ 2 నిర్వహణ కోసం %ఎవీణాూ%పై అదనపు భారం ఎందుకు మోపారు? గవర్నర్ అనుమతి లేకుండా మొదటి అగ్రిమెంట్‌ను ఎందుకు రద్దు చేశారు? రెండో అగ్రిమెంట్ చేసుకునే సమయంలో కాంపిటెంట్ అథారిటీకి ఎందుకు చెప్పలేదు? ఎన్నికల కోడ్ అమల్లో సమయంలో అగ్రిమెంట్ ఎందుకు చేసుకున్నారు? %ఎవీణాూ% బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌తో పాటు ఆర్థిక శాఖ అనుమతి ఎందుకు తీసుకోలేదు? వంటి ప్రశ్నలను అరవింద్ కుమార్‌పై ఏసీబీ సంధించింది.
ఇక ఈ కేసులో కేటీఆర్ న్యాయపోరాటం కొనసాగుతూనే ఉంది. క్వాష్ పిటిషన్‌పై హైకోర్ట్ తీర్పును సవాల్ చేస్తూ ఇప్పటికే సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు విచారణపై హైకోర్ట్‌లోనూ పిటిషన్లు వేశారు. ఈ కేసులో ఓవైపు కేటీఆర్ న్యాయపోరాటం, మరోవైపు విచారణ జరుగుతుండగానే.. కేటీఆర్‌పై ఏసీబీతో పాటు ఈడీకి మరో ఫిర్యాదు వచ్చింది. %ూ==% అక్రమాలపై విచారణ జరపాలని బీసీ పొలిటికల్ జేఏసీ ఫిర్యాదు చేసింది. %ూ==%లో 7 వేల 380 కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఆరోపించింది. ఇందులో పాత్రపై విచారణ చేయాలని కోరింది. %ూ==% టోల్ లీజ్‌పై క్విడ్‌ప్రోకో జరిగిందని ఆరోపించింది. ఎలక్టోరల్ బాండ్స్‌పై ఫోరెన్సిక్ ఆడిట్ జరపాలనీ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పాలసీ నిర్ణయాలపై దర్యాప్తు జరపాలనీ బీసీ పొలిటికల్ జేఏసీ ఫిర్యాదు చేసింది. కేటీఆర్‌తో పాటు కేసీఆర్‌పైనా ఫిర్యాదు చేసింది బీసీ పొలిటికల్ జేఏసీ.

# అన్నీ జయాలే!

విశాఖపట్నం, జనవరి 8 (అక్షరం న్యూస్) :
"మంచి చేసే ప్రభుత్వాన్ని కొనసాగించాలి. ప్రజలు అండగా ఉండాలి. మధ్యలో వచ్చే విధ్వంస పాలకులతో లక్ష్యాలను చేరుకోలేం. ప్రజల నిరంతర మద్దతుతో ఎలాంటి సుపరిపాలన ఇవ్వగలమో మోదీ నిరూపించారు. ఎన్డీయే బలంగా ఉంటే భారత్ బలంగా ఉంటుంది. కూటమి బలంగా ఉంటే ఆంధ్ర రాష్ట్రం బలంగా ఉంటుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. బుధవారం విశాఖపట్నం వేదికగా... ప్రధాని మోదీ చేతుల మీదుగా జరిగిన అనేక ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్ మైదానంలో జరిగి న భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. "రాష్ట్రంలో పేదరిక నిర్మూలన, ఆర్థిక అసమానతలు రూపుమాపే దిశగా ఇది మొదటి అడు గు. మంచి అడుగు. ఇక అన్నీ జయాలే" అని చంద్రబాబు ఉద్ఘాటించారు. 'డబుల్ ఇంజిన్ సర్కార్.. డబుల్ డిజిట్ గ్రోత్' సాకారమవుతుందన్నారు. కష్టాలు, సమస్యలు అధిగమిస్తామని.. సుపరిపాలనతో అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళతామని చంద్రబాబు ప్రకటించారు. 'సూపర్ సిక్స్' హామీలు కచ్చితంగా అమలు చేసే బాధ్యత ఎన్డీయే తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు ఊపందుకున్నాయని.. కేంద్రంతో సమన్వయంతో మన బ్రాండ్ పెంచుకుంటున్నామని చెప్పారు. దేశానికి ముంబైలాగా.. రాష్ట్రానికి విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా ఉంటుందని తెలిపారు.

చరిత్రలో నిలిచిపోయేలా...

ప్రధాని మోదీ మీద ప్రతిచోటా విశ్వాసం, నమ్మకం ఉన్నాయని.. విశాఖ రోడ్‌షో బ్రహ్మాండంగా జరగడం దీనికి నిదర్శనమని చంద్రబాబు పేర్కొన్నారు. "ఇది రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే రోజు. రూ.2,08,548 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు జరిగాయి. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ విశాఖ రైల్వే జోన్ పనులు ప్రారంభమయ్యాయి. జోన్ కార్యాలయానికి స్థలం ఇవ్వాలని కేంద్రం అడిగినా ఐదేళ్లు ఇవ్వలేదు. మేం వచ్చాక 52 ఎకరాలు ఇచ్చాం. కూటమి సర్కారు ఏర్పడిన తర్వాత తొలిసారిగా మోదీ రాష్ట్రానికి వచ్చారు" అని చంద్రబాబు పేర్కొన్నారు.
ఈ కాంబినేషన్ కొనసాగుతుంది

బీజేపీ, టీడీపీ, జనసేన మైత్రి కొనసాగుతుందని చంద్రబాబు ఉద్ఘాటించారు. "గత ఎన్నికల్లో మోదీ, పవన్, నేనూ కలిశాం. నేను 45 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా. ఎప్పుడూ లేనట్లుగా 93 శాతం స్ట్రైక్ రేట్‌తో ఘన విజయం సాధించాం. ఈ కాంబినేషన్ ఎప్పటికీ కొనసాగుతుంది. మోదీ దేశ ప్రధానిగా కొనసాగుతా రు. ఏపీలో ఎన్నికల అనంతరం... హరియా ణా, మహారాష్ట్రలో ఎన్డీయే కూటమి విజయం సాధించింది. రేపు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎన్డీయేనే విజయం వరిస్తుంది. దీనికి కారణం మోదీ కరిష్మాయే! సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలు, సుపరిపాలనతో దేశాన్ని ఆయన ముందుకు తీసుకెళుతున్నారు. ఉచిత ఆహార ధాన్యాల పంపిణీ కొనసాగింపు, అందరికీ ఇళ్లు, సూర్యఘర్, కుసుమ్, ఫసల్ బీమా, పీఎం కిసాన్ నిధి పెంపు.. ఇలా 7 నెలల్లోనే అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఆయన అభిమానం ఉత్తరాంధ్రకే పరిమితమని కొందరు అంటున్నారు. కానీ... దేశం, ప్రపంచం మెచ్చే నాయకుడు మోదీ" అని చంద్రబాబు పేర్కొన్నారు.

దేశ ప్రజల అదృష్టం...

ప్రధాని మోదీ విధానం.. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్ అని చంద్రబాబు తెలిపారు. "2014లో 11వ ఆర్థిక వ్యవస్థ లా ఉన్న భారత్ ఇప్పుడు 5వ స్థానానికి వచ్చింది. 2029కి 3వ స్థానానికి వస్తుంది. 2047 నాటికి మొదటి లేదా రెండో స్థానానికి చేరుకుంటుంది. ఇది మోదీ వల్లే సాధ్యమవుతుంది. ఆయన ప్రగతిశీల ప్రధాని. రేపు చేసే పని, నిన్నే చేసి ఉంటే బాగుంటుందని ఆలోచించే ప్రధానమంత్రి ఉండటం మనందరి అదృష్టం. ఆయన నాయకత్వంలో 'ఇండియా బ్రాండ్' బలోపేతమైంది. ఆయన ఇండియన్ లీడర్ కాదు... గ్లోబల్ లీడర్" అని చంద్రబాబు



పేర్కొన్నారు. రాష్ట్ర విభజన సమయంలో నవ్యాంధ్రకు న్యాయం జరగలేదని తొలిసారి గొంతెత్తిన వ్యక్తి మోదీ అని బాబు తెలిపారు.

మనది 'ఒకే స్కూల్'

"అభివృద్ధి ఆలోచనల విషయంలో మనిద్దరి దీ ఒకే స్కూల్' అని చంద్రబాబు మోదీతో అన్నారు. "మీరు నాకు స్ఫూర్తి. నిన్నటిదాకా అమరావతి అనిశ్చితిలో ఉంది. ఇప్పుడు పట్టా లు ఎక్కింది. మీరే అమరావతికి శంకుస్థాపన చేశారు.. మీ ఆశీర్వాదంతో అమరావతిని ప్రా రంభిస్తాం. మీరే ప్రారంభించాలి. మీరు నదు ల అనుసంధానం చేసి చూపించారు. మేమూ పోలవరం నిర్మించి నదుల అనుసంధానం సాధిస్తాం" అని చంద్రబాబు అన్నారు.
%ఇదీ మోదీ పని తీరు...
మోదీ పని తీరు గురించి చెప్పేందుకు చంద్రబాబు రెండు వ్యక్తిగత అనుభవాలను వివరించారు. అవి...
1) ఆర్సెలార్ మిట్టల్ రాష్ట్రంలో ఉక్కు కర్మాగారం పెట్టేందుకు సిద్ధమయ్యారు. అయితే... కొన్ని సమస్యలు ఎదురయ్యాయి. నేను ప్రధానిని కలిశాను. ఇనుప ఖనిజాన్ని పైప్‌లైన్ (స్లరీ) ద్వారా సరఫరా చేయాలని భావిస్తున్నారని, అందుకు సహకరించాలని కోరాను. ఆయన తక్షణం దీనికి అంగీకరించారు. ఇనుప ఖనిజాన్ని వాహనాల్లో సరఫరా చేయడం వల్ల ఖర్చు, కాలుష్యం అధికమవుతుందని... స్లరీతో ఈ సమస్య ఉండదని చెప్పారు. నా ప్రతిపాదనకు అప్పటికప్పుడు ఆమోదం తెలిపారు.
2) గూగుల్ సంస్థ విశాఖకు వస్తానని చెప్పిం ది. అయితే... ఇప్పుడున్న విధానాల మార్పి, పన్నులు పెంచితే తమకు కష్టమని వెల్లడించింది. అప్పుడు కూడా ప్రధానిని కలిశాను. పన్నులు పెంచబోమని ఆయన హామీ ఇచ్చారు.
అన్ని ప్రాంతాల అభివృద్ధి
రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి ఎన్డీయే కూటమి విధానమని చంద్రబాబు ప్రకటించారు. "కొప్పర్తి, ఓర్వకల్ ఇండస్ట్రియల్ నోడ్‌లో.. రామాయపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ తీసుకొస్తున్నాం. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత మాది. వికసిత్ భారత్... మోదీ కల. స్వర్ణాంధ్ర ప్రదేశ్ నా ఆలోచన. 'స్వర్ణాంధ్ర–2047'పై నిరంతర ప్రచారం చే యాలని.. అన్ని యూనివర్సిటీల్లో అవగాహ న కల్పించాలని ప్రధాని నాకు సూచించారు. అప్పుడే లక్ష్యం నెరవేరుతుందని చెప్పారు" అని చంద్రబాబు వివరించారు.
అరకు కాఫీకి మోదీ ఫిదా...
ఐటీ, టూరిజంలాగే అరకు కాఫీని ప్రధాని మో దీ అనునిత్యం ప్రమోట్ చేస్తున్నారని చంద్రబాబు కొనియాడారు. మన అరకులో పండే కాఫీ ప్రపంచంలో ప్రసిద్ధి చెందిందంటే.. దానికి మోదీ చొరవే కారణమని అన్నారు.

# ఏపీలో ఇకపై ఇంటర్ ఫస్టియర్ పరీక్షలుండవు.?

ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డు పలు సంస్కరణలు తీసుకొచ్చే ప్రయత్నాలను ప్రారంభించింది. ఇంటర్ కళాశాల విద్యావ్యవస్థలో పలు కీలక మార్పులు తీసుకురానున్నట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా తెలిపింది. తాడేపల్లిలోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ మొదట సంవత్సరం పరీక్షల తొలగింపు ప్రతిపాదన గురించి వివరించింది. విద్యార్థులపై పరీక్షల ఒత్తిడిని తగ్గించేందుకు, ప్రథమ సంవత్సర పబ్లిక్ పరీక్షలను తొలగించేందుకు ఈ ప్రతిపాదనలు తెరపైకి తెచ్చింది ఇంటర్ బోర్డు. ఈ ప్రతిపాదనల ప్రకారం, ఇకపై ద్వితీయ సంవత్సరం పబ్లిక్ పరీక్షలు మాత్రమే నిర్వహించాలని భావిస్తున్నారు.

సంస్కరణల ఆవశ్యకత..
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మినహాయించి దేశంలోని పలు ప్రసిద్ధ విద్యామండళ్లు ప్రథమ సంవత్సర పబ్లిక్ పరీక్షలు నిర్వహించడం లేదు. అత్యధిక కాలేజీలు, విశ్వవిద్యాలయాలు ప్రవేశానికి ద్వితీయ సంవత్సరం పరీక్షలనే అర్హతగా పరిగణిస్తున్నాయి. ప్రథమ సంవత్సర పబ్లిక్ పరీక్షల తొలగింపుతో, విద్యార్థులు కీలక అంశాలపై మరింత మక్కువతో పట్టు సాధించి, %చీజుజు, జీజుజు% వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించవచ్చు. %జదీూజు%, ఇతర రాష్ట్ర విద్యా మండలిలతో సమానత్వం సాధించేందుకు కూడా ఈ మార్పులు అవసరం అని వివరించింది శుక్లా. అదే సమయంలో సిలబస్, కోర్సుల విషయంలో ప్రతిపాదిత మార్పులను కూడా తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోంది ఇంటర్ బోర్డు.

1. మొదటి సంవత్సరం పరీక్షలు:
ఇంటర్మీడియట్ విద్యా మండలి రూపొందించిన సిలబస్, బ్లూప్రింట్ ఆధారంగా జూనియర్ కాలేజీల్లో అంతర్గతంగా నిర్వహిస్తారు.



2. రెండో సంవత్సరం పరీక్షలు:
ద్వితీయ సంవత్సరం సిలబస్ ఆధారంగా పబ్లిక్ పరీక్షలు నిర్వహించి, ఫలితాలను విడుదల చేస్తారు.
సూచనలు మరియు అభిప్రాయాల ఆహ్వానం
ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, మరియు విద్యావేత్తల నుంచి సూచనలు స్వీకరించేందుకు 2025, జనవరి 26 తేది వరకు గడువు విధించారు.

## పచ్చటి పంట పొలాల్లో రైతుల

# ఆర్తనాదాలు..

**హైదరాబాద్, జనవరి 8 (అక్షరం న్యూస్)**
చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ కాలువ నిర్మాణ పనులు రణరంగ మవుతున్నాయి. భూములు కోల్పోతున్న రైతులు కాలువ నిర్మాణ పనులకు అడ్డుపడడంతో అక్కడ హై టెన్షన్ వాతావరణం నెలకొంది. పైసా పరిహారం చెల్లించకుండా తమ భూములను లాక్కొని కాలువ నిర్మాణం చేస్తున్నారని బోరున విలపిస్తున్నారు. నిర్మాణ పనులకు అడ్డుపడ్డ బాధిత రైతులను పోలీసులు ఈడ్చుకెళ్ళిన దృశ్యాలు చూపరులను తల్లడిల్లిపోయేలా చేస్తున్నాయి. భూమి కోల్పోతున్న ఓ మహిళా రైతు అక్కడే పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు యత్నించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం ఎలికేశ్వరం నాలుగు రోజుల నుండి రణరంగాన్ని తలపిస్తుంది. చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు ఇక్కడి రైతులు రొడ్డెక్కేలా చేశాయి. పైసా పరిహారం చెల్లించకుండానే రైతుల భూముల్లో నుండి కాలువ నిర్మాణ పనులు చేస్తున్నారు. ఈ జిల్లాలోని మహాదేవపూర్, కాటారం, మాహాముత్తారం, మల్హార్ ఈ నాలుగు మండలాలకు సాగు %-% తాగు నీరు అందించాలనే సంకల్పంతో చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు..2008లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గోదావరి పరివాహక ప్రాంతం బీరసాగర్ వద్ద పంప్ హౌజ్ నిర్మాణం జరుగుతుంది. పంపు హౌజ్ నుండి పైప్ లైన్ ద్వారా మహాదేవపూర్ మండలం లోని ఎర్రచెరువు, మాందారీ చెరువులను నింపుతారు. ఇక్కడి నుండి కాలువల ద్వారా నీటి తరలింపుకు ప్రణాళికలు రూపొందించారు.
కాలువ నిర్మాణ పనులు ఆదిలోనే రణరంగంగా మారాయి. ఎలికేశ్వరం ఎరుపెక్కింది. తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నాలుగు రోజుల నుండి కాలేశ్వరం ప్రాజెక్టు పనులను అడ్డుకున్న బాధిత రైతులు జేసీబీలకు అడ్డుపడ్డారు. ఓ మహిళా రైతు పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు ప్రయత్నించింది. ఎలికేశ్వరం వద్ద రైతుల పంట భూముల్లో నుండి కాలువ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాలువ నిర్మాణ పనులను రైతులు అడ్డుకున్నారు.. తమకు నష్టపరిహారం చెల్లించి పనులు చేసుకోవాలని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.
భూములు కోల్పోతున్న రైతులు జెసీబీకి అడ్డుపడి పనులను అడ్డుకున్నారు. వారిని పోలీసులు ఇడ్చుకెళ్లి కాలువ నిర్మాణ పనులు చేస్తున్నారని స్థానికుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతులు %-% పోలీసుల మధ్య వాగ్వివాదం, అరెస్టుల పరంపరతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన ఎలికేశ్వరం గ్రామానికి చెందిన కమల అనే మహిళా రైతు పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వెంటనే పోలీసులు గమనించి మహదేవ్‌పూర్ సామాజిక ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది మహిళా రైతు కమల.

# త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు

కొత్త రేషన్ కార్డులూ ఇవ్వనున్నామన్నారు. అధికారం చేపట్టిన ఏడాది కాలంలోనే 55,143 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని, రైతులకు రూ.21 వేల కోట్ల మేర రుణాలను మాఫీ చేశామని తెలిపారు.

రైతు సంక్షేమానికి రూ.54వేల కోట్ల మేర ఖర్చు చేశామన్నారు. గృహలక్ష్మి, మహాలక్ష్మి తదితర ప?థకాలను ప్రస్తావించారు. ఆయా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఇక, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల అమలుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజల నుంచి మంచి స్పందన ఉందని పేర్కొన్నారు. ప్రియాంక గాంధీపై బీజేపీ నేత చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసనలు తెలియజేశామని తెలిపారు. కాగా, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, పీఏసీ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.
మన్మోహన్‌సింగ్‌కు పీఏసీ నివాళి
సమావేశం ప్రారంభానికి ముందు దివంగత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు సీఎం రేవంత్ తదితరులు నివాళి అర్పించి 2 నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేసి మన్మోహన్‌కు సంతాపం తెలిపామని, భారత రత్న ఇవ్వాలని తీర్మానం చేశామని గుర్తు చేశారు.

# కేటీఆర్‌పై మరో ఫిర్యాదు..

**హైదరాబాద్, జనవరి 8 (అక్షరం న్యూస్)**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో ఉచ్చు బిగుస్తోంది. ఇప్పటికే ఫార్ములా ఈ రేస్ కేసులో ఏ1గా ఉన్న కేటీఆర్‌పై మరో ఫిర్యాదు ఏసీబీ, ఈడీలకు చేరింది. ఓఆర్ఆర్ టోల్ అక్రమాలపై ఏసీబీ దర్యాప్తు చేయాలంటూ యుగేందర్ గౌడ్ ఫిర్యాదు చేశారు. ఈ ఫార్ములా రేస్ ఒక్కటే కాదు.. ఓఆర్ఆర్ అక్రమాలపైనా విచారణ జరపాలని కోరారు. సీఎం, సీఎస్, ఈడీలతో పాటు ఏసీబీకి ఆయన ఫిర్యాదు చేశారు. ఓఆర్ఆర్ చుట్టూ మెయింటెనెన్స్ ఎక్కువగా ఉన్న ప్రాంతం అంతా హెచ్ఎండీఏ చేస్తుందన్నారు. ఐఆర్బీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కైటెక్స్ గార్మెంట్స్ కంపెనీలకు ఓఆర్ఆర్‌కు సంబంధించి 2023 ఏప్రిల్ నుంచి ముప్పై ఏళ్ల పాటు మెయింటెనెన్స్ ఇచ్చారన్నారు. రూ. 25 కోట్ల ఎలక్ట్రోరల్ బాండ్స్ బీఆర్ఎస్ పార్టీకి ఇచ్చింది కాబట్టే ఓఆర్ఆర్ మెయింటెనెన్స్ ఇచ్చిందని యుగేందర్ గౌడ్ తన ఫిర్యాదులో ఆరోపించారు. ఈ వ్యవహారంలో క్విడ్ ప్రోకో ఇక్కడ చాలా స్పష్టంగా కనిపిస్తోందన్నారు. హెచ్ఎండీఏ నిధులపై ఫోరెన్సిక్ ఆడిట్ జరపాలని యుగేందర్ డిమాండ్ చేశారు. నిదుల దుర్వినియోగంలో అధికారుల పాత్రపైనా దర్యాప్తు జరపాలని కోరారు. కాగా, ఓఆర్ఆర్ టోల్ లీజ్ వ్యవహారంపై కేటీఆర్‌తో పాటు కేసీఆర్ పైనా ఈడీ ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎలక్టోరల్ బాండ్స్‌పై ఫోరెన్సిక్ ఆడిట్ జరపాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎలక్టోరల్ బాండ్స్‌ను స్క్రూటినీ చేసి ప్రభుత్వ కాంట్రాక్టు, పాలసీ నిర్ణయాలపై దర్యాప్తు జరపాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# సింగరేణికి స్పెషల్ క్యాంపెన్ 4.0 పురస్కారం

ఈ అవార్డును స్వీకరించారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కోలిండియా, అనుబంధ సంస్థలు, నైవేలీ లిగ్నైట్ సంస్థల్లో గత ఏడాది అక్టోబరు 2వ తేదీ నుంచి అక్టోబరు 31వ తేదీ వరకు స్పెషల్ క్యాంపెన్ 4.0 పేరిట స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇందులో సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో 157 చోట్ల పరిసరాలను పరిశుభ్రం చేయడాన్ని స్వీయ లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగింది. అయితే 216 ప్రదేశాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టడం విశేషం. ఈ నేపథ్యంలో ఎక్కువ సంఖ్యలో ప్రదేశాలను శుభ్ర పరచిన విభాగంలో ఈ పురస్కారం లభించింది.సింగరేణి చేపట్టిన పరిశుభ్రత కార్యక్రమానికి గుర్తింపు లభించడంపై సంస్థ మాట్లాడుతూ.. దేశ ఇంధన అవసరాలకు బొగ్గు ఎంత అవసరమో.. ఆరోగ్య భారతావనికి పరిశుభ్రత అంతే అవసరమన్నారు. సింగరేణి పరిశుభ్రతకు పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, బొగ్గు శాఖ అదనపు కార్యదర్శులు రూపేందర్ బ్రార్, విస్మితా తేజ్, సింగరేణి జీఎం బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్ లు

తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజాభవన్ లో మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నామన్నారు. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు భట్టి.మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని కోరారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ , రాడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు.

ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది.. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు.

దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని సూచించారు.. కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు ఉప ముఖ్యమంత్రి.

## త్వరలోనే భూముల సమస్యకు పరిష్కారం.

**-తీరనున్న రైతుల కష్టాలు...**

**శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్**



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 8.**

ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతముగా ఉన్న భూ సమస్యలు పరిష్కారం కానున్నాయని శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ తెలిపారు. నియోజకవర్గంలోని నారాయణపురం,ఆలేరు గ్రామాల భూముల సమస్యకు విషయాన్ని బుధవారం రాష్ట్ర రెవెన్యూశాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా అట్టి విషయంపై సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

గత ప్రభుత్వం తప్పిదం వల్ల కొన్నేళ్లుగా వివాదాస్పదంగా మారిన భూముల విషయంలో నియోజకవర్గంలో ని ఆలేరు, నారాయణపురం గ్రామ రైతులకు ప్రజా ప్రభుత్వంలో త్వరలోనే ఊరట లభించనున్నట్లు తెలిపారు.సర్వేనెంబర్ పట్టాదారు కాలంలో ఉన్న 'అడవి/ ఫారెస్ట్' అనే పదాలను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ తాజాగా ఉత్తర్వులు జారీ చేయడంతో రైతుల కష్టాలు గట్టెకుతాయి అన్నారు.

పట్టాదారు కాలంలో 'అడవి, ఫారెస్ట్' అని వస్తుందని సంబంధింత రైతులు తన దృష్టికి తీసుకురాగా, అట్టి విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు.దీంతో సంబంధిత సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయమై జిల్లా రెవెన్యూ, అటవీశాఖాధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి అవి పట్టా భూములుగా నిర్ధారించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వన్నట్లు తెలిపారు.నివేదిక ఆధారంగా 'అడవి/ ఫారెస్ట్' ల పేర్లను తొలగించాలని ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

దీనితో పాటు గా అర్హులైన రైతులకు పట్టాలు జారీ చేయాలని సంబంధం లేని వ్యక్తుల పేరిట భూములు తారు మారు కాకుండా అర్హులైన రైతులకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

**విద్యార్థులు ఆకర్షణకు గురికావద్దు.- ఎస్సై బి నరేష్**



**తెలకపల్లి జనవరి 8 ( అక్షరం న్యూస్ )**

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరికి అప్రమత్తత అవసరమని ఎస్సై బి నరేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సిఎల్ఆర్ విద్యాసంస్థలో జూనియర్ కళాశాల విద్యార్థులకు నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు డిజిటల్ అరెస్ట్ ల గురించి తెలకపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపట్ల జాగ్రత్తగా ఉండాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్సనల్ లోన్స్ ఇస్తామని, ఆన్లైన్ లో వచ్చే మెసేజ్ లకు ఎవరు ప్రలోభ పడరాదని వివిధ రకాల గిఫ్టులు మీకు వచ్చాయని మెసేజ్ ఓటిపి చెప్పండి అని అడిగినప్పుడు ఎవరు కూడా ఓటిపి చెప్పకూడదని సూచించారు.ఇలాంటి సంఘటనలను ఎదురైతే వెంటనే సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930, 100 కు సమాచారం ఇవ్వాలని, గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100 కు సమాచారం అందజేయాలని తెలిపారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆన్లైన్ లో డబ్బులు వేయండి అని అడిగితే ఎవరు కూడా ఆకర్షణకు గురికాకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మర్యాద ప్రకాష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్1 సైబర్ నేరాల పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై బి నరేష్

## రోడ్డు భద్రత మాసోత్సవాల్లో మినీ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ డ్రైవర్లకు అవగాహన సదస్సు...

**హాజరైన అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర**



**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వైరా జనవరి 8 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రోడ్డు భద్రత మహోత్సవాల్లో బుధవారం వైరా మినీ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర పాల్గొని ఈ సందర్భంగా వాహన డ్రైవర్లకు ఆయన భద్రత వారోత్సవాల నేపథ్యంలో పలు సూచనలు చేసి అవగాహన ఏర్పాటు చేశారు. ప్రతి వాహనదారుడు వాహనాన్ని అతివేగంగా నడపవద్దని, ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలి, మద్యం సేవించి వాహనాల నడపవద్దని, వాహనాలను ఓవర్టేక్ చేసే ముందు ఎదురుగా వస్తున్న వాహనాలను గమనించాలని, ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు ఎలిమెంట్స్ కార్లు తోలేటప్పుడు షీట్ బెల్ట్ ను తప్పకుండా ఉపయోగించాలని, మైనర్లు వాహనాలను తోలొద్దని ఆయన సూచించారు, రోడ్డు భద్రత మాసోత్సవాల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు ప్రమాదాలను అరికట్టేందుకు చేపట్టవలసిన జాగ్రత్తలను రవిచంద్ర వివరించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ కార్యాలయం సిబ్బంది. మినీ వాహనాల డ్రైవర్లు ఓనర్లు, లారీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆర్థిక సహాయంతో విద్యార్థులకు అల్పాహారం..

**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 8 (అక్షరంన్యూస్)**

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆర్థిక సహాయంతో వైరాలోని ప్రభుత్వ గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులకు టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ సందర్భంగా పాఠశాలలో విద్యార్థి విద్యార్థులకు ప్రతిరోజు సాయంత్రం స్నాక్స్ ను అందిస్తున్నామని క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు తెలిపారు. అనంతరం డాక్టర్ కాపా మురళి కృష్ణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. పిల్లలు క్రమశిక్షణతో పట్టుదలతో చదివి కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుతూ పరీక్షలు ఉత్తీర్ణత కావాలని ఆయన సూచించారు. తల్లిదండ్రులకు కన్న కలలను సహకారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిఎస్టి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాం బాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్ రావు క్లబ్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ లయన్ చింతోజు నాగేశ్వరరావు మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వరరావు హెచ్ఎం మాధవరావు ఉపాధ్యాయులు అనితాదేవి చంద్రశేఖర్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సాగు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**ఆశ్వరావుపల్లి రిజర్వాయర్ కుడి కాలువ ద్వారా నీరు విడుదల**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జనవరి 08:**

దేవాదుల ద్వారా సాగునీటి కోసం కోటి ఆశలతో ఎదురుచూస్తున్న రైతుల చిరకాల ఆకాంక నేరవేర్చడానికి ప్రతి ఎకరానికి సాగు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్టేషన్ ఘనాపూర్ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని ఆశ్వరావుపల్లి రిజర్వాయర్ నుండి కుడి కాలువ ద్వారా ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో సుమారు 1.50 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించడానికి ఈ ప్రాజెక్టును రూపొందించడం జరిగిందని, ఇప్పటి వరకు ఆశించిన స్థాయిలో ఆయకట్టు అభివృద్ధి జరుగక పోవడం వల్ల అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేక పోయావ న్నారు. ఆశ్వరావుపల్లి రిజర్వాయర్ కుడి కాలువ ద్వారా నీరు విడుదలతో రఘునాథపల్లి, లింగాలఘణపురం మండలాల్లోని కాలువలు పూర్తయిన పలు గ్రామాలకు సాగు నీరు అందించడంతో పాటు కాలువలు పూర్తి కాని దగ్గర రెండు మండలాల్లో కలిపి 30 చెరువులు,కుంటలను గోదావరి జలాలతో నింపి సుమారు 50 వేల ఎకరాలకు సాగు నీరు అందించడానికి ప్రయ త్నిస్తున్నామని అన్నారు. పూర్తి కాని కాలువలకు సంబంధించి భూసేకరణ సమస్యను పరిష్కరించి పూర్తి స్థాయిలో కాల వలను తవ్వించి వచ్చే వానకాలంలో రెండు మండలాల రైతాంగానికి రెండవ పంటకు సరిపోను సాగు నీరు అందించడానికి అధికారుల సహకారంతో కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యకుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మాసాన్ పల్లి లింగాజీ, ఇరిగేషన్ ఎస్ఈ సుదీర్, ఈఈలు వినయ్ బాబు. ప్రవీణ్, డిఈ రామకృష్ణ, ఎఇలు భాస్కర్, శ్యాంసుందర్, సింధు, మాజీ జడ్పీటీసీలు బొల్లం అజయ్మణికంఠ, గుడి వంశీధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు బోనాసి క్రాంతి కుమార్, మేకల నరేందర్, నామాల బుచ్చయ్య,

మహమ్మద్ భాషుమియా, తోటకూరి రమేష్, లోనే శ్రావణ్ కుమార్, కుమారస్వామి, అంజిరెడ్డి, షబ్బీర్ మియా, పేర్ని రవి, వడ్లకొండ శివ ప్రసాద్ పాల్గొన్నారు

# చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు డిమాండ్

**చేస్తూ 44 రోజులు నుంచి నిరవధిక ...**

**నిరహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్జత్ సింగ్ దలైవాల్ ప్రాణాలు కాపాడాలి...**

**తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన.**



**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 8 (అక్షరంన్యూస్)**

ఖమ్మం:-కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేసి చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు డిమాండ్ చేస్తూ 44 నుంచి పంజాబ్ హర్యానా సరిహద్దులో ని ఖనేరీ లో 44 రోజులు నుంచి నిరవధిక నిరహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్జత్ సింగ్ దలైవాల్ ప్రాణాలు కాపాడాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మం అర్బన్ మండలం కొత్తగూడెం లో జరిగిన తెలంగాణ రైతు సంఘం జిల్లా విస్తృత సమావేశం సందర్భంగా గ్రామం లో రైతులు ప్రదర్శన నిర్వహించారు అనంతరం అమరజీవి ఎర్రబోయిన లింగయ్య స్మారక భవనం లో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృత సమావేశంలో సుదర్శన్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులు సమస్యలు పరిష్కారం చేయడం లో నిర్లక్ష్యం చేస్తుంది అన్నారు . నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం ఉపసంహరించుకోవాలి అని డిమాండ్ చేశారు,గతం లో ఢిల్లీ రైతు ఉద్యమం ప్రభావం తో రద్దుచేసిన మూడు నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం దొడ్డి దారిన అమలు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం లపై ఒత్తిడి చేస్తుంది అన్నారు, భూ భారతి ఆర్వో ఆర్ చట్టం 2024 లో భాగంగా సమగ్ర భూ సర్వే చేసి అనుభవం ద్వారా భూ ఆధార్ కార్డు సాగులో ఉన్న ప్రతి రైతుకు ఇవ్వాలని డిమాండ్ చేశారు రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటల బోనస్ సక్రమం గా అమలు కావడం లేదు అని అన్నారు, జిల్లా లో వేలాదిమంది రైతులు బ్యాంకు రుణాలు మాఫీ కాలేదు అన్నారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు కార్యక్రమాలు సమీక్ష, కర్తవ్యాలు వివరిస్తూ ఖమ్మం జిల్లాలో మిర్చి పంట సాగు చేసిన రైతులు తీవ్ర మనోవేదన గురి అవుతున్నారు అని గత సంవత్సరం ప్రారంభం లో మిర్చి క్వింటాళ్ల కు రూ 22000 ఉంటే సీజన్ ముగింపు కి రూ 16000 కి తగ్గి నేటికీ అదే పరిస్థితి నెలకొని క్వింటాలకు 7, 8 వేల రూపాయలు రైతులు నష్టపోతున్నారు అని అన్నారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ద్వారా మిర్చి క్వింటాళ్ల కు ఇరవై వేల రూపాయలు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గత 10 రోజులు నుంచి ధాన్యం రైతులు బోనస్ బ్యాంకు ఖాతాలకు జమ కావడం లేదు అన్నారు , సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని కోరారు, రైతు నేత జగ్జత్ సింగ్ దలైవాల్ ప్రాణాలు కాపాడాలని గురు,శుక్ర, శని వారం మూడు రోజులు పాటు జిల్లా వ్యాప్తంగా నిరవధిక నిరహార దీక్ష కు సంఘీభావం గా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి రమేష్,ఎస్ ఎస్ కె మీరా, వాసిరెడ్డి ప్రసాద్, సహాయ కార్యదర్శులు చింత నిప్పు చలపతిరావు, దుగ్గి కృష్ణ ,బిక్కసాని గంగాధర్, అర్బన్ మండల అధ్యక్షులు ఎర్రబోయిన గోవింద్, కార్యదర్శి కుసుపూడి మధు, గూడూరి ఉమా, ఎర్రబోయిన ఉపేందర్,వెంకన్న,తూళ్లూరు రమేష్, మల్లెంపాటి రామారావు,దొడ్డపనేని కృష్ణార్జున్ రావు, బాణాల శ్రీనివాసరావు,తోట వెంకటరెడ్డి,రావుల రాజబాబు, నల్లమోతు మోహన్ రావు, మల్లెల సన్మధరావు, తోటకూర రాజు, సంక్రాంతి నర్సయ్య, తోటకూర వెంకట నరసయ్య,వజ్జా రామారావు, తమ్మినేని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో "అద్భుత" వైద్య సేవలందించాలి ...

**మెడికల్ కళాశాలకు అనుబంధంగా**
**నర్సింగ్ కళాశాలను మంజూరు చేయాలి..**
**సేవల్లో కార్పొరేట్ వైద్యాన్ని తలదన్నేలా ఉండాలి..**
**మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ సంకల్పం..**
**అన్ని ఆసుపత్రుల్లో మెరుగైన వసతులు**
**అత్యాధునిక వైద్య పరికరాల కల్పన..**
**ఖమ్మం ఆసుపత్రిని 575 పడకలుగా పెంచాలి..**
**జిల్లాకు నూతన 108,104 వాహనాలు, అంబులెన్స్ లు..**
**ప్రభుత్వాసుపత్రులు ఏరియా ఆసుపత్రుల్లో సౌకర్యాలు పెంపు..**
**సకాలంలో వైద్య సేవలు అందించాలి..**
**వైద్యులు సమయపాలన పాటించాలి.**

**సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల**

**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 8 (అక్షరంన్యూస్)**



హైదరాబాద్: ఆసుపత్రుల పనితీరుపై మంత్రి దామోదర్ రాజనర్సింహ మరియు డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డా.వాణీ తో మంత్రి తుమ్మల సమీక్ష ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ వైద్యానికి దీటుగా ప్రజలకు మెరుగైన అద్భుత వైద్య సేవలందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డా.వాణీ తో కలిసి మంత్రి తుమ్మల ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు, వసతులు, మెడికల్ కళాశాల స్థితిగతులపై

సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలకు ఖరీదైన అన్ని వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందించాలన్నారు. అన్ని వసతులు, అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉంచాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. కార్పొరేట్ ఆసుపత్రులను తలదన్నేలా ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు అందించేలా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రజలకు అవసరమైన అన్ని వైద్య సేవలను అందించేందుకు చర్యలు తీసుకోవాలని అందుకు అవసరమైన ఎక్విప్మెంట్ ఏర్పాటు చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. ఖమ్మం జిల్లాలో

ప్రభుత్వ ఆసుపత్రుల్లో సకల సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యసేవలే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వైద్య సేవలో నిర్లక్ష్యం

వహిస్తే సహించేది లేదని మంత్రి తుమ్మల అన్నారు. గతంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి లో 500 పడకల సేవలు అందుబాటులో ఉండేవని కరోనా సమయంలో దానిని 420 పడకలకు తగ్గించారని, మళ్లీ 575 పడకలకు పెంచాలని ప్రతిపాదనలు చేశామని వాటిని తక్షణమే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల సూచించారు. జిల్లాలోని కల్లూరు, సత్తుపల్లి, ఖమ్మం ఇతర ఆసుపత్రుల్లో అన్ని వసతులు ఆధునిక హంగులతో ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. రోగులకు మందులు సైతం అందించేలా చర్యలు తీసుకోవాలని

మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

ఖాళీ పోస్టుల భర్తీకి మంత్రి ఆదేశం....

జిల్లాలోని అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో తక్షణమే ఖాళీలను భర్తీ చేయాలని మంత్రి తుమ్మల ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు లక్ష్యంగా ఆసుపత్రులు పనిచేయాలని సూచించారు. ఎక్కడ కూడా వసతులు లేవు పరికరాలు లేవనే మాట వినిపించకూడదని మంత్రి పేర్కొన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వాసుపత్రుల్లో అన్ని ఆధునిక వైద్య పరికరాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అన్ని వసతులతో పాటు వైద్యుల పోస్టులను భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వివిధ విభాగాలలో సిబ్బంది కొరత లేకుండా చూడాలని, వైద్య పరీక్షలు నిర్వహించేందుకు అన్ని విభాగాలలో టెక్నీషియన్స్ ప్రతినిత్యం అందుబాటులో ఉండేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఆస్పత్రిలో ఏ పరికరం కావాలన్నా దానిని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు.

నూతన అంబులెన్స్ లు....

ఆపదలో ఉన్న ప్రజలకు అత్యవసర సేవలందించేందుకు అంబులెన్సు 104, 108 వాహనాలు అందుబాటులో ఉండాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. కాలం చెల్లిన వాహనాల స్థానంలో కొత్త వాటిని అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రజల ప్రాణాలు కాపాడడంలో అంబులెన్సులు 104, 108 పాత్ర అమోఘమని ఆయన పేర్కొన్నారు. యుద్ధ ప్రాతిపదికన నూతన వాహనాలు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ప్రాథమిక ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు విస్తృతం చేయాలన్నారు. ప్రజలకు వైద్యం అందలేదని మాట వినిపించ వద్దన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడటంలో వైద్యుల పాత్ర ఎంత ముఖ్యమో అంబులెన్సుల పాత్ర ప్రముఖంగా ఉందన్నారు.

సంక్రాంతి తర్వాత మెడికల్ కళాశాల శంకుస్థాపన...

సంక్రాంతి తర్వాత జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి అనుసంధానంగా నిర్వహించనున్న మెడికల్ కళాశాలకు శంకుస్థాపనకు విస్తృత ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు.

ఈ కార్యక్రమానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. మెడికల్ కళాశాల నిర్మాణం అద్భుతంగా అత్యాధునికంగా ఉండాలన్నారు. అన్ని వసతులతో మెరుగైన సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు ఉండాలన్నారు. శరవేగంగా నిర్మాణం చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు.

మెరుగైన సేవలు అందించాలి...

వైద్యో నారాయణో హరి ....వైద్యుడు దేవుడితో సమానం...వైద్యులు రోగుల పట్ల ఎంతో శ్రద్ధతో సేవలందిస్తారని... ప్రజలకు మరిన్ని సేవలందించేందుకు అన్ని వసతులు కల్పిస్తున్నామని.... బాధ్యతగా ప్రభుత్వ వైద్యులంతా సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మంత్రి సూచించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సమయపాలన పాటించాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మంత్రి తుమ్మల హెచ్చరించారు.వైద్యులకు ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పించేలా కృషి చేస్తుందన్నారు. అందరూ సమన్వయంతో పనిచేసే ఆసుపత్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.

మెడికల్ కళాశాలకు అనుబంధంగా నర్సింగ్ కళాశాలను మంజూరు చేయాలని వైద్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ గారిని కోరగా, పరిశీలించి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

## జిల్లాస్థాయి పాటల పోటీలు కరపత్రం విడుదల చేసిన.. మాజీ రాష్ట్ర మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్

**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వైరా జనవరి 8 (అక్షరంన్యూస్)**

-స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని కొత్త బస్టాండ్ రింగ్ రోడ్డు దగ్గర ఇండోర్ స్టేడియం ఖాళీ స్థలం నందు రవళి కళా నిలయం చారిటబుల్ ట్రస్ట్ గద్వాల రమేష్ ఆధ్వర్యంలో ఈనెల 13న జరగనున్న రెండు జిల్లాల స్థాయి పాటల పోటీలకు సంబంధించిన కరపత్రాన్ని బుధవారం మాజీ రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కళను సాధన ద్వారా సృష్టించి ప్రదర్శించే ఒక కళా నైపుణ్యాలుగా మార్చడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ఇంత మంచి కార్యక్రమం వైరాలో నిర్వహించడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని కళాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గద్వాల రమేష్, మచ్చ రామారావు, రేచర్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.



# మోడీది రైతు వ్యతిరేక ప్రభుత్వం

## ఆటో మోటార్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి

### జిల్లా రవాణా శాఖ అధికారికి వినతి..



**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 8 (అక్షరంన్యూస్)**

ఖమ్మం ఇన్చార్జి జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ కి తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ ఖమ్మం జిల్లా కమిటీ బృందం ఆటో మోటార్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల ఆటోఅండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి ఎస్కే లాల్ మియా మాట్లాడుతూ టెన్త్. ఇంటర్. డిగ్రీ. పీజీలు చేసి ఉద్యోగాలు రాక స్వయం ఉపాధి కోసం ఆటోలు కొనుక్కొని జీవిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో రవాణా రంగంలో 15 లక్షల మంది ఆటో మోటార్ కార్మికులు పనిచేస్తున్నారు. మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు కాంగ్రెస్ ఎన్నికల వాగ్దానాలు నిలబెట్టుకోవాలని. ఆటో కార్మికులు ఆటో నిర్వహణ కోసం సంవత్సరానికి 12,000 ఇచ్చి ఆదుకోవాలని. 2019 వాహన రవాణా సవరణ చట్టాన్ని ఎత్తివేయాలి. ఎలక్ట్రికల్ వాహనాల వాడకాన్ని పెంచే విధానాలను ప్రభుత్వం అడ్డగోలుగా ఆటోలు తొలగించడం కాకుండా పాత ఆటోల స్థానంలో ఎలక్ట్రికల్ వాహనాలు ప్రభుత్వం సబ్సిడీతో అందించాలి. అడ్డగోలుగా ఆటో రేట్లు పెంచి ఫైనాన్సు డీలర్ల జేబులు నింపే విధానాన్ని ఎత్తివేయాలి. బస్టాండ్ రైల్వే స్టేషన్ షాపింగ్ మాల్స్ రద్దీప్రాంతాలు ఆటో స్టాండ్ ఏర్పాటు చేయాలి. బస్సు లారీ తదితర వాహన డ్రైవర్ల చట్టపరమైన హక్కులు కనీస వేతనాలు ఈఎస్ఐపి అందేటట్లు చేయాలి ఆటో మోటార్ కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి ఆటో మోటార్ కార్మికులకు భద్రత లేని జీవితాలకు భద్రత కల్పించాలని తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కంకణాల శీను ఎడ్లపల్లి ఉపేందర్ లక్ష్మీనారాయణ నాగయ్య రాజు వెంకటేశ్వర్లు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ వి నరేందర్ రెడ్డి



**ఓదెల/పెద్దపల్లి జనవరి 08(అక్షరం న్యూస్)**

ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి బుధవారం ఓదెలలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయాన్ని దర్శించుకుని ఓదెల లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్లో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ

. తనకు సుమారు 55 ఆల్ఫో ర్స్ విద్యా సంస్థలకు ఉన్నాయని ఈసారి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం నుండి పోటీ చేస్తూ ప్రచారంలో భాగంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగిందని మిత్రులందరికీ సహకరించాలని అదేవిధంగా

హైదరాబాద్ తరహాలో ఉత్తర తెలంగాణలో మినీ స్టేడియం కోసం ప్రయత్నిస్తానని తెలిపారు. అదిలాబాద్ జిల్లాలో గిరిజన యూనివర్సిటీ కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా గ్రంథాల యాల నెలవారీ పే స్కేల్ జూన్ లోగా పెండింగ్ బకాయిలు వచ్చేటట్లు చూస్తానని అన్నారు. పట్టభద్రులు అన్ని రంగాల్లో ముందుండే టట్లు చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రంశెట్టి మునీందర్, తాలపర్తి తిరుపతిరావు, గట్టుయాదవ్, హరిహర ట్రేడర్స్ ఏంబాడి శ్రీకాంత్, మాజీ సర్పంచ్ అంకం రమేష్, బ్రహ్మచారి, బోడకుంట రాజేశం, పల్కపాటి రాజేశం, కొలనూరు మాజీ ఎంపిటిసి దొద్దే శంకర్, విద్యావేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నారులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

### విశిష్ట ఫౌండేషన్..



**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 8 (అక్షరంన్యూస్)**

చిన్ననాటి నుండే విద్యార్థిని విద్యార్థులు కష్టపడే గుణాన్ని ఇతరులకు సహాయం చేసే సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలని జీవి మాల్ వారి విశిష్ట ఫౌండేషన్ కోఆర్డినేటర్ లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. మండలం లోని గన్నవరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు విశిష్ట ఫౌండేషన్ వారి సహకారంతో 30000/- రూపాయల విలువచేసే ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, విద్యార్థులు తీసుకునే ఆలోచనతో పాటుగా ఇతరుల అవసరాలకు ఉపయోగపడే విధంగా కూడా తయారవ్వాలని తద్వారా భవిష్యత్తుకు సమాజానికి ఉపయోగపడిన

వారు అవుతారని ఆయన అన్నారు. ప్రధానోపాధ్యాయులు చావ శ్రీనివాసరావు మాట్లాడుతూ దుస్తులు ఇప్పించడంలో ప్రత్యేక చొరవ తీసుకొని కృషిచేసిన పాఠశాల ఉపాధ్యాయులు పాలపర్తి భాస్కర్ ను అభినందిస్తూ విద్యార్థిని విద్యార్థులు తల్లితండ్రుల యొక్క శ్రమను గుర్తించి వారికి సహాయ పడటంతో పాటుగా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవడం ద్వారా జీవితంలో ఉన్నత స్థానానికి చేరాలని లక్ష్యాలను నిర్దేశించుకుని లక్ష్యాలను చేరుకోవాలని తెలియజేశారు . ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కృష్ణవేణి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో సేవా గుణం కనబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య ప్రధాన కార్యదర్శి కొల్లా రాంబాబు, వైరా లయన్స్ క్లబ్ జీఎస్టి కోఆర్డినేటర్ తాడికొండ రాము, పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కృష్ణవేణి, పాఠశాల ఉపాధ్యాయులు డి. రాంబాబు, పాలపర్తి భాస్కర్ చారు గుండ్ల కరుణాకర్. ఏ.కళావతి ఎం.డి రఫీ, విజయ్ కుమార్, ఎస్ డి.ఆసిఫ్ పాషా,పి. జయ కుమార్, ఉపాధ్యాయుల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొని విశిష్ట ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినజిల్లా బేడబుడగ జంగం నాయకులు,అశ్వ మారెప్ప

**గద్వాల్ జిల్లా/జనవరి08/అయిజ మండలం/అక్షరం న్యూస్:-**

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన బేడ బుడగజంగం జిల్లా అధ్యక్షులు అయిజ అశ్వమారెప్ప,మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ కళ్యాణం సోమన్న ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సన్మానించారు.ప్రభుత్వ నుంచి వచ్చే పథకాలను మీ జాతికి అదే విధంగా నేను చూసుకుంటా అని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ అధ్యక్షులు బయల్పాటి బసన్న, ప్రధాన కార్యదర్శి కళ్యాణం సవరన్న,గద్వాల్ టౌన్ అధ్యక్షులు విభూది,నాగేష్,చిటిమిటి శ్రీరాములు,రిపోర్టర్ సిరిగిరి కృష్ణ,పొన్న కంటి రాజు, ఎలమర్తి సాయిబాబా, విభూతి శంకర్,మద్దిలేటి, ఎల్లయ్య,సిరివాటి.ఈశ్వరయ్,కమిటీ సభ్యులు కుల పెద్దలు,యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.



### కార్పొరేట్ల కోసమే నల్ల చట్టాలు.

### జగజిత్ సింగ్ దల్లేవాల్ నిరాహార దీక్షను విరమింపజేయాలి..

### రైతు సంఘం ఆందోళనలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం

### -రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన, ధర్నా

**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 8 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టే దిశగా పాలన సాగిస్తున్న మోడీది రైతు వ్యతిరేక ప్రభుత్వమని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు. దశాబ్ద కాలంగా వ్యవసాయ రంగానికి సంబంధించిన సబ్సిడీలను -ఎత్తివేయడంతో పాటు వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించాలని ప్రయత్నిస్తుందన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో పంటలకు మద్దతు ధర ప్రకటించాలని 44 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న జగజిత్ సింగ్ దల్లేవాల్ నిరాహార దీక్షను ప్రభుత్వం ఉపసంహరింపజేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాకు ముందు వెంకటాయపాలెం నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద జరిగిన ఆందోళనను ఉద్దేశించి బాగం హేమంతరావు మాట్లాడుతూ మోడీ సర్కార్ వ్యవసాయ -రంగానికి సంబంధించి మూడు నల్ల చట్టాలను తీసుకు వచ్చిందని సుదీర్ఘ కాలం పాటు భారతదేశ రైతాంగం సాగించిన బహుముఖ పోరాటాలతో తాత్కాలికంగా మూడు నల్ల చట్టాల అమలును ఉపసంహరించుకుందన్నారు. అదే సమయంలో వ్యవసాయ ఉత్పత్తులకు -సంబంధించి కనీస మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని ప్రకటించేందుకు హామీ ఇచ్చిందని కాని మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత దొడ్డిదారిన నల్ల చట్టాల అమలుకు పూనుకుంటుందని హేమంతరావు తెలిపారు. వ్యవసాయ రంగానికి మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని ప్రకటించడంలో విఫలమైందన్నారు. జాతీయ సంస్థలను, జాతి సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్న మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్లకు అప్పగించే పనిలో ఉందని ఆయన స్పష్టం చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులు




ఆందోళన చేస్తున్న మోడీ ప్రభుత్వం స్పందించడం లేదని ఆయన తెలిపారు. నల్ల చట్టాల రద్దు, మద్దతు ధరల గ్యారెంటీ చట్టం అమలు కోసం 44 రోజులుగా దీక్ష చేస్తున్న జగజిత్ సింగ్ దల్లేవాల్ నిరాహార దీక్షను ఉపసంహరింపజేయాలని, మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని వెంటనే ప్రకటించాలని లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. మద్దతు ధరల గ్యారెంటీ చట్టం ప్రకటించేంత వరకు ఆందోళన కొనసాగుతుందని ఆయన తెలిపారు. అనంతరం డిమాండ్స్ కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ పరిపాలన అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్కె జానిమియా, కార్పొరేటర్ బిజి క్లెమెంట్, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మిడికంటి -వెంకటరెడ్డి, రామ్మూర్తి, తాటి వెంకటేశ్వరరావు, జాగర్లమూడి రంజిత్ కుమార్, పగడాల మల్లేష్, పుచ్చకాయల సుధాకర్, కూచిపూడి రవి, -ఏనుగు గాంధీ, రైతు సంఘం నాయకులు యడ్లపల్లి శంకరయ్య, నల్లమోతు నర్సింహారావు, శ్రావణ్, మల్లికార్జున్, ఆనందరావు, సాంబశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కరోజులోనే చోరీ సొమ్ము స్వాధీనం.

**-వ్యక్తి అరెస్ట్, 26 లక్షల,50వేల విలువైన బంగారు, వెండి ఆభరణాలు, నగదు స్వాధీనం**

**-పోలీసు అధికారులను అభినందించిన... జిల్లా పోలీస్ అధికారి సుధీర్ రాంనాథ్ కేకన్.**




**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 8.**

చోరీ జరిగిన ఒక్కరోజు వ్యవధిలోనే నిందితుడిని అరెస్టు చేసి, చోరీ సొమ్మును స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా పోలీసు అధికారి సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ స్టేషన్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా పోలీసు అధికారి సుధీర్ రాంనాథ్ కేకన్ చోరీని ఛేదించిన వివరాలను తెలియజేశారు. జిల్లాలోని నర్సింహులు పేట మండల పోలీస్ స్టేషన్ పరిధిలో గత సోమవారం నర్సింహులు పేట కు చెందిన ఏరానాగి సీతారాములు తండ్రి పేరు వెంకటయ్య అనే వ్యక్తి తన ఇంట్లో చోరీ జరిగిన విషయాన్ని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఫిర్యాదును స్వీకరించి, పోలీస్ అధికారులు, ఉన్నత అధికారుల సూచనల మేరకు దర్యాప్తును ప్రారంభించి అనుమానం ఉన్న వ్యక్తులను విచారిస్తున్న క్రమంలో అదే ప్రాంతానికి చెందిన కోటగిరి రవి తండ్రి లక్ష్మీనర్సును విచారించగా సదరు వ్యక్తి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల నుండి ఏ విధంగా సులువుగా బయటపడాలని ఆలోచించి, సీతారాములు వడ్డీ వ్యాపారం చేసేవాడిని తనకు గతంలో వారి చిన్న కుమారుడు వద్ద అప్పు తీసుకున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, వారి ఇంటిలో ఎవరు లేని సమయాన ఇంటిలోకి చేరి తాళాలు ధ్వంసం చేసి సుమారు 28 తులాల బంగారు, నాలుగు కేజీల ఐదు తులాల వెండి ఆభరణాలు,రూ.. 8 లక్షల, 90 వేల నగదు చోరీకి పాల్పడినట్లు తెలిపారు. అట్టి సొమ్మును, నగదును చోరీకి పాల్పడ్డ సదరు వ్యక్తి నుండి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసును చాకచక్యముగా కేవలం ఒక్క రోజు వ్యవధిలో చేదించిన మరిపెడ సీఐ, నర్సంపేట ఎస్సై, సిసిఎస్ ఇన్స్పెక్టర్ హత్తిరామ్, సిసిఎస్ ఎస్సై తాహెర్ బాబా, అధికారులను, సిబ్బందిని జిల్లా పోలీసు అధికారి సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించి, రిపోర్టులు అందజేశారు.

## రోడ్డు విస్తరణ పనులను త్వరగా ప్రారంభించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి-08 అక్షరం న్యూస్**

సుల్తానాబాద్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహం నుంచి గట్టెపల్లి వెళ్లే రోడ్డు విస్తరణ పనులు త్వరగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సుల్తానాబాద్ పట్టణంలో రోడ్డు విస్తరణ పనుల పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం నుంచి గట్టెపల్లి వరకు రోడ్డు విస్తరణ పనుల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆసుపత్రి, ఆర్%డ%బీ శాఖకు సంబంధించిన షెటర్ల కు సంబంధించి వారికి సమాచారం అందించి వెంటనే తొలగించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రత్యామ్నాయం చూపించిన తర్వాత కళాశాల షటర్లు సైతం తొలగించాలని అన్నారు. పట్టణంలో జంక్షన్ అభివృద్ధి చర్యలు చేపట్టాలని అన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద కూలిపోయే స్థితిలో ఉన్న పాఠశాలను తొలగించాలని, సుల్తానాబాద్ పట్టణంలో నూతనంగా పాఠశాల, జూనియర్ కళాశాల నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ భావ్ సింగ్ ,మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చదువే బ్రతుకు బాటవుతుంది.

**-మోటివేషనల్ స్పీకర్ మేడికొండ వెంకటేష్.**

**-విద్యార్థికి చదువే బ్రతుకు బాటవుతుంది.**

జోగులంబ గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి08/అక్షరం న్యూస్:- మండల పరిధిలో

అయిజ మండలం, ఈడిగోనిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ప్రేరణా తరగతులు నిర్వహించడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయ బృందం వారి ఆహ్వానం మేరకు చిన్న వయసు నుండే చదువుపై ఎలా శ్రద్ధ ఉంచాలని విద్యార్థులకు తెలియజేయటం జరిగింది.



## నేడే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు..

**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి (అక్షరంన్యూస్)**

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుద్దిపూడి గ్రామంలో మహిళలకు సంక్రాంతి సందర్భంగా ముగ్గులు పోటీలు నిర్వహిస్తున్నామని లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వర్రావు తెలిపారు గెలుపొందిన మహిళలకు మొదటి ప్రైజ్ గా మిక్సీ రెండు ప్రైజ్ గా ఎలక్ట్రానిక్ రైస్ కుక్కర్ మూడో బహుమతిగా అల్యూమినియం రైస్ కుక్కర్ కన్సిలేషన్ బహుమతులు మరియు ముగ్గు వేసిన ప్రతి మహిళకు ప్రత్యేక బహుమతులు కలవని ఆయన తెలిపారు ముగ్గుల పోటీలు మధ్యాహ్నం రెండు గంటల నుండి ప్రారంభమవుతాయని తెలిపారు. కావున మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ముగ్గుల పోటీలు జయప్రదం చేయవలసిందిగా ఆయన తెలిపారు పోటీల్లో పాల్గొనదలచిన వారు లయన్ కన్యధారి అనుమాయమ్మ చరవాణి నెంబర్.9963505517 సంప్రదించవలసిందిగా తెలిపారు.

## అక్రమ కేసులకు, అరెస్టులకు కానీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భయపడరు ..

### బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 8 (అక్షరంన్యూస్)**

మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని తలసేమియా వ్యాధి బాధితుల కోసం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ఖమ్మం జిల్లాలోని మండల నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి తల సేమియాతో బాధపడుతున్న చిన్నారులకు రక్తదానం చేయాలనే ఆలచన మంచిదని, ఆ ఆలోచన చేసి శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియచేశారు. మనసున్న మారాజు కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. జైళ్ళకు కానీ కేసులకు భయపడే పార్టీ కాదని, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కేసులకు, లాఠీలకు, తూటాలకు భయపడి ఉంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదని, ఉద్యమంతోనే తెలంగాణ రాష్ట్రం తీసుకొచ్చామని, తెలంగాణ తీసుకొచ్చిన పార్టీగా బీఆర్ఎస్ పార్టీ ఉందన్నారు.రాబోవు రోజులలో కందాల ఉపేందర్ రెడ్డి ని మరలా శాసనసభ్యులు గా ప్రజలు ఆశీర్వదిస్తారని వారు పేర్కొంటూ, జిల్లా పార్టీ తరపున కందాల ఉపేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు".ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులుబెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, భాషబోయిన వీరన్న, వేముల వీరయ్య, మాజీ జెడ్పిటిసి వర ప్రసాద్, మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, మరియు నాయకులు ఆసిఫ్ పాషా, మరికంటి రేణు బాబు, జానకి రాములు, సంజీవరెడ్డి, కృష్ణారావు, లక్ష్మణ్, బాలు

తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాతలు రాయడంలో మరో బ్రహ్మ "అక్షరం"...

- ముత్తారం మండలం సబ్ ఇన్స్పెక్టర్ గోపతి నరేష్ ...
- అక్షరం దినపత్రిక 2025 క్యాలెండర్ ఆవిష్కరణ.




**పెద్దపల్లి జిల్లా/ ముత్తారం /జనవరి 8 (అక్షరం న్యూస్)**

: విధిరాతను రాసే విధాత సైతం ఔరా అనే విధంగా ప్రజా సమస్యలపై వార్తలు రాయడంలో మరో బ్రహ్మ అక్షరం దినపత్రిక అని ముత్తారం మండలం సబ్ ఇన్స్పెక్టర్ గోపతి నరేష్ అభివర్ణించారు. ముత్తారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో అక్షరం దినపత్రిక రూపొందించిన 2025 ఆంగ్ల సంవత్సరం క్యాలెండర్ ను బుధవారం రోజున ఉదయం ఆయన సిబ్బందితో కలిసి ఆవిష్కరించడం జరిగింది . ఈ సందర్భంగా ఎస్సై గోపతి నరేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికై అనుదినం తనదైన పంథాలో వార్త కథనాలు ప్రచురిస్తూ అనతి కాలంలోనే ప్రజల మన్న నలను అందుకుంది అన్నారు. నిజాయితీ నిబద్ధతతో వ్యవహరించే అధికారులకు, నిస్వార్థంతో సేవలందిస్తున్న ప్రజా ప్రతినిధుల పై ప్రత్యేక కథనాలు ప్రచురిస్తూ వారికి ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పోలీసు సిబ్బంది, అక్షరం దినపత్రిక ముత్తారం మండల ప్రతినిధి ఉజ్జెతుల రమేష్ వాల్మీకి పాల్గొన్నారు.

# స్వశక్తి మహిళా సంఘాల ద్వారా 1000 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి




**.....రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**
**మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వ చర్యలు**
**ప్రతి జిల్లాలో విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు 150 ఎకరాల భూమి సేకరించాలి**
**ప్రధాన మంత్రి కుసుం పథకం పై రైతులకు ప్రచారం కల్పించాలి**
**అటవీ హక్కు భూములలో లాభసాటి పంటల సాగు జరిగేలా కృషి**
**మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి**
**స్వశక్తి మహిళా సంఘాల ద్వారా 1000 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి.....రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**
**మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వ చర్యలు**
**ప్రతి జిల్లాలో విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు 150 ఎకరాల భూమి సేకరించాలి**
**ప్రధాన మంత్రి కుసుం పథకం పై రైతులకు ప్రచారం కల్పించాలి**
**అటవీ హక్కు భూములలో లాభసాటి పంటల సాగు జరిగేలా కృషి**
**మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి**

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 8 అక్షరం న్యూస్,,**

రాష్ట్రంలో స్వశక్తి మహిళా సంఘాలచే 1000 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు బుధవారం ప్రజా భవన్ నుంచి మంత్రులు సీతక్క, కొండ సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్ తో కలిసి మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో లిపెద్దపెల్లి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీలి తో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో లిఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ,లి మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని, రానున్న కొత్త విద్యుత్ పాలసీ నేపథ్యంలో ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నామని, పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని వెల్లడించారు. జిల్లాలలో ఆసక్తి గల మహిళా సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఒక మెగా వాట్ ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుందని, లిప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని వివరించారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని, కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని , అటవీ ప్రాంతాల్లో భూముల పై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో ఆ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని స్పష్టం చేశారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుందని, చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.

అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని వెల్లడించారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. లిఇక నుంచి అటవీ శాఖ పంపిణీ చేసిన భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు.

ప్రధానమంత్రి కుసుమ్ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడిందని, ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. తెలంగాణ రెడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని, దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడమే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.లివీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జిల్లాలో సబ్ స్టేషన్ సమీపంలో మెగా వాట్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు వీలుగా అనువైన ప్రభుత్వ స్థలాలను గుర్తించి వివరాలను రెండు రోజులలో అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జిల్లా అటవీ అధికారి శివయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన జి.యం.లు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 08 అక్షరం న్యూస్:**

సింగరేణి నూతన సంవత్సర (2025) క్యాలెండర్ ను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు బుధవారం జీ.యం కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్యాలెండర్లను రామగుండం-3 ఏరియా, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలోని వివిధ గనులు, విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు అందజేయబడునని తెలిపారు. సింగరేణి సంస్థలోని వివిధ గనులలో వినియోగిస్తున్న సాంకేతికత, అత్యాధునిక యంత్రాలు, సంస్థ ద్వారా చేపట్టిన వివిధ కార్యక్రమాలు, ఉద్యోగుల సంక్షేమం మొదలగు చిత్రాలతో ఈ క్యాలెండర్ రూపొందించడం జరిగిందని అన్నారు. ఉద్యోగులందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, బి.శ్రీనివాస్, ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖరబాబు, డిజియంలు కె.చంద్రశేఖర్, పి.రాజారెడ్డి, బి.వి.సత్య నారాయణ, డిప్యూటి ఎస్టేట్స్ మేనేజర్ కె.ఐలయ్య, ఇంఛార్జ్ పర్సనల్ విభాగాధిపతి గుర్రం శ్రీహరి, ఇతర విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందిస్తాం

**..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రైవేట్ కుదిరిటిగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు**
**పెద్దపల్లి ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో డీఈఐసి సెంటర్ ఏర్పాటు త్వరలో మరోసారి దివ్యాంగులు గుర్తింపు క్యాంపు నిర్వహించి అర్హులను ఎంపిక చేస్తాం**
**పెద్దపల్లిలో ఎంపిక కాబడిన దివ్యాంగులకు ఉపకరణాలను స్థానిక ఎమ్మెల్యే తో కలిసి పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -08 అక్షరం న్యూస్**

దివ్యాంగుల అభ్యున్నతికి జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన సంపూర్ణ సహకారం అందజేస్తామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని పెరేడ్ గ్రౌండ్స్ లో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి అలింకో సంస్థ నిర్వహించిన క్యాంపులో ఎంపిక కాబడిన దివ్యాంగులకు 27 లక్షల విలువ గల ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, గత నవంబర్ నెలలో అలింకో సంస్థ ద్వారా క్యాంప్ నిర్వహించి పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో అర్హులైన దివ్యాంగులను ఎంపిక చేసామని , ఎంపిక కాబడిన దివ్యాంగులకు నేడు 27 లక్షల విలువ చేసే వివిధ ఉపకారణాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. రాబోయే 2 నెలల వ్యవధిలో మరొకసారి క్యాంపు నిర్వహించి ఇంకా ఎవరైనా దివ్యాంగులు పెండింగ్లో ఉంటే వారిని గుర్తించి అవసరమైన పరికరాల పంపిణీకి చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి పాఠశాలను ఆర్.బి.ఎస్.కే బృందాలు పర్యటిస్తూ పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటర్ చేస్తున్నారని, ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన చికిత్స అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చిన్నపిల్లల ఎదుగుదల సమస్యలను గుర్తించేందుకు మన పెద్దపల్లి జిల్లా మాత శిశు ఆసుపత్రిలో డి.ఈ.ఐ.సి సెంటర్ ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. జిల్లాలో వినికిడి సమస్య ఉన్న పిల్లలను గుర్తించామని వారికి త్వరలోనే ఉచితంగా వినికిడి యంత్రాలను అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. దివ్యాంగుల జీవనోపాధి కోసం వ్యాపార యూనిట్ల స్థాపనకు రుణాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహకారం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న లిపెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,లి దివ్యాంగులకు అవసరమైన పరికరాలు అందించేందుకు నవంబర్ నెలలో అలింకో సంస్థ ద్వారా ప్రత్యేక నిర్ధారణ క్యాంపు నిర్వహించామని, మన పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 190 మంది దివ్యాంగులను ఎంపిక చేసామని, వారికి నేడు అవసరమైన పరికరాలను అందించడం సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో మరొక మారు నిర్ధారణ క్యాంపు నిర్వహించి మిగిలిన దివ్యాంగులకు కూడా ఉపకరణాలు అందించేందుకు చర్యలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. మన ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉంటున్నాయని, గతంలో కంటే ఔట్ పేషెంట్ సంఖ్య, ప్రసవాల సంఖ్య, వివిధ శస్త్రతల సంఖ్య పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గణనీయంగా పెరిగిందని, దీనికి కృషి చేసిన కలెక్టర్ కు, సంబంధిత అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ



ఆసుపత్రులలో వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రిని వంద పడకలకు విస్తరిస్తున్నామని, నెలాఖరు నాటికి టెండర్ పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. పేద ప్రజలు ఆసుపత్రులలో డబ్బులు వృథా చేసుకోవద్దని ప్రస్తుతం మన ప్రభుత్వాసుపత్రులలో అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నామని వీటిని వినియోగి ంచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల రావు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం



**పెద్దపల్లి రూరల్ జనవరి 8 అక్షరం న్యూస్**

నూతన సంవత్సరంలో.. సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగపడే మంచి కార్యాలతో ముందుకు వెళ్లాలనే ఉద్దేశంతో మినీ మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశామని దేశ స్వేచ్ఛ సంపాదకీయుడు, రచయిత పల్లె శాంతిరాజ్ అన్నారు. పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో 9, 10 వార్డు సభ్యుల కోసం బుధవారం పల్లె శాంతరాజ్ అయన సతీమణి రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అప్పన్నపేట, సెంట్ ఆన్స్ ఆసుపత్రికి చెందిన వైద్యురాలు పియోరినా స్వచ్ఛందంగా పాల్గొని, రోగులను పరిశీలించి, రక్త పరీక్షలు చేసి, మందులను పంపిణీ చేశారు. ఉచితంగా మందులను పంపిణీ చేసినందుకు గ్రామస్తులు పల్లె శాంతిరాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్స్ హెలెన్, సుమ, అక్షయ, పల్లె రాయమల్లు, నాగభూషణం, గిద్యోను, అజయ్, పులిపాక అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు

# దరఖాస్తు నమోదు చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి - 08 అక్షరం న్యూస్**

జిల్లాలో విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు త్వరితగతిన దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పోస్టు మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తులు, హస్టల్స్ మరమ్మత్తు పనుల పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జిల్లాలోని జూనియర్, కళాశాల డిగ్రీ కళాశాల, ఇంజనీరింగ్ ఫార్మసీ, మొదలగు వివిధ కళాశాలలో చదివే విద్యార్థులకు సంబంధించిన పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలను త్వరితగతిన తప్పనిసరిగా దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తుల ను పూర్తి స్థాయిలో వెంటనే సమర్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్ తో మాట్లాడి గత సంవత్సరం కంటే 20% అదనంగా స్కాలర్షిప్ కోసం దరఖాస్తులు నమోదు కావాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని వివిధ రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్ లో చేపట్టిన మరమ్మత్తు పనులను ఈఈ పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా బీసి అభివృద్ధి అధికారి జే.రంగా రెడ్డి, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులతో ప్రతిపక్షాల గొంతునొక్కే కుట్ర

**- కవితక్క సభకు అనుమతి నిరాకరణ పిరికిపంద చర్య**
**- బీఆరెస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవీందర్**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 07 అక్షరం న్యూస్:**

మంథని నియోజకవర్గంలో పోలీసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని బీఆరెస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవీందర్ ఆరోపించారు. బుధవారం సెంటినరీకాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథనిలో ప్రజాశ్వామ్యం ఖూనీ అవుతోందని విమర్శించారు. అనుమతి అడిగితె ఇవ్వరని సమావేశం అయితే అక్రమంగా కేసులతో వేదిస్తారని పేర్కొన్నారు. సెంటినరీకాలనీలో ఈ నెల 9న జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత అతిథిగా సమావేశానికి చట్టభద్దంగా అనుమతి కోరితే మంత్రి ఆదేశాల మేరకు పోలీసులు అనుమతి నిరకరించారని తెలిపారు. ప్రతిపక్షాల గొంతునొక్కే కుట్రలు జరుగుతున్నాయని, కవితక్క సమావేశానికి అనుమతి నిరాకరించడం ప్రభుత్వ పిరికిపంద చర్య అని విమర్శించారు. నియంత పాలన ఎంతోకాలం సాగదని, ప్రజాక్షేత్రంలో భంగపాటు తప్పదని హెచ్చరించారు. రేపు నిర్వహించ తలపెట్టిన కవితక్క సభను తాత్కాలీకంగా వాయిదా వేస్తున్నామని, పోలీసులు అనుమతి ఇచ్చినా ఇవ్వకపోయినా మరో తేదీని ప్రకటించి తెలంగాణ ఉద్యమ తల్లి విగ్రహానికి భూమిపూజ, బహిరంగ సభ నిర్వహించి తీరుతామని వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు మేదరబోయిన కుమార్ యాదవ్, బీఆరెస్ పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ దామెర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**-జోగులంబ జిల్లా కలెక్టర్ సంతోష్**



**జోగులంబ గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి08/అక్షరం న్యూస్:**

-మండల పరిధిలోని అయిజ మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సంతోష్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం అయిజ మున్సిపాలిటీ లో పర్యటించి క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించారు. 30 పడకల ఆసుపత్రి, పెద్దవాగుపై నిర్మించిన బ్రిడ్జి పనులు ఇరువైపులా బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే సిసి రోడ్లు మంజూరు కొరకు పలుచోట్ల పరిశీలించారు. పనులు అలాగే సమీకృత మార్కెట్ లోకి వెళ్లేందుకు అప్రోచ్ రోడ్డు నుండి కనెక్టివిటీ ఏర్పాటు చేయాలన్నారు.

# భవిష్యత్తు యువజన కాంగ్రెస్ నాయకులదే

**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య ను కలిసిన చీకటి కార్తీక్**

**యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ కు అభినందనలు తెలిపిన నేతలు**





**భద్రాద్రి జిల్లా/ మణుగూరు/ జనవరి.08/అక్షరం న్యూస్:**

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్ నాయకులు వెన్నెముకగా ఉండాలని, భవిష్యత్తు యువజన కాంగ్రెస్ నాయకులదేనని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య అన్నారు. ఎమ్మెల్యే పాయం, నాయకులు బ్రహ్మయ్య ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 12 వ తేదీన పెద్దమ్మ తల్లి గుడి నుండి కొత్తగూడెం విద్యానగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీస్ వరకు చెప్పట్టనున్న విజయోత్సవ ర్యాలీలో పాల్గొనాలని వారిని ఆహ్వానించారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ తో పాటుగా గెలుపొందిన నాయకులను వారు సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు యువజన కాంగ్రెస్ నాయకులు బృందాలుగా ఏర్పడాలని కలసికట్టుగా ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు. ఏలాంటి కేసులకు భయపడకుండా పార్టీకి అండగా నిలిచిన వారికి భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందని తెలియజేశారు. ఇందులో భాగంగా యువజన కాంగ్రెస్ ఉన్నటువంటి పలువురు నాయకులను వారి పనితీరుతో పాటు టిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక వడిదోడుకులకు గురై కేసులు నమోదు చేయబడిన వారిని అభినందించి తమ మద్దతు ఎప్పటికీ ఉంటుందని భరోసా కల్పించారు. త్వరలో యువజన కాంగ్రెస్ నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యాచరణను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం చీకటి కార్తీక్ వెంట గులాం మతిన్, కుంచం వెంకటేష్, తాటి పవన్, రామూర్తి, స్థానిక నాయకులు మరియు తదితరులు ఉన్నారు.

# ఎన్ టి పి సి లో నాలుగు రోజులపాటు మెట్పల్లి ఖాదీ మేళ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ జ్యోతి**

నగర్ టౌన్షిప్ లోని జ్యోతిక రిక్రియేషన్ క్లబ్ లో మెట్పల్లి ఖాది గ్రామోద్యోగ భండార్ మేళ బుధవారం ప్రారంభమైంది. ఈ మేళా ను జ్యోతిక రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు సింగరాయ ప్రారంభించారు. 40 శాతం డిస్కౌంట్తో ఖాది వస్త్రాలను ఎన్టిపిసి ఉద్యోగులకు అనుబంధ సంస్థల వారికి ఈ మేళాలో విక్రయాలు జరుగుతాయి. ఈనెల 12వ తేదీ వరకు ఈ మేళా ఉంటుందని రిక్రియేషన్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఏం రాజ నరసయ్య తెలిపారు. ఎన్ టి పి సి అధికారులు ఉద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ మేనేజర్ విజయ్ కుమార్ గుర్తింపు యూనియన్ నాయకులు వేముల కృష్ణయ్య రాజేశ్వర్ క్లబ్బు కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు మహిళా రైతుకు లావణ్య కు రాష్ట్రపతి ఆహ్వాన.

**- లేఖను అందజేసిన తపాలా సిబ్బంది.**



**తెలకపల్లి జనవరి 8(అక్షరం న్యూస్ )**

ఈనెల 26న దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు "ఎటు హెూమ్ రాష్ట్రపతి" కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కార్వంగ గ్రామానికి చెందిన సేంద్రీయ వ్యవసాయ మహిళా రైతు కే లావణ్య రమణారెడ్డికి భారత రాష్ట్రపతి నుంచి ఆహ్వానం రావడంతో ఆ ఆహ్వాన పత్రికను మహిళ రైతుకు బుధవారం సాయంత్రం అందజేసినట్లు నాగర్ కర్నూల్ సబ్ డివిజన్ అధికారి సృజన్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ ఎంవో మహిముద్ ఖాన్, బ్రాంచ్ పోస్టుమాస్టర్లు ప్రియాంక, జి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.ఫోటో రైట్ అప్2 మహిళా రైతు లావణ్య కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న తపాలా ఉద్యోగులు.

# మద్యం సేవించివాహనాలు నడుపొద్దు




**జనగామ రూరల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి**

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జనవరి 08: మద్యం తాగి వాహనాలు నడుపొద్దని జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం హన్మకొండ- హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనదారులు, డ్రైవర్లకు పువ్వులు అందజేసి జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో బాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపరాదని, కారులో ప్రయాణించేటప్పుడు డ్రైవర్ తో పాటు, పక్క నున్నవారు సీటు బెల్టు దరించాలన్నారు. అతి వేగంగా వెళ్లి ప్రమాదం కొని తెచ్చుకోవద్దన్నారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు కలిగి ఉండాలని ఆయన సూచించారు. అలాగే మండల కేంద్రంలోని సెయింట్ ఆల్ఫోన్స్ పాఠశాలలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, అలా నడిపితే వాహన యజమానిపై, తల్లిదండ్రులపై కూడా కేసు నమోదు అవుతుందన్నారు,ద్విచక్రవాహనదారులు తప్పని సరి హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్, లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపొద్దని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎస్సై దూదిమెట్ల నరేష్, ట్రేనింగ్ ఎస్సై బి సుజిత్, తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య ప్రజల సొంత అవసరాలకు

# ఉచితంగా ఇసుక సంఫరా

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి జిల్లా రిజిస్టర్ ట్రాక్టర్లలో మాత్రమే సరఫరా చేయాలి**

**జిల్లాలోని 6 ఇసుక రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకోవచ్చు**

**ఉదయం 8 నుంచి సాయంత్రం 5 వరకు మాత్రమే ఇసుక తీసుకోవాలి**

**నిర్దేశిత ధర కంటే అధికంగా ఇసుక విక్రయిస్తే ట్రాక్టర్ సీజ్**



**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 08 అక్షరం న్యూస్బీ**

సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకొని వెళ్లవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్థాయి సాండ్ కమిటి సమావేశం నిర్వహించి నూతన ఇసుక పాలసీ ఆమోదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి సంక్రాంతి తరువాత జనవరి 16 నుంచి జిల్లాలో సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకోవచ్చని అన్నారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో వినియోగించుకు నేందుకు జిల్లా ప్రజలు సుల్తానాబాద్ లోని నీరుకుల్ల, గట్టెపల్లి, ముత్తారం లోని ముత్తారం, అడవి శ్రీ రాంపూర్, మంథని లోని విలోచవరం, అంతర్గాం లోని గోలివాడ ఇసుక రీచ్ లలో ఎక్కడి నుంచైనా ట్రాక్టర్లలో ఇసుక తీసుకోవచ్చని అన్నారు. ఇసుక రీచ్ ల నుంచి ఉచితంగా తీసుకునే ఇసుక సొంత అవసరాలకు మాత్రమే వాడాలని, ఈ ఇసుకను మన జిల్లా పరిధిలో మాత్రమే వాడాలని, ఎక్కడా ఇసుక డంప్ లు సృష్టించడానికి వీలు లేదని, ఇసుక డంప్ చేసి ఇతర ప్రాంతాలకు తరలించాలని చూస్తే కఠిన చర్య లు తీసుకుంటామని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుక తరలించాలని, సాయంత్రం 5 తరువాత ఇసుక తరలిస్తే సంబంధిత వాహనాలను సీజ్ చేసి మొదటి సారి 25 వేల జరిమానా, రెండవ సారి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. ఇసుక తరలింపు కోసం వినియోగించే ట్రాక్టర్ ఓవర్ లోడ్ కావడానికి వీలు లేదని, డ్రైవర్ కు తప్పనిసరిగా లైసెన్సు ఉండాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడానికి వీలు లేదని , వాహనానికి తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు అన్ని వైపులా అంటించాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని 6 ఇసుక రీచ్ లకు సంబంధిత తహసిల్దార్లు ప్రత్యేకంగా సిబ్బంది కేటాయించి, ప్రతి రోజు తరలించే ఇసుక వాహన వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని అన్నారు. ప్రతి వారం ఇసుక తరలింపు వివరాలను కలెక్టర్ కు సంబంధిత తహసిల్దార్లు నివేదిక అందించాలని అన్నారు. జిల్లాలోని ఇసుక రీచ్ ల నుంచి తీసుకునే ఇసుక ప్రజలకు జిల్లా యంత్రాంగం నిర్ణయించిన ధర మించకుండా విక్రయించాలని అన్నారు. ట్రాక్టర్ ఇసుక పెద్దపల్లి పట్టణ ప్రాంతంలో 1400, సుల్తానాబాద్ లో 1000, జూలపల్లిలో 1700, ఓదెల లో 1150, శ్రీరాంపూర్ లో 1100, పాలకుర్తి లో 2500, అంతర్గాం లో 1000, రామగుండంలో 2600, మంథని లో 1500, ధర్మారంలో 2300, కమాన్ పూర్ 2200, రామగిరి లో 2200 మాత్రమే విక్రయించాలని అన్నారు.జిల్లాలో ఎక్కడైనా ట్రాక్టర్ ఇసుక నిర్ణీత ధర కంటే అధికాంగా విక్రయిస్తే 08728 223318, 08728 223310 ఫోన్ నెంబర్ల ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు ఫిర్యాదు నమోదు చేస్తే సంబంధిత ట్రాక్టర్ల సీజ్ చేయడం జరుగుతుందని, మొదటి సారి 25 వేలు, రెండవ సారి 50 వేల జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 6 ఇసుక రీచ్ ల నుంచి పెద్దపెల్లి జిల్లా రిజిస్టర్ ట్రాక్టర్లు మాత్రమే ఇసుక తీసుకొని వెళ్లాలని, లారీలు, టిప్పర్లు వంటి పెద్ద వాహనాలు, ఇతర జిల్లాల ట్రాక్టర్లు వినియోగించేందుకు వీలు లేదని అన్నారు.

## ఎన్ టి పి సి జాతీయ ద్వైపాక్షిక కమిటీ సభ్యులు

# బాబర్ సలీం భాషను కలిసిన విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ఎన్టిపిసి లో ఉద్యోగం చేస్తూ రిటైర్ అయిన విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు తమ అపరిష్కృత డిమాండ్లను పరిష్కరించాలని ఎన్టిపిసి యాజమాన్యంతో సంప్రదించాలని బుధవారం ఎన్ టి పి సి జాతీయ ద్వైపాక్షిత కమిటీ సభ్యులు ఐఎన్టీయూసీ జాతీయ ఉపాధ్యక్షులు బాబర్ సలీం భాషను కలిసి వినతి పత్రం సమర్పించారు. 40 సంవత్సరాలు ఎన్టిపిసి లో ఉద్యోగం చేస్తూ రిటైర్ అయినప్పటికీ యాజమాన్యం నుంచి ఇప్పటికీ కొన్ని సౌకర్యాలు తమకు అందడం లేదని వారు వివరించారు. కనీసం ఉండడానికి ఫీల్డ్ హాస్టల్ సౌకర్యం కూడా ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్టిపిసి తో తమకేమీ సంబంధం లేనట్టుగా యాజమాన్యం తీరు ఉంటున్నదని ఏదైనా అవసరం నిమిత్తం వస్తే ప్రస్తుతం ఉద్యోగం చేసే వారి పేర్లపైనే ఫీల్ హాస్టల్ రూములు కేటాయిస్తున్నారని అది ఎంతో ఇబ్బందికరంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఇలాంటిసమస్యలను స్థానిక యాజమాన్యంతో చర్చించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామకృష్ణ కార్యదర్శి ముత్యాలు వైస్ ప్రెసిడెంట్ మంగళంపల్లి రాం నారాయణ వెంకటేశ్వర్లు దుర్గం నరసయ్య శ్రీపతి రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాబర్ సలీం పాషా మాట్లాడుతూ తప్పకుండా యాజమాన్యంతో చర్చించి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎన్టిపిసి లో పనిచేసే రిటైర్ అయిన కార్మికులందరికీ న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# రామగుండం ఏరియా-1 సమావేశ హాల్‌లో "సిఎంపిఎఫ్ కో-ఆర్డినేషన్ కమిటీ మీటింగ్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ జ్యోతి**




మరియు పి.ఎఫ్ -పెన్షన్ అదాలత్" సంబందించిన సమస్యల పరిష్కారం కోసం బుధవారం సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమీక్ష సమావేశానికి అర్.జి.1 జిఎం శ్రీ లలిత్ కుమార్ అధ్యక్షత వహించగా రిజియనల్ కమిషనర్ సిఎంపిఎఫ్, గోదావరిఖని హరి పచౌరి ముఖ్య అతిధి గా హాజరు అయ్యారు. ఈ సమావేశంలో ఎన్.సి.డబ్ల్యు.ఎ ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ సంబందిత సమస్యల పరిష్కార మార్గం, పెన్షన్ చెల్లింపు, పెన్షన్ సెటిల్‌మెంట్ మరియు పెన్షన్ల సవరణ, ఎన్.సి.డబ్ల్యు.ఎ- రివైజ్డ్ పెన్షన్ క్లెయిమ్‌లు. ఎన్.సి.డబ్ల్యు.ఎ ఉద్యోగులు - కాంట్రాక్ట్ వర్క్ మెన్ యొక్క సి.ఎం.పై.ఎఫ్ ఆడిట్ షీట్, కాంట్రాక్ట్ డ్రైవర్లకు సిఎంపిఎఫ్ నంబర్లు జారి సమస్య, ఎగ్జిక్యూటివ్ పెన్షన్ బకాయిలు, కాంట్రాక్ట్ ఉద్యోగి యొక్క మాస్టర్ డేటా సి-కేర్స్ పోర్టల్‌లో అప్‌లోడ్ సంబందిత సమస్యల పరిష్కారం, కొత్తగా చేరిన ఉద్యోగులకు కొత్త సిఎంపిఎఫ్ కేటాయింపు, ప్రావిడెంట్ ఫండ్ మరియు ఉద్యోగుల పెన్షన్ తదితర విషయాల గురించి రిజియనల్ కమిషనర్ సిఎంపిఎఫ్, గోదావరిఖని గారికి వివరించటం జరిగింది. అర్.జి.1 జిఎం శ్రీ లలిత్ కుమార్ గారు మాట్లాడుతూ ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం సిఎంపిఎఫ్ నిది అందటం లో ఆలస్యం కాకుండా చూడాలని, పదవీ విరమణ అయిన వెంటనే సిఎంపిఎఫ్ నిది ఉద్యోగికి త్వరిత గతిన అందేలా చూడాలని అన్నారు. ప్రతి సంవత్సరం ఉద్యోగికి సిఎంపిఎఫ్ జమ చిట్టిలను అందేలా చూడాలని అన్నారు. సిఎంపిఎఫ్ పెండింగ్ కేసులను త్వరిత గతిన పూర్తి చేయుటకు కృషి చేయాలని అన్నారు. సిఎంపిఎఫ్ నిధి అనేది ప్రతి ఉద్యోగికి అతి ముఖ్య మైనది అని రిటైర్ మెంట్ తర్వాత ఈ నిధి వారికి, వారి కుటుంబ సభ్యులకు ఎంత గానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమ ంలో యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, ఏఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోషం, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సిఎంఓఏఐ క్రాంతి కుమార్, డిజియం ఫైనాన్స్ ధనలక్ష్మి భాయి, సీనియర్ పర్సనల్ అధికారులు శ్రావణ్ కుమార్, హనుమంత రావు పాల్గొన్నారు.

# సెయింట్ జోసెఫ్‌లో టెక్నోవా 2025 ... సైన్స్ ఫెస్టివల్ ..... సైన్స్ ఫెయిర్ ..

**విద్యార్థులు శాస్త్ర వేత్తలుగా ఎదగాలి**





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్థానిక రామగుండం లోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో బుధవారం ఘనంగా సైన్స్ ఫెయిర్ టెక్నోవ 2025 అనే పేరుపై నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 21 డివిజన్ కార్పొరేటర్ అమ్రిన్ ఫాతిమా సలీం బేగ్ ముఖ్యఅతిథిగా పాల్గొని పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో చిన్నారులచే తయారు చేయబడ్డ దాదాపుగా 400 సైన్స్ ప్రదర్శనలు ప్రదర్శించారు ఇందులో ప్రత్యేక ఆకర్షణగా ఎల్లంపల్లి డ్యాం ను ఉన్నది ఉన్నట్లుగా, గేట్లు, మరియు నీటి ప్రవాహం కూడా చూపించారు..... మరియు సెయింట్ జోసెఫ్ స్కూల్ నుండి దాదాపుగా నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి ఎన్టిపిసి పవర్ ప్లాంట్ యొక్క చిమ్నీలు పెరిస్కోప్ ద్వారా సులభంగా చూసే విధంగా తయారుచేసారు....సెన్స్ ఫెయిర్ మొత్తానికి ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది మరియు రాకెట్ లాంచర్ కూడా ఇందులో మరో ప్రత్యేక ఆకర్షణ ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ బందరపు యాదగిరి గౌడ్ ప్రత్యేక అతిథిగా పాల్గొని మరియు ఈ కార్యక్రమంలో నేటి విద్యార్థులే రేపటి కాబోయే బావి తరానికి శాస్త్రవేత్తలు అని ఈరోజు పిల్లలను చూస్తే తప్పనిసరిగా వాళ్ళు భవిష్యత్తును ఏదో ఒకటి కొత్త గా కనుక్కుంటారని మాట్లాడారు మరియు పాఠశాల హెడ్మాస్టర్ నోయల్ జోసఫ్ గారు మాట్లాడుతూ ఇది 37వ సైన్స్ ఫెయిర్ అని గర్వంగా చెప్పారు పాఠశాల హెడ్మాస్టర్ నోయల్ జోసెఫ్ గారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విశ్వ భారతి విద్యా సంస్థల హెడ్మాస్టర్ బంధారపు తిరుపతి గౌడ్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ ఇన్చార్జ్ హెడ్మాస్టర్ ఆశాలత మేడం హాజరయ్యారు ఈ కార్యక్రమంలో దాదాపుగా 400 మంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**:: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**రోడ్డు భద్రత ప్రమాణాల పై విస్తృత ప్రచారం కల్పించాలి**
**మాదక ద్రవ్యాల వాడకం నివారణ ప్రాధాన్యతగా పని చేయాలి**
**రోడ్డు ప్రమాదాలు, మాదకద్రవ్యాల వినియోగం నియంత్రణ పై నిర్వహించిన సమావేశం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 08 అక్షరం న్యూస్**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, డిసిపి ఎం.చేతన తో కలిసి రోడ్డు ప్రమాదాలు, మాదకద్రవ్యాల వినియోగం నియంత్రణ పై నిర్వహించిన సమావేశం లో పాల్గొన్నారు. ఈ సమీక్షలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జిల్లాలోని రహదారి మీడిల్ వద్ద పిచ్చి మొక్కల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. లారీలు, ట్రాక్టర్, భారీ వాహనాలు, కార్లకు ముందు వెనుక తప్పనిసరిగా 10 రోజులలో రేడియం స్టిక్కర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాజీవ్ రహదారి పై అవసరమైన చోట పోలీస్, ఆర్.టి.ఓ అధికారుల సమక్షంలో రంబల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.రహదారి పై అవసరమైన చోట హై మాస్ లైటింగ్ కోసం ప్రతిపాదనలు అందించాలని అన్నారు. రహదారి పై టర్నింగ్ దగ్గర వెంటనే రేడియం స్టిక్కర్లతో బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. రహదారి పై మీడియన్ వద్ద ఎత్తుగా పెరిగిన మొక్కలు వెంటనే తొలగించాలని అన్నారు. జిల్లాలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకం పై విస్తృత ప్రచారం కల్పించాలని, పౌర సరఫరాల శాఖ తో చర్చించి జిల్లాలో ఒక వారం పెట్రోల్ బంక్ లలో హెల్మెట్ లేకపోతే పెట్రోల్ పోయకుండా వ్యూహాత్మకంగా అమలు చేయాలని అన్నారు. జిల్లాలోని బ్లాక్ స్పాట్స్ వద్ద స్పీడ్ లిమిట్ బోర్డులను, యాక్సిడెంట్ ప్రోన్ ఏరియా స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డులు ఉండాలని అన్నారు. రొడ్డు పై ట్రాక్టర్లు కేజి వీల్ వినియోగిస్తే వాహనం సీజ్ చేయడం జరుగుతుందని, దీని పై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. ప్రమాదాలు జరిగితే దగ్గర లోని ఏ ఆసుపత్రికి తరలించాలో మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారుహెల్మెట్ ధరించకపోవడం, త్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించడం మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ, వీటి వల్ల కలిగే దుష్పరిణామాల పై విస్తృత ప్రచారం నిర్వహించుటకు ప్రాధాన్యతనిస్తూ కార్యక్రమాలు అమలు చేయాలని అన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే నష్టాల పై సామాజిక మాధ్యమాలను వినియోగించుకుంటూ క్యాంపెయిన్ చేపట్టాలని అన్నారు.

డ్రగ్స్ వాడకం మనిషి పై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలిపే వీడియోలను గ్రామ వాట్సాప్ గ్రూప్ లలో ప్రచారం చేయాలని అన్నారు. జిల్లాలోని డిగ్రీ కళాశాలలు,జూనియర్ కళాశాలలు , 




రెసిడెన్షియల్ పాఠశాలలు, ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలని అన్నారు. డ్రగ్స్ కు బానిసలు అయిన యువకులు, పిల్లలపై కేసులు నమోదు కాకుండా వారి భవిష్యత్తు దృష్ట్యా అవసరమైన కౌన్సిలింగ్ చేసి డి అడిక్షన్ సెంటర్ ద్వారా డ్రగ్స్ వాడకం బానిసత్వం పోయేలా చర్యలు తీసుకోవాలని , డి అడిక్షన్ కేంద్రంలో చేరే వ్యక్తుల వివరాలు బయట ఎక్కడ తెలియకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. లిడిసిపి ఎం. చేతన మాట్లాడుతూ,లి ప్రమాదాలు అధికంగా జరిగే బ్లాక్ స్పాట్స్ గుర్తించి, ప్రమాదాల నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. రొడ్డు క్రాసింగ్ దగ్గర వీధి దీపాలు లేని కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించామని, జిల్లా వ్యాప్తంగా ఎన్ని క్రాసింగ్ దగ్గర వీధి దీపాలు పెట్టాలో నివేదిక అందించాలని అన్నారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ బావ్ సింగ్ , మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి, డి.డబ్ల్యూ.ఓ., వేణు గోపాల రావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, రవాణా శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మంథని డివిజన్ స్థాయి శ్రీపాదక క్రికెట్ పోటీలు




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 08 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం సెటినరీ కాలనీ సింగరేణి రాణీ రుద్రమ స్టేడియంలో ఈనెల 10న ఉదయం 10 గంటలకు మంథని డివిజన్ స్థాయి శ్రీపాదకప్ క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆర్గనైజర్లు అంజి మాదాసు శ్రీను గాజు రఘుపతి చందు దాసరి శివ సందీప్ మోత్కూరి అవినాష్ రొడ్డ నరేందర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శీను బాబు హాజరుకానున్నారు. దీని గన్ను ఫీజు 1000 ఒకటి సభ్యుడు మరో జటలో ఆడకూడదని జట్టు సభ్యుల తుది జాబితా 14 మంది పేర్లు అందజేయవలెనని పేర్కొన్నారు. ప్రతి మ్యాచ్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ ఉంటుందని తెలిపారు. విజేత జట్టుకు 30 వేల రూపాయలు రన్నర్ జట్టుకు 15 వేల రూపాయలు అందజేయబడును. కావున ఆసక్తి కల క్రీడాకారులు 95813 18029, 9949427298 నంబర్లకు కాల్ చేయాలని కోరారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు




**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 08 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం సెంటినరీ కాలనీ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు ప్రోగ్రామ్ ఇన్చార్జి డాక్టర్ మేకల శరణ్య మారుతి యాదవ్, బహుమతి ప్రదాత మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, మరియు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు ములుముడి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి అబ్బుకేశవరెడ్డి తెలిపారు. వివేకానందుని జయంతి సందర్భంగా నిర్వహించే ప్రపంచ యువజన దినో త్సవం అని పురస్కరించుకొని పిల్లల్లో పెద్దల పట్ల గౌరవాన్ని దేశభక్తిని పెంపొంది ంచుటకు భవిష్యత్ వారు వేసే బాటిల్ సన్మార్గంలో నడవాలని ఉద్దేశంతో ఆన్లైన్ చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క పోటీలను ఐదు సంవత్సరాల నుండి 16 సంవత్సరాలు గల మీ పిల్లల చే స్వామి వివేకానందుని జీవిత చరిత్ర పై డ్రైవ్ వేయించి దాని ఫోటో తీసి ఫోటోతో పాటు తమ వివరాలు పేరు వయస్సు తరగతి పాఠశాల పేరు ఫోన్ నంబరు గ్రామము వివరాలను నైజీలో 9014255745 నంబర్కు వాట్స్అప్ చేయగలరు. ఈనెల 10వ తేదీన చివరి 6 గంటల వరకు లోపల అందజేయాలి. గెలుపొందిన వారికి బహుమతులు అంజయ్య బడును.

## అధికారికంగా ఫాతిమా షేక్ జయంతి...
## ఉత్తర్వులు జారీ పట్ల హర్షం

**దేశ మొట్ట మొదటి ముస్లిం మహిళా విద్యావేత్త "ఫాతిమా షేక్"**
**మైనార్టీ జిల్లా అధ్యక్షులు :ఎండీ. యాకూబ్ పాషా**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి 08/అక్షరం న్యూస్:**
ఆధునిక భారత దేశ మొట్ట మొదటి ముస్లిం మహిళా విద్యావేత్త "ఫాతిమా షేక్" జన్మ దిన వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీ గురుకులాల్లో అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సావిత్రీ బాయి పూలే తో కలిసి అణగారిన వర్గాల మహిళలకు, పిల్లలకు అక్షర జ్ఞానాన్ని ప్రసాదించి, భారత దేశ మొట్ట మొదటి ముస్లిం ఉపాధ్యాయురాలుగా పేరు ప్రఖ్యాతలు గడించిన ఫాతిమా షేక్ జన్మదిన వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా గల మైనారిటీ గురుకుల స్కూల్ మరియు కాలేజీల్లో జనవరి 9న అధికారికంగా నిర్వహించాలని గత నెలలో మైనారిటీ గురుకులాల కార్యదర్శి తస్బీర్ ఇక్బాల్, మైనారిటీ సంక్షేమశాఖ ప్రత్యేక కార్యదర్శి, డైరెక్టర్ మైనారిటీ కార్యదర్శి లకు లేఖలు రాయడం జరిగిందని స్పందించిన ప్రభుత్వం జనవరి 9న ఫాతిమా షేక్ జయంతి ని రాష్ట్ర వ్యాప్తంగా గల మైనారిటీ గురుకుల స్కూల్, కాలేజీలలో నిర్వహించాలని ఉత్తర్వులను జారీ చేయడం జరిగిందని అన్నారు.

# రైతుల పట్ల మోడీ మొండి వైఖరి విడనాడాలి
## -పంటలకు గిట్టుబాటు ధర చెల్లించాలి.

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 8.**
రైతుల పట్ల ప్రధానమంత్రి మోడీ మొండి వైఖరి విడనాడి, పండించిన పంటలకు గిట్టుబాటు ధర చెల్లించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీ ప్రకారం పంటల గిట్టుబాటు ధరల సమగ్ర చట్టం (ఎం ఎస్ పి) అమలు చేయాలని పంజాబ్ రాష్ట్రంలో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) నాయకులు జగత్ సింగ్ దాల్లైవాల్ గత 45 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష నిర్వహిస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం నిరసిస్తూ అఖిలభారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జాతీయ కార్యవర్గం పిలుపులో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ ఎదుట కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.

అనంతరం కార్యక్రమానికి అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ జడ సత్యనారాయణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గతంలో మోడీ ప్రభుత్వము తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని సంవత్సరాల కొద్దీ ఢిల్లీ రాజధాని లో ఆందోళన నిర్వహించడంతో మోడీ ప్రభుత్వం వెనక్కి తగ్గి నల్ల చట్టాలను రద్దు చేస్తూ పంటల గిట్టుబాటు ధరల సమగ్ర చట్టం (ఎం ఎస్ పి)ని అమలులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని అమలు చేయాలని దేశంలోని పంజాబ్, హర్యానా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన రైతులు దేశ రాజధాని ఢిల్లీలో ఆందోళనకు




బయలుదేరుతుండగా వారిని దిగ్బంధనం చేసి ఢిల్లీ సరిహద్దులో అడ్డుకోవడంతో ఎస్ కే యం నాయకులు జగత్ సింగ్ దలైవాల్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారని తెలిపారు. దీక్ష చేపట్టి నేటికి 45 రోజులు కావస్తున్న కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం శోషణీయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారంగా గిట్టుబాటు ధరలు చట్టా%శీ% హామీని అమలు చేసి దీక్షను విరమింప చేయించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళనలు తీవ్రతరం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి కామ్రేడ్ నందగిరి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి గుజ్జు దేవేందర్, జిల్లా నాయకులు ఊడుగుల లింగన్న, భానోత్ నరసింహ, చిర్ర యాకన్న, గజ్జి లింగన్న, అద్దూరి వెంకన్న, తోకల వెంకన్న, చింత వెంకన్న, రామచంద్ర మురళి, మురళీకృష్ణ, పర్వత కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో కాలిపోయిన ఇల్లు నిర్మాణానికి సహకారం అందించిన సేవ స్పూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మల్లేష్ ని అభినందించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెండవ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో సెవ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపల్లి మల్లేష్ ఆధ్వర్యంలో లక్ష్మమ్మ కు నూతనంగా కట్టించిన ఇంటిని మొక్క నాటి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గృహప్రవేశం చేశారు.. ఇందిరమ్మ కాలనీకి చెందిన లక్ష్మమ్మ నివాసం ప్రమాదవశాత్తు గత కొద్ది రోజుల క్రితం దగ్ధమైంది. సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మేడిపల్లి మల్లేష్ స్పందించి లక్ష్మమ్మకు 75 గజాలలో ఇంటిని నిర్మించారు. ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత బుధవారం కత్తిరించి గృహప్రవేశం చేసిన అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ నిరంతరంగా సామాజిక సేవ చేస్తున్న సేవ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపల్లి మల్లేష్ ను వారి బృందాన్ని అభినందించారు. ఇందిరమ్మ కాలనీలోని చెరువు ప్రమాదకంగా మారిందని గతంలో ముగ్గురు చనిపోయారని గుర్తు చేశారు. కొంతమంది కబ్జాదారులు ఈ కాలనీ వాసులను ఆ కుంటలో ఇల్లు నిర్మించుకునేలా ప్రోత్సహించిరని తెలిపారు. ఈ చెరువు కుంట ప్రాంతాన్ని బఫర్ జోన్ పరిధిలోకి తీసుకొస్తున్నారు. నిజమైన అర్హులకు పట్టాలు ఇప్పిస్తానని పేర్కొన్నారు. గత పాలకులు ఇందిరమ్మ కాలనీ దోపిడీకి గురి చేశారని పేదవాళ్ల జీవితాలతో ఆటలు ఆడారని పేర్కొన్నారు. కబ్జాలు చేస్తూ రియల్ ఎస్టేట్ చేసేవారిని గుర్తిస్తామన్నారు. అక్రమాలకు, కబ్జాలకు పాల్పడిన వారిని జైలుకు పంపిస్తానని దాంట్లో భాగస్వాములైన ఎమ్మార్వో, రెవిన్యూ అధికారులను ఎవరినైనా కూడా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో మడిపల్లి మల్లేష్ ఎండి అసిఫ్ పాషా భరత్ గౌడ్ కాలనీవాసులు తోపాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లఘుచిత్ర విజేతలను సన్మానించిన నియర్ అండ్ డియర్

**రామగుండం ఏరియా యూ ట్యూబర్స్ అసోసియేషన్**



**జ్యోతి నగర్ ఎన్ టి పి స జనవరి 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
తెలంగాణ భాషా,సాంస్కృతిక శాఖ సహకారంతో తెలంగాణ షార్ట్ ఫిలిం ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ఇటీవల కరీంనగర్ ఫిలిం భవన్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి మానేటి లఘుచిత్ర పోటీలు-2024లో బహుమతులు అందుకున్న నగునూరి విజయ్ కుమార్, అశోక్ వేములను నియర్ అండ్ డియర్ ఫ్రెండ్లీ ఆర్గనైజేషన్, రామగుండం యూట్యూబర్స్ అసోసియేషన్ ఆత్మీయంగా సత్కరించి అభినందించింది. స్థానిక మార్కండేయ కాలనీలోని స్నేహ సాహితీ గ్రంథాలయంలో మంగళవారం రాత్రి జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ నగునూరి విజయ్ కుమార్ నిర్మించి, నటించిన 'అక్షర' రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి, రూ.20 వేల రూపాయల నగదు బహుమతిని అందుకోవడం, అశోక్ వేముల నిర్మించి నటించిన 'శ్రీకృష్ణ సత్య' ప్రోత్సాహక బహుమతిని అందుకోవడం అభినందనీయమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పోటీకి వచ్చిన 51 చిత్రాలలో మన ప్రాంత చిత్రాలు అత్యుత్తమంగా నిలిచి బహుమతులు అందుకోవడం ప్రశంసనీయమని కొనియాడారు. చక్కటి కథాంశాలతో నిర్మించిన ఈ చిత్రాలలో నటులందరూ పరిణతిని ప్రదర్శించారన్నారు. అనంతరం 'అక్షర' నటులు, నిర్మాత నగునూరి విజయ్ కుమార్, సాగ్నిక, 'శ్రీకృష్ణ సత్య' నటులు, నిర్మాత అశోక్ వేములను శాలువాలతో సన్మానించి, అభినందించారు. ఎన్టిపిసి కార్మిక నాయకులు సిహెచ్ ఉపేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నియర్ అండ్ డియర్ ఫ్రెండ్లీ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి దామెర శంకర్, రామగుండం ఏరియా యూట్యూబర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మేజిక్ రాజా, సీనియర్ జర్నలిస్ట్ దయానంద్ గాంధీ, ప్రముఖ కవి, స్నేహ సాహితి గ్రంథాలయం నిర్వాహకులు ఏలేశ్వరం వెంకటేష్, నటులు, పట్టణ ప్రముఖులు మల్లావఝుల విజయానంద్, చంద్రపాల్, మేజిక్ హరి, రాజేష్ శర్మ, తిరుపతి గౌడ్, కొల్లూరు ప్రసాద్, మేకల శ్రీకాంత్, శ్రీలత, డాక్టర్ శంకర్ లింగం, బెందె నాగభూషణం గౌడ్, దేవా, నజీర్, అబ్బోజు సాగర్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే హైదరాబాద్ కు చెందిన బాబా అసోసియేట్స్ నుండి సీనియర్ దర్శకులుగా సత్కారాన్ని అందుకున్న దామెర శంకర్ ను అతిథులు శాలువాలతో ఆత్మీయంగా సత్కరించి, అభినందించారు.

# పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిలో క్లిష్టమైన సర్జరీ విజయవంతం

## - మహిళ గర్భసంచి నుండి గడ్డలు తొలగింపు
## - వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి - 08 అక్షరం న్యూస్**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ క్లిష్టమైన సర్జరీని వైద్య బృందం విజయవంతంగా పూర్తి చేసింది. మూడు సంవత్సరాలుగా గర్భసంచిలో గడ్డలతో బాధపడుతున్న ఓ మహిళకు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు శస్త్ర చికిత్సలు చేసి విజయవంతంగా పూర్తి చేశారు.క్లిష్టమైన సర్జరీని విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన 45 సంవత్సరాల మహిళ గత 3 సంవత్సరాలుగా గర్భ సంచిలో పెద్ద గడ్డలతో బాధ పడిందని, ప్రభుత్వ ఆసుపత్రి కు స్థానిక ఎమ్మెల్యే సిఫార్సు చేయగా జిల్లా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ పర్యవేక్షణ లో వైద్య బృందం విజయవంతంగా ఆపరేషన్ చేసి దాదాపు కేజీ నర యూటిరైన్ ఫాబ్రియార్డ్స్ ద్వారా 2 గడ్డలు, గర్భ సంచిని తొలగించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళకు విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించిన వైద్యులు డాక్టర్ అనసూయ, డాక్టర్ శౌర్య, డాక్టర్ శ్రీధర్ లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.జిల్లా ఆసుపత్రిలో గర్భసంచి సమస్యలకు సంబంధించిన శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, అవసరమైన ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## చదువు ఉంటే జీవితంలో
# ఏదైనా సాధించవచ్చు.ఎస్సై మహేష్

**హుస్నాబాద్ /సిద్ధిపేట జనవరి 08(అక్షరం న్యూస్ )**




హుస్నాబాద్ లోని మాంటిస్సోరి హై స్కూల్ లో బుధవారం విద్యార్థిని, విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, గంజాయి, సీసీ కెమెరాలు, ఈవిటీజింగ్ సైబర్ నేరాల గురించి, నూతన చట్టాల గురించి హుస్నాబాద్ ఎస్ఐ. మహేష్, హుస్నాబాద్ షీ టీమ్ బృందం అవగాహన సదస్సును కల్పించా రు.ఈ సందర్భంగా హుస్నా బాద్ ఎస్ఐ మహేష్, మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. షీ టీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి. గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి. భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి,మహిళలు గృహహింసకు వరకట్నం గురించి శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గురించి స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. విద్యార్థులు యొక్క గోల్ గురించి,అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశ చాలా కీలకమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. జులై 1 నుండి అమలవుతున్న నూతన చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. మరియు ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ మహమ్మద్ అబ్దుల్, ఉపాధ్యాయులు షీ టీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళ కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆస్పత్రిని సీజ్ చేసిన వైద్య ఆరోగ్య శాఖ

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.08/ అక్షరం న్యూస్ :**



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ఆదేశాలు మేరకు.... ప్రోగ్రాం అఫీసర్ డా.ఎం.మధువరన్ మరియు డిప్యూటీ డేమో ఫైజ్ మొహిఉద్దీన్ బుధవారం కొత్తగూడెం పట్టణంలోని ఒక ప్రైవేట్ అస్పత్రిని సందర్శించి అక్కడి ఆసుపత్రిలో క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ ప్రకారం అర్హత లేని వ్యక్తులు వైద్యం చేస్తు డయాగ్నస్టిక్ నడుపడం గుర్తించి అట్టి ఆసుపత్రిని సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాట్లాడుతూ ప్రయివేట్ ఆసుపత్రులు కానీ రక్త పరీక్ష, దయాజ్ఞాస్టిక్ కేంద్రాలకు అన్ని అనుమతులు ఉన్నా అర్హతలు లేని వారు వైద్యం చేసినా, పరీక్షలు నిర్వహించినా చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రయివేట్ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ ప్రకారం దంతవైద్యంతో సహా ఆయుర్వేదం, ప్రకృతివైద్యం, హెూమియోపతి, సిద్ధ మరియు యునాని, ఫీజియో థెరపీ, రక్త పరీక్ష కేంద్రాలు, దయాగ్నస్టిక్ సెంటర్లు అన్ని రకాల అనుమతులు కలిగి ఉండాలని సూచించారు.

## బ్రాహ్మణ సంఘ భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



**పెద్దపల్లి టౌన్ జనవరి 08 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలోని 13వ వార్డులో ఎస్ డిఎఫ్ నిధుల రూ.10 లక్షలతో బ్రాహ్మణ సంఘం భవనానికి పండితులతో మరియు స్థానిక నాయకులతో కలిసి బుధవారం రోజున శంఖుస్థాపన చేశారు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావును పూర్ణ కుంభంతో స్వాగతం పలికి వేద మంత్రాలతో ఆశీర్వదించి సత్కరించారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప కౌన్సిలర్ పాగాల సోని శ్రీకాంత్ పట్టణ కౌన్సిలర్లు నూగిళ్ళ మల్లయ్య భూతగడ్డ సంపత్ బొడ్డుపల్లి శ్రీనివాస్ ధన్నాయక దామోదర్ రావు సల్వాజి తిరుమల్ రావు దేవరకొండ రాజు బ్రహ్మణులు కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాల వారీగా రిజర్వేషన్లు అమలు చేయాలి

-దామాషా ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేయాలి. - మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలి... మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 8.**

ప్రభుత్వం జిల్లాల వారీగా రిజర్వేషన్లు అమలు చేయాలి, దమాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయాలని మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పిడమర్తి రవి కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రహదారులు భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మూడు దశాబ్దాల కాలంగా ఉద్యమం కొనసాగుతుందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాడు అమలు చేయబడిన ఎస్సీ వర్గీకరణ నేడు తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు వర్తింపజేసి అన్యాయం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కావాలని న్యాయమైన డిమాండ్ తో గత 11 సంవత్సరాలుగా విద్యార్థులు, యువకులు, మేధావులతో మాదిగ సంఘాల ఐకాస ఆధ్వర్యంలో ఉద్యమం నడుస్తోందని తెలిపారు. పార్లమెంట్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి మాదిగలకు న్యాయం చేస్తానని ప్రధాని నరేంద్ర మోడీ గత సంవత్సరం సార్వత్రిక ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో మాదిగల ఓటు బ్యాంకు దండుకోవడానికి పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన బహిరంగసభలో వర్గీకరణ తానే చేస్తానని బూటకపు హామీ ఇచ్చి పార్లమెంట్లో చట్టం చేయకుండా బీజేపీ మాదిగలను మోసం చేసిందని విమర్శించారు.ఏ ఒక్క అగ్రవర్ణ నాయకుడు ఉద్యమం చేయకుండానే 2శాతం జనాభా లేని అగ్రవర్ణాల వారికి బిజెపి అగ్రవర్ణ పేదల పేరుతో 10% రిజర్వేషన్లు కల్పించి పార్లమెంట్లో చట్టం చేసిందని గుర్తు చేశారు . అటువంటి మనువాద భాజపా పార్టీకి ఎమ్మార్పీఎస్ అగ్ర నాయకులు మందకృష్ణ మాదిగ మద్దతు తెలిపి మాదిగ ఓట్లు వేయించడం, అంటకాగడం దారుణం అన్నారు. మాదిగలు, మాదిగ మేధావులు, రాజకీయ విశ్లేషకులు ఆలోచించాలని పిలుపునిచ్చారు. గత సంవత్సరం ఆగస్టు 1న, ఎస్సీ వర్గీకరణ ఆయా రాష్ట్రాలు చేసుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేయడం మాల సమాజం జీర్ణించుకోలేకపోతుందన్నారు. మాదిగల పక్షపాతిగా ఉన్న కాంగ్రెస్ పార్టీ 1997లో జస్టిస్ రామచంద్రరాజు కమిషన్, అదేవిధంగా 2008లో జస్టిస్ ఉషా మెహరా కమిషన్ ను వేసి ఎస్సీ వర్గీకరణపై సమగ్ర నివేదిక తీసుకున్నదన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రచారంలో చేవెళ్ల డిక్లరేషన్ లో ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అధికారంలోకి రాగానే చేస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలుకు కార్యచరణ సిద్ధం చేస్తూ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రివర్గ ఉప సంఘం వేశారన్నారు. తదనంతరం రాష్ట్రస్థాయి నివేదిక కోసం హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్ తో ఏకసభ్య కమిషన్ వేసి సమగ్ర నివేదికను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిందన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు మద్దతుగా నిలుస్తూనే అనేక సభల్లో, సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించడం మాదిగల ఆత్మవిశ్వాసాన్ని నింపిందన్నారు.. అలాగే గత సంవత్సరం సమగ్ర కుటుంబ సర్వే జనాభా లెక్కల ఆధారంగా మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ అమలుచేయాలని, ఎస్సీ వర్గీకరణను జిల్లాల వారీగా అమలు చేయాలని ప్రధాన డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 2, 2025న మాదిగ సంఘాల ఐకాస, విద్యార్థి, యువజన సంఘం ఆధ్వర్యంలో మాదిగ విద్యార్థి యువగర్జన సభను ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణంలో నిర్వహించబోతున్నామని తెలిపారు. దానికి మాదిగ విద్యార్థి, యువజన, ప్రజా సంఘ మేధావులు, కవులు, కళాకారులు జిల్లా నుండి వేలాదిగా హాజరై మాదిగ విద్యార్థి యువగర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాదిగ జె ఏ సి నాయకులు మొలకల నరేష్,దర్శనం రామకృష్ణ,ఇనుగుర్తి సుధాకర్,పోలేపాక వెంకన్న,కంపాటి ఉప్పలయ్య,హెచ్చు నాగరాజు ,శ్రీధర్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

**పెద్దపల్లి టౌన్ జనవరి 08 అక్షరం న్యూస్**



రోడ్డు ప్రమాదాల నివారణపై బుధవారం రోడ్డు రావాణా శాఖ అధికారులు వాహనదారులకు అవగాహణ కల్పించారు. పెద్దపల్లిలో డిజిటల్ స్క్రీన్ వాహనం ద్వారా రోడ్డు భద్రత నిబంధనలపై వివరించారు. ప్రమాదాలకు కారణాలను దృష్యాల ద్వారా ఆవాహన కల్పించారు. రోడ్డు భద్రత నిబంధనలు వాహనదారులు తప్పనిసరిగా పాటించాలని పెద్దపల్లి ఇంచార్జి డిటిఓ ఎస్ కె మసూద్ అలీ, ఎంవీఐ స్వప్న, ఏఎంవిఐ మధు పిలుపునిచ్చారు. రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహణ కల్పించారు. వాహనాలకు అన్ని దృవీకరణ పత్రాలు కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వాహనదారులు, రావాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానికులకు ఉద్యోగుల అవకాశం కల్పించాలి

**ఆర్ ఎఫ్ సి ఎల్ వల్ల ప్రభావితమైన గ్రామాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆర్ ఎస్ సి ఎల్ సీఈఓ అలోక్ సింగల్ కి వినతి పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**

**యూరియా రవాణాలో స్థానిక లారీ లకే ప్రాధాన్యత ఇవ్వాలి**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 8 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**



రామగుండం నియోజకవర్గం రామగుండం ఎరువుల కర్మాగారం వల్ల ప్రభావిత ఎల్కలపల్లి, లక్ష్మీపురం, వీర్లపల్లి తదితర గ్రామాలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆర్ ఎఫ్ సి ఎల్ సి ఈ ఓ అలోక్ కు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ వినతి పత్రం సమర్పించారు.ఆర్ఎఫ్సిఎల్ ప్రభావిత గ్రామాల కమ్యూనిటీలు, సంక్షేమానికి సహకరించడంలో రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ యాజమాన్యంముందుడాలన్నారు.ప్లాంట్ పరిసర ప్రాంతాల్లోని అనేక గ్రామాలు ఎదుర్కొంటున్న సమస్యలు మా దృష్టికి వచ్చాయని వీటిలో మౌలిక సదుపాయాలు, సరైన పారిశుధ్యం లేకపోవడం, తగినంత తాగునీటి సౌకర్యాలు మరియు నైపుణ్యాభివృద్ధి లేకపోవడం సహించేది లేదని అన్నారు.మౌలిక సదుపాయాల అభివృద్ధి%ొ%ఎల్కలపల్లిలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు మరియు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం. లక్ష్మీపురం తోపాటు వీర్నపల్లి గ్రామాలకు మెరుగైన (పునరావాసం పునరావాసం) ప్యాకేజీని అందించాలని డిమాండ్ చేశారు.స్థానిక ప్రజలకు 80% ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.విద్యార్థులకు స్కాలర్షిప్లను అందించాలని పాఠశాలలను అప్గ్రేడ్ చేయాడంతో పాటు యువతకు వృత్తి శిక్షణను అందించాలన్నారులి.పర్యావరణ పరిరక్షణ ఉచిత ప్లాంటేషన్ మరియు వ్యర్థ పదార్థాల నిర్వహణ కోసం చర్యలు చేపట్టాలని అభివృద్ధి ప్రాజెక్టుల కోసం సిఎస్ఆర్నిధులను కేటాయించాలన్నారుఈ కార్యక్రమంలో ఆర్ ఎఫ్ సి ఎల్ హెచ్ఆర్ సోమనాథ్ అధికారులు అజయ్ పోలీస్ అధికారులు ఏసీపిమడత రమేష్ ఎన్టిపిసిఎస్ఐ ఉదయ్ కిరణ్ మైనార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు ఆసిఫ్ పాషా , కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు నాయకులు తదితరులు ఉన్నారు.

# కరీంనగర్ జిల్లా కలెక్టర్ ప్రశంసలు పొందిన ఖని కళాకారుల గొల్లసుద్దుల ప్రదర్శన



**జ్యోతి నగర్ ఎన్ టి పి సి జనవరి 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కరీంనగర్ జిల్లా కళాభారతిలో తెలంగాణ ప్రభుత్వము భాషా సాంస్కృతిక శాఖ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ కరీంనగర్ మానేరు విద్యాసంస్థల సంయుక్త నిర్వహణలో ఫోక్ ఆర్ట్స్ అకాడమీ 41వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో గ్రామీణ కళాజ్యోతి అవార్డుల ప్రధానం తో పాటు తెలంగాణ కళారూపాల ప్రదర్శనలు కళాభిమానులను ఆకట్టుకున్నాయి. ఈ ఉత్సవాలలో గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్య బృందం కనుమరుగు అవుతున్న జానపద కళారూపాల గురించి నీ పాట లెటు వాయెరో ఓరన్న అనే సుద్దులను ప్రదర్శించి కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి నగర మేయర్ వై సునీల్ రావు మరియు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రశంసలను అందుకున్నారు. తెలంగాణ 31 జిల్లాల నుండి వచ్చిన కళారూపాలలో ఖని కి చెందిన గొల్లసుద్దుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ యొక్క ప్రదర్శనలో కనకం రమణయ్య తో పాటు మాదరి శ్రీనివాస్ నూకలమొండి నాగుల శ్రీనివాస్లెల్లెల వెంకటేశ్వరరావుకాసర్ల పోచమల్లుఅట్ల జగ్గయ్యసలిగంటి సంపత్ మొదలగు కళాకారులు పాల్గొని ఫోక్ ఆర్ట్స్ అకాడమీ తెలంగాణ జన జానపద వృత్తి కళాకారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గుంద్ర కృపాదానం విష్ణుదాస్ గోపాల్ రావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.ఈ యొక్క ఉత్సవాలలో గొల్ల సుద్దుల ప్రదర్శనకు అవకాశం కల్పించిన నిర్వాహకులకు ఖని కళాకారులు కృతజ్ఞతలు తెలిపారు.

# పాఠశాల దశ నుంచే విద్యార్థులు రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

**రోడ్ సేఫ్టీ పై విద్యార్థులకు అవగాహన కల్పించిన అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్: మహమ్మద్ ఫారూఖ్**



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జనవరి 08/ అక్షరం న్యూస్: పాఠశాల దశ నుంచే విద్యార్థులు రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ ఫారూఖ్ విద్యార్థులకు సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం జగన్నాధపురంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ రోడ్డు భద్రత మసోత్సవాలలో భాగంగా అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ ఫారూఖ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు రోడ్లపై ఎలా ప్రవర్తించాలో, పాఠశాలకు వెళ్లే సమయంలో రోడ్డు భద్రత గురించి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు రహదారి చిహ్నాల ప్రాముఖ్యతను తెలియజేసినారు. రోడ్డు భద్రతా జాగ్రత్తల గురించి వివరించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి బాలు, పాఠశాల ఉపాధ్యాయులు, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖిజర్ యపై క్రికెట్ పోటీలతో జాతీయస్థాయిలో జహీరాబాద్ పేరు : డిసిసి ఉపాధ్యక్షులు ముల్తానీ పటేల్



సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 08 /అక్షరం న్యూస్

జహీరాబాద్ లోని పట్టణ నడిబొడ్డులో గల బాగారెడ్డి స్టేడియంలో కొనసాగుతున్న ఖిజార్ యాఫై గోల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్.3 లో భాగంగా బుధవారం మధ్యాహ్నం టోర్నీ నిర్వాహకుల ఆహ్వానం మేరకు బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ ముల్తానీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టోర్నీ నిర్వాహకులు ఖిజర్ యఫై సూచన మేరకు డీసీసీ ఉపాధ్యక్షుడు ఎండీ ముల్తానీ ని శాలువా పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ముల్తానీ మాట్లాడుతూ క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి టోర్నీలు ఎంతగానో ఉపయోగపడ్తాయన్నారు.

## రెండు నెలలుగా పాల బిల్లులు రాక అవస్థలు



సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 08 /అక్షరం న్యూస్ గత రెండు నెలలుగా పాల బిల్లులు చెల్లించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మని, 15 రోజులకు ఒకసారి బిల్లులు చెల్లించాలని, విజయ భవన్ హైదరాబాద్ లో విజయ మిల్క్ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి ఐఏఎస్ కు బుధవారం సంగారెడ్డి డిప్యూటీ డైరెక్టర్ గోపాల్ సింగ్, జహీరాబాద్ విజయ డైరీ మేనేజర్ డేవిడ్ రాజు, జహీరాబాద్ ప్రెసిడెంట్ మాణిక్ రెడ్డితో కలిసి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతారం, శ్రీనివాస్ పాల్గొన్నారు

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి



సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 08 /అక్షరం న్యూస్

పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని డిఆర్ పద్మజ రాణి అన్నారు. డిఆర్ఏ ఛాంబర్ లో టీపీటీఎఫ్ డైరీ ని మంగళవారం ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేలో ఉపాధ్యాయుల సర్వే డబ్బులను చెల్లించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్ ప్రధాన కార్యదర్శి రామచందర్, రాష్ట్ర కౌన్సిలర్లు లక్ష్మయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు

## సేవాలాల్ ఆలయ నిర్మాణానికి సహాయం అందజేత



సంగారెడ్డి / జహీరాబాద్ / కోహీర్ / జనవరి 08 /అక్షరం న్యూస్

కోహీర్ మండలంలో పిచేర్యాగడి పాత తాండ గ్రామ పంచాయతి పరిధిలోని పిచేర్యాగడి కొత్త తాండలో నిర్మిస్తున్న భవాని మాత - సేవాలాల్ మహారాజ్ ఆలయం నిర్మిస్తున్నారు. మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్ తన వంతు సహాయంగా బుధవారం తన సొంత ఖర్చులతో 100 సిమెంట్ సంచులను అందించారు. కొత్త పాత తాండ అనే బేధం లేకుండా అన్ని రకాల కార్యక్రమాల్లో సమాన ప్రాధన్యత కోసం సమన్వయంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు.

# పాఠశాలలో విద్యార్థులకు స్థానిక ఎస్సై నరేష్ అవగాహన సదస్సు



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / జనవరి 08 /అక్షరం న్యూస్

ఝరాసంగం మండల పరిధిలోని కుప్పానగర్ జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్థానిక ఎస్సై నరేష్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, తల్లిదండ్రులను కూడా అప్రమత్తం చేయడం వల్ల అవగాహనతో సైబర్ నేరాలను అరికట్టవచ్చని అన్నారు. తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని సెల్ ఫోన్ల వినియోగం తగ్గించాలి, మంచి విద్యతో మంచి భవిష్యత్తు ఉన్నత లక్ష్యంతో చేరుకునే విధంగా వ్యూహాలు రచించుకోవాలని విద్యార్థులకు సూచించారు. రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, మైనర్లు ఎట్టి పరిస్థితులలో వాహనాలు నడపరాదని సూచించారు. మత్తు పానీయాలు తాగడం, గుట్కాలు, డ్రగ్స్, గంజాయి వంటి చెడు అలవాట్ల జోలికి పోకూడదని ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్సై మల్లయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద జయంతి ఉత్సవాలలో భాగంగా వివేకానంద జీవిత చరిత్ర పోటీ పరీక్ష

**ఏబీవీపీ ఆధ్వర్యంలో పోటీ పరీక్ష**



చొప్పదండి /కరీంనగర్,జనవరి 08 (అక్షరం న్యూస్ )

ఏబీవీపీ చొప్పదండి శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతి పురస్కరించుకొని 8,9,10 తరగతుల విద్యార్థులు,విద్యార్థినిలతో స్వామి వివేకనంద జీవిత చరిత్ర పోటీ పరీక్ష నిర్వహించారు . ఈ సందర్భంగా చొప్పదండి నగర కార్యదర్శి భీమనాతిని వరుణ్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పాటునిస్తాయని అన్నారు. విద్యార్థులందరూ సమాజానికి ఉపయోగపడే గొప్ప వ్యక్తులుగా తయారు కావాలన్నారు. అదేవిధంగా దేశం, సమాజం పట్ల ఆలోచించాలని, విద్యార్థులు విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. స్వామి వివేకానంద చూపిన బాటలో నడవాలన్నారు. దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా విద్యార్థి పరిషత్ విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తుందని తెలిపారు.దేశం కోసం పని చేస్తున్నటువంటి విద్యార్థి సంస్థగా దేశం కోసం, దేశ సంస్కృతి సంప్రదాయాల కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి పని చేసినటువంటి, అనేక మంది జాతీయ నాయకుల స్ఫూర్తిని విద్యార్థులలో నింపడం కోసం ఏబీవీపీ నిరంతరం వివిధ రకాలైన నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపడుతుందన్నారు . జనవరి 12న వివేకానంద జయంతి, జనవరి 23న నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతుల సందర్భంగా ఖేలో భారత్ - 2025 ఫిబ్రవరి 27న చంద్రశేఖర్ అజాద్ బలిధాన దినోత్సవం సందర్భంగా జాతీయ అమరవీరులను స్మరించుకునే కార్యక్రమం, ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి, డిసెంబర్ 6న అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సామాజిక సమరసత దివాస్ కార్యక్రమం, సెప్టెంబర్ 5న డా? సర్వేపల్లి రాధాక్రిష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం, నవంబర్ 19న వీరనారి ఝాన్సి లక్ష్మీబాయి జయంతి సందర్భముగా స్త్రీ శక్తి దివాస్ పేరున మహిళలకు సంబంధించిన వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.కావున ఇందులో భాగంగా జనవరి 12న స్వామి వివేకానంద 162 వ జయంతిని పురస్కరించుకొని ఈ సంవత్సరం ఖేలో భారత్ 2025 పేరున పాఠశాల, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు, క్రీడ, సంస్కృతి ప్రోత్సహించే పోటీలను నిర్వహించబడును కావున విద్యార్థులు, కళాశాల యాజమాన్యలు సహకరించి ఖేలో భారత్ 2025 విజయవంతం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి భీమనాథిని వరుణ్ ,జిల్లా ఎస్సెఎఫ్.డీ కన్వీనర్ మునిగాంటి రాజు, టౌన్ ఎస్ఎఫ్డీ ఇన్చార్జి మునిగంటీ వెంకటేష్ , టౌన్ వైస్ ప్రసిడెంట్ పిట్టల శ్రీను, టౌన్ జాయింట్ సెక్రెటరీ జాప కుమార్ ,పాఠశాల విద్యార్థులు ,ఎబివిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ ఆధ్వర్యంలో హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం

**అమ్మ జన్మనిస్తే -హెల్మెట్ పునర్జన్మనిస్తుంది..సంగం వెంకట పుల్లయ్య ఎం వి ఐ**



భద్రాద్రి కొత్తగూడెం/భద్రాచలం/ జనవరి 8/ అక్షరం న్యూస్ : రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య రోజు రోజుకి పెరుగుతున్న నేపథ్యంలో, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వినియోగం చేస్తే ప్రమాదాల్లో ప్రాణాలను కాపాడుకోవడం సాధ్యమవుతుందని రవాణా శాఖ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య సూచించారు.ద్విచక్ర వాహనదారులలో హెల్మెట్ పై అవగాహన కల్పించేందుకు భద్రాచలం ఆర్టిఏ కార్యాలయం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా, ఆర్టిఏ కార్యాలయం ముందు వాహనదారులను ఆపి హెల్మెట్ వినియోగం మరియు దాని ప్రాముఖ్యత గురించి వివరించారు.గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాలపై అధ్యయనం చేస్తే, అన్ని వాహనాల్లో ప్రయాణించేవారిలో 35% మంది ద్విచక్ర వాహనదారులుగా ఉండడం గమనార్హం. ప్రమాద సమయంలో తలకు హెల్మెట్ ఉండటం వల్ల తలకు గాయాలు కాకుండా ప్రాణాలు కాపాడుకోవడం సాధ్యమవుతుందని వెంకట పుల్లయ్య వివరించారు.హెల్మెట్ వినియోగానికి సంబంధించిన ముఖ్య సూచనలు:క్వాలిటీ హెల్మెట్: నాణ్యమైన హెల్మెట్ ను ఉపయోగించాలి.సురక్షిత బెల్ట్: మెడ వద్ద స్ట్రాప్ (బెల్ట్) గట్టిగా వేసుకోవాలి.విఆర్ఎస్: ప్రయాణించే ప్రతిసారి హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకోవాలి. హదారులపై ప్రతి ఒక్కరు బాధ్యతతో వ్యవహరించి, హెల్మెట్ ధరించడం ద్వారా తమ ప్రాణాలను కాపాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజలు విశేషంగా పాల్గొని అవగాహన పెంచుకున్నారు.

## వాసవి క్లబ్ అధ్యక్షునిగా నాగేశ్వరావు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 8/ అక్షరం న్యూస్ : భద్రాచలం వాసవి క్లబ్ అధ్యక్షునిగా తోకల నాగేశ్వరావు ఎన్నికయ్యారు. స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో జరిగిన వాసవి క్లబ్ ఇంటర్నెషనల్ సభ్యుల సమావేశంలో భద్రాచలం వాసవి క్లబ్ 2025 కార్యవర్గంను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తోకల నాగేశ్వరావు, ప్రధాన కార్యదర్శిగా అద్దంకి శ్రీనివాస మూర్తి, కోశాధికారిగా గుడుమాసు వెంకట సత్యనారాయణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ చారుగుళ్ల శ్రీనివాస్,జిల్లా సహాయ కార్యదర్శి బండారు కృష్ణయ్య, రీజినల్ చైర్మన్ మనోహర్, మాజీ అధ్యక్షులు, వాసవియన్స్ పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 4,5 తేదీల్లో భద్రాచలంలో జరిగే పి డి యస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి..పి డి ఎస్ యు

**భద్రాచలం కేంద్రంగా గిరిజన యూనివర్సిటీ,మెడికల్, న్యాయ కళాశాలలను ఏర్పాటు చేయాలి**




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 8/ అక్షరం న్యూస్ : బత్తుల వెంకటేశ్వరరావు నడి ఆడిన నేల, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ అమరత్వం పొందిన గడ్డ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో ఫిబ్రవరి 4,5 తేదీల్లో జరిగే పి డి యస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను విద్యార్థులు జయప్రదం చేయాలని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పెద్దింటి రామకృష్ణ, నామాల ఆజాద్, పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ పిలుపునిచ్చారు. బుధవారం భద్రాచలం పట్టణంలో పి డి యస్ యూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగల శివప్రశాంత్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పి డి యస్ యూ అసమాన త్యాగాలతో ముందుకెళుతూ అర్థ శతాబ్దం పూర్తి చేసుకున్నదని ఈ క్రమంలోనే ప్రగతి శీల విద్యార్థి ఉద్యమ నిర్మాత జార్జిరెడ్డి,పి డి యస్ యూ వ్యవస్థాపకులు జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, విద్యార్థుల ప్రియాతిప్రియమైన నాయకులు శ్రీపాద శ్రీహరి కోలాశంకర్ రంగవల్లి చేరాలు రమణయ్య సాంబయ్య రంగవల్లి లాంటి ఎంతోమంది విద్యార్థి వీరులు శాస్త్రీయ విద్య కోసం,సమ సమాజ స్థాపనకై,విద్యార్థుల హక్కులకై అసువులు బాషారని వారి స్ఫూర్తితోనే నేటికీ విద్యార్థి ఉద్యమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. పాలకులు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను బట్టబయలు చేస్తూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికై అనునిత్యం పోరాడుతూ ప్రభుత్వ విద్య బలోపితంకై పి డి ఎస్ యు సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. అందులో భాగంగానే భవిష్యత్తు ఉద్యమాలను బలోపితం చేసేందుకు దిశా నిర్దేశాలను రూపొందించుకుంటూ ఉద్యమాలలో ముందుకు సాగేందుకు పి డి యస్ యూ రాష్ట్ర కౌన్సిల్ ను ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా విద్యార్థులను చైతన్యపరిచేందుకు రెండు రోజులపాటు రాజకీయ తరగతులు బోధించు కోవడం జరుగుతుందని వారు తెలిపారు. అదేవిధంగా భద్రాచలం కేంద్రంగా గిరిజన యూనివర్సిటీ మెడికల్ కళాశాల న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని అనేక ఉద్యమాలు నిర్వహించడం జరిగిందని అయినా ప్రభుత్వాలు ఏమాత్రం స్పందించకుండా ఈ ప్రాంత గిరిజన విద్యార్థులను మోసం చేస్తుందని వారు అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించి గిరిజన యూనివర్సిటీ మెడికల్ శాల న్యాయ కళాశాలలను ఏర్పాటు చేసే విధంగా ఇప్పుడు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## ఆకట్టుకున్న కరాటే కళ్యాణి హరికథ కాలక్షేపం

**అధ్యయనోత్సవాలలో అలరించిన కార్యక్రమం**

**అంగరంగ వైభవంగా ముక్కోటి ఉత్సవాలు**



భద్రాద్రి కొత్త గూడెం/ భద్రాచలం/ జనవరి 8/ అక్షరం న్యూస్ : భద్రాచలంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా కళ్యాణ వంండ వంలో జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో బుధవారం మధ్యాహ్నం మూవీ, టీవీ ఆర్టిస్ట్,శ్రీ ఆదిపట్ల కళాపీఠం ఫౌండర్ ప్రెసిడెంట్, బీజేపీ స్టేట్ ఎండోమెంట్ సెల్ జాయింట్ కన్వీనర్, గోరక్షక్, సనాతన ధర్మ రక్షక్ బాధ్యులు పడాల కళ్యాణి యాదవ్ (కరాటే కళ్యాణి) హరికథ కార్యక్రమం ఆద్యంతం భక్తులను ఆకట్టుకుంది.

శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న దశావతారాల్లో 9వ రోజు స్వామివారి కృష్ణావతారంలో దర్శనమిచ్చారు. కళ్యాణ మండపంలో రామ రామ కృష్ణ కృష్ణ హరే హరే అంటూ సాగిన హరికథా కాలక్షేపం భక్తులనువిశేషంగా అలరించింది. స్వామివారు కళ్యాణ మండపంలోనికి విచ్చేసే టప్పుడు గోకులనంద గోవిందా అంటూ ఆలపించిన గానం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు వయోలిన్, మృదంగ కళాకారులు,దత్తు(కొత్తగూడెం) దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు సర్వం సిద్ధం

- పెద్ద ఎత్తున భక్తులు భద్రాచలానికి తరలి రావాలి.
- 9 నుండి 11వ తేదీ వరకు రివర్ ఫెస్టివల్ కు పెద్ద ఎత్తున ఏర్పాట్లు.
- భద్రాచలానికి విచ్చేసే భక్తులకు దైవ దర్శనం తో పాటు బోటింగ్, గిరిజన సంప్రదాయాలు, వంటకాలు, బెండలంపాడు ట్రెక్కింగ్ కనువిందు చేస్తాయి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 8/ అక్షరం న్యూస్ : ముక్కోటి ఏకాదశి ఉత్సవాలలో భాగంగా 9వ తేదీ మరియు 10వ తేదీ లో జరగబోవు తెప్పోత్సవం మరియు ఉత్తర ద్వార దర్శనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా ఉత్తర ద్వారం వద్ద సెక్టార్ అధికారులకు తెప్పోత్సవం మరియు ద్వార దర్శనం రోజు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులందరూ 10వ తేదీ తెల్లవారుజామున 3 గంటలకు అన్ని సెక్టార్ల అధికారులు రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో ముక్కోటి ఉత్సవాల నిర్వహణపై ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈసారి ముక్కోటి ఏకాదశి మహోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనే అవకాశం ఉందన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ఆయన తెలిపారు. ఉత్తర ద్వార దర్శనం వద్ద భక్తులను నియంత్రించేందుకు సెక్టార్లుగా విభజించడం జరిగిందని తెలిపారు. పదవ తారీకు ఉదయం ఐదు గంటలకు స్వామివారి ఉత్తర ద్వార ద్వార ఉంటుందన్నారు. భద్రాచలం విచ్చేసే భక్తులు భద్రాచల రాముని దర్శించడంతోపాటు మంచి అనుభూతిని కలిగేలా ఏరు పండగను రూపొందించడం జరిగిందని తెలిపారు. ఏరు అనగా కోయ మరియు తెలుగు భాషలలో నది అని అర్థం వస్తుందని గోదావరి, తాళి పేరు మరియు కిన్నెరసాని పరివాహక ప్రాంతాల్లో సాంప్రదాయాలు కలిసిన ప్రత్యేకమైన సంస్కృతి మన జిల్లాలో ఉందని ఆయన అన్నారు. గిరిజన సాంస్కృతి మరియు స్థానిక సాంప్రదాయాలు మరియు ఉత్పత్తులను అందరికీ తెలియపరచడమే ఏరు పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. దీనిలో భాగంగా గోదావరి ఘాటు వద్ద 9వ తారీకు నుండి 11వ తారీకు వరకు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, గిరిజన కళాకారులు, స్థానిక మరియు గిరిజన నృత్య ప్రదర్శనలు అందరూ వీక్షించేలా గోదావరి ఘాట్ వద్ద స్టేజిను రూపొందించడం జరిగిందన్నారు. అదేవిధంగా కరకట్ట వద్ద 50 స్టాళ్లను ఏర్పాటు చేసి ఆర్గానిక్ నెయ్యి అటవీ ఉత్పత్తులు గిరిజన ఉత్పత్తులు విక్రయించడం జరుగుతుందన్నారు. గోదావరి ఘాట్ వద్ద బోటింగ్ పాయింట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని సామాన్యుల సైతం గోదావరిలో బోటింగ్ అనుభూతిని పొందేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గోదావరి నది ఒడ్డు పైన ఏర్పాటుచేసిన గుడారాలలో రాత్రి బస పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటుందన్నారు. ఐటీడీఏ గిరిజన మ్యూజియం ఏర్పాటుకు ఐటీడీయో పిఓ ఎంతగానో కృషి చేశారన్నారు. భద్రాచలం కి వచ్చిన భక్తులు మరియు పర్యాటకులు రాత్రి బస చేసి మరుసటి రోజు మ్యూజియం, బోజ్జికుప్ప బెండలంపాడు ట్రాకింగ్ చేసేలా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి దీవులను చూడాలనుకున్న వారు మన కిన్నెరసాని లో పర్యటించాల్సిందిగా కోరారు. ఈ ఏర్పాట్లు అన్నింటిని మహిళా సమాఖ్య ద్వారా సభ్యులు ఏర్పాటు చేయడం జరిగిందని నీ ద్వారా మహిళా సమాఖ్య అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

ప్రస్తుతం ఈ రివర్ ఫెస్టివల్ లో పరిమిత సంఖ్యలో అనుమతిస్తున్నామని, మార్చ్ వరకు ఈ రివర్ ఫెస్టివల్ ను కొనసాగిస్తామని కలెక్టర్ తెలిపారు. ఉత్తర ద్వారదర్శనానికి విచ్చేసే భక్తులు ద్వార దర్శనం అనంతరం భారీ కెట్లు దాటవద్దని ప్రశాంతంగా దైవ దర్శనం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## తెప్పోత్సవం, వైకుంఠ ద్వార దర్శన మహోత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు భాద్యతగా విధులు నిర్వర్తించాలి..

**సెక్టార్ల వారీగా కేటాయించిన అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 8/ అక్షరం న్యూస్ : ఈ నెల 9,10వ తారీఖులలో జరగనున్న తెప్పోత్సవం మరియు వైకుంఠ ద్వారదర్శన ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు. ఈ రోజు భద్రాచలంలోని ఏఎస్పీ కార్యాలయం నందు గల కాన్ఫరెన్స్ హాలులో సెక్టార్ల వారీగా కేటాయించబడిన అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారికి పలు సూచనలు చేయడం జరిగింది. అత్యంత వైభవంగా జరగనున్న తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శన ప్రదేశాలలో విధులు నిర్వర్తించే అధికారులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. 1300 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పార్కింగ్ ఏర్పాట్లు మరియు ట్రాఫిక్ రెగ్యులేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ రెండు రోజుల పాటు భద్రాచలం పట్టణంలో జరిగే ఉత్సవాలకు పోలీసు వారు సందర్భానుసారంగా విధించే ఆంక్షలకు ప్రజలు సహకరించాలని కోరారు.

## జర్నలిస్ట్ శ్రీనివాస్ కు మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు పరామర్శ..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ, జనవరి 8 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ ఇస్నపల్లి శ్రీనివాసరావు మూడు రోజుల క్రితం హార్ట్ స్ట్రోక్ బారినపడి ఖమ్మం ఓ ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స తీసుకుంటూ ఉన్నారు. విషయం తెలుసుకున్న తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ఖమ్మం హాస్పటల్ కు ఆయన సహచరులతో వెళ్లి శ్రీనివాస్ ను పరామర్శించారు, దాదాపు రోజంతా ఆయన శ్రీనివాస్ తోనే ఉండి పరిచర్యలు చేశారు. అనారోగ్యం కలగడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు అధైర్య పడవద్దని సమస్యలు రావడం సాధారణమే, అయినా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితి గురించి ఆసుపత్రి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు త్వరగా కోలుకునేందుకు తగు వైద్య సహకారం అందించాలని వైద్యులను ఆయన కోరారు. ప్రజా సమస్యల తీర్చడమే కాదు,వ్యక్తిగత జాగ్రత్తలు కూడా అవసరమేనని ఈ సందర్భంగా ఆయన శ్రీనివాస్ కు తెలియజేశారు. అంతేకాకుండా శీఘ్రమే కోలుకొని మళ్ళీ ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలపై మీ వాణీ వినిపించాలని అట్టి కృప దేవుడు మీకు సమృద్ధిగా అనుగ్రహించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు, అదేవిధంగా తల్లాడ రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు,ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల ప్రధాన కార్యదర్శి దుగ్గి దేవర వెంకటలాల్ శ్రీనివాస్ ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు..

## సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళాశాల నూతన పేరెంట్స్ కమిటీ నియామకం

**పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు గా సంబోజి శేఖర్,పేరెంట్స్ కమిటీ ఉపాధ్యక్షులుగా సంబోజి సునీల్, ఇతరులు నియామకం**



చొప్పదండి/కరీంనగర్,జనవరి 08 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణంలోనిసాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళాశాల నూతన పేరెంట్స్ కమిటీ అధ్యక్షులుగా సంబోజి శేఖర్,ఉపాధ్యక్షులు గా సంబోజి సునీల్, పాముల రమణ, బి రాజేష్. ప్రధాన కార్యదర్శిగా జావాజీ దేవేందర్, కోశాధికారిగా లంక అజయ్ కుమార్. ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిర్ర తిరుపతి. కార్యదర్శిగా లిఖిత ముఖ్య సభ్యులుగా స్వాతి, భూమయ్య, అనిల్, రాజు, పేరెంట్స్ కమిటీగా నియామకం అయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ విద్యార్థులకు ఏ సమస్య వచ్చిన పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ స్వాతి ఆధ్వర్యంలో పేరెంట్ కమిటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాల నిగ్గు తేల్చే తెలుగు దినపత్రిక “అక్షరం”

**- ముత్తారం మండల తహసిల్దార్ పి. సుమన్...**

**తహసిల్దార్ కార్యాలయంలో అక్షరం 2025 ఆంగ్ల క్యాలెండర్ ఆవిష్కరణ...**



పెద్దపల్లి జిల్లా /ముత్తారం /జనవరి 8 (అక్షరం న్యూస్): ముత్తారం మండల కేంద్రంలోని తన కార్యాలయంలో తహసిల్దార్ పి. సుమన్ సిబ్బందితో కలిసి బుధవారం రోజున అక్షరం దినపత్రిక 2025 ఆంగ్ల క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి అక్షరం ప్రజా సమస్యలపై రామబాణంలా సంధిస్తూ, అవినీతి, అక్రమాల నిజాల నిగ్గు తేల్చుతూ, సమస్యలు సత్వరమే పరిష్కారం అయ్యే విధంగా వినూత్నంగా వార్త కథనాలు ప్రచురించడంలో అక్షరం దినపత్రిక దిట్ట అని అన్నారు. ప్రజల పక్షాన నిలుస్తూ, ప్రజా సమస్యలను ప్రతిబింబించేలా, సామాజిక రాజకీయ ఆర్థిక అంశాలపై విశ్లేషణాత్మకమైన వివరణలను జోడించి వార్తలు రాస్తూ పత్రికా రంగంలో అక్షరం దినపత్రిక తనవైన ముద్ర వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ . షఫీ, సీనియర్ అసిస్టెంట్ భవాని ప్రసాద్ ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, వీఆర్ఏ గోదరి సతీష్, సిబ్బంది, ముత్తారం మండలం అక్షరం పత్రిక ప్రతినిధి ఉజ్జెతుల రమేష్ వాల్మీకి పాల్గొన్నారు.

## గుజ్జర్లపూడి చింటు ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు అందజేసిన.. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ జనవరి (అక్షరంన్యూస్)

కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకులు గుజ్జర్లపూడి చింటు ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అందించారు. తల్లాడ మండల పరిధిలోని మంగాపురం గ్రామానికి చెందిన 6 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రతి ఇంటి, ఇంటికి వెళ్లి లబ్దిదారులకు అందించి, వారి ఆరోగ్య వివరాలు తెలుసుకొని పరామర్శించి, వారికి అందచేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాపా సుధాకర్ , దగ్గుల రఘుపతి రెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, కటికీ కిరణ్, మంగాపురం మాజీ ఉప సర్పంచ్ నరసింహారావు, రామరాజు, రామారావు, ప్రసాద్, కృష్ణ, రమేష్, ప్రేమ రాజ్, మండలం కాంగ్రెస్ నాయకులు, మహిళాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వీరన్న జాతరలో మెరుగైన సేవలు అందించాలి

- పారిశుధ్యం లోపించకుండా ప్రత్యేక శ్రద్ధ
- జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్



హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 08(అక్షరం న్యూస్):

వీరన్న బ్రహ్మోత్సవాల జాతరలో పారిశుధ్యం లోపించకుండా మెరుగైన సేవలు అందించాలని హనుమకొండ జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ పంచాయతీ సిబ్బందికి సూచించారు. బుధవారం కొత్తకొండ వీరన్న ఆలయ ప్రాంగణంలో పంచాయతీ సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. ఈ నెల 10 నుంచి 18 వరకు జరగబోయే వీరన్న బ్రహ్మోత్సవాల జాతరలో పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించనున్నట్లు తెలిపారు. జాతరలో ప్రత్యేకంగా 178 మంది సిబ్బంది సేవలు అందించనున్నట్లు తెలిపారు. జాతర పరిసరాలను మూడు జోన్లుగా, 9 క్లస్టర్లుగా విభజించినట్లు తెలిపారు. ఒక్కో జోన్ కు ఒక ఎంపీడీవో లేదా ఎంపీ ఓ, ఒక్కో క్లస్టర్ కు ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను నియమించినట్లు తెలిపారు. జాతరలో చెత్తను సేకరించడానికి 10 ట్రాక్టర్లను,4 వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెండు షిఫ్ట్ ల వారిగా సిబ్బందిని కేటాయించినట్లు చెప్పారు. పంచాయతీ కార్యదర్శులు యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ షరిపోద్దిన్, భీమదేవరపల్లి ఎం పీ ఓ నాగరాజు, ఎల్కతుర్తి ఎం పీ ఓ రవిబాబు, శాయంపేట ఎం పీ ఓ రంజిత్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహ నిర్మాణ శంకుస్థాపన...

- స్టేజి పినపాక గ్రామం నుంచి భారీ కారుల ర్యాలీ...
- ముఖ్య అతిథి గా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 8 ( అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామానికి క్రీస్తు శేషులు కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గురువారం ఉదయం 10:30 గంటలకు ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారు. ఈ కార్యక్రమం అనంతరం నూతనకల్ గ్రామంలో సహకార సంఘ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. కావున తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుకాపా. సుధాకర్ కోరారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం

**మణికొండ మున్సిపాలిటీ అభివృద్ధి పనుల ప్రారంభంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్**



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 08/ అక్షరం న్యూస్:

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో సమస్యల పరిష్కారమే ధ్యేయమని నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే రూ.50.65 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. అందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 9 వ వార్డు అల్కాపూర్ టౌన్షిప్ లో పార్క్- 1 అభివృద్ధి పనులకు రూ.104 లక్షల అంచనా వ్యయంతో శంకుస్థాపన, 7వ వార్డులో స్పెక్ట్రమ్ విల్లాల దగ్గర రూ.50 లక్షల అంచనా వ్యయంతో బాక్స్ కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన, 7 వ వార్డులోని వెంకటేశ్వర కాలనీలోని అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం, 6 వ వార్డులో 2023-2024 సాధారణ నిధుల నుంచి హెచ్ఆర్‌సికి అలీజాపూర్‌లో సెంట్రల్ లైటింగ్స్ ప్రారంభం, 5 వ వార్డులోని ఫ్రెండ్స్ కాలనీ ప్రధాన రహదారి వద్ద సీసీ రోడ్డు కోసం రూ.50 లక్షల అంచనా వ్యయంతో శంకుస్థాపన, 13వ వార్డులోని పోచమ్మ కాలనీలోని కమ్యూనిటీ హాల్ ను ప్రారంభం,13 వ వార్డులోని లక్ష్మీ నగర్ లో నిర్వహించిన బటర్ ఫ్లై పార్క్ ప్రారంభం, 12 వ వార్డు లో బీఆర్సీ మల్లన్న ఆలయం వద్ద నుండి అశోకా లివియానో అపార్ట్మెంట్ వరకు, బీఆర్సీ బీరప్ప దేవాలయం నుండి లాంకోహిల్స్ సర్కిల్ వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు అభివృద్ధిని విస్తృత పరుస్తున్నానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ శ్వేతా కిరణ్, కమిషనర్ ప్రదీప్ కుమార్, కౌన్సిలర్లు రామకృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ, పురుషోత్తం, శైలజ, కావ్య శ్రీరాములు, లావణ్య నరేష్, వందన, పద్మారావు, కో ఆప్షన్ సభ్యులు అహ్మద్ షా ఖాన్, డిఈ శివ సాయి, ఏఈ సంజయ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, రవికాంత్ రెడ్డి, నార్సింగి ఏఎంసి డైరెక్టర్ లక్ష్మి శ్రీ, బాల్ రెడ్డి, కుమార్, అఖిల్, రమేష్, కస్తూరి శ్రవణ్, జగన్, శరత్, శ్రీనివాస్, నిలేశ్, శ్రవణ్, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్‌డీ పట్టా పూర్తి చేసిన సులోమి స్నేహలతను సన్మానించిన తోటి ఉపాధ్యాయులు

రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 08/ అక్షరం న్యూస్:

ఇటీవల సెంట్రల్ యూనివర్సిటీ నుండి విద్యాబోధన విభాగంలో పిహెచ్ డి పూర్తి చేసిన ఆంగ్ల స్కూలు అసిస్టెంట్ సలోమి స్నేహలతను శివరాంపల్లి ఆంగ్ల స్కూలు కాంప్లెక్స్ లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ సమక్షంలో శివరాంపల్లి ఉపాధ్యాయ బృందం, ఆంగ్ల భాషా కంప్లెక్ ఉపాధ్యాయులందరూ ఘనంగా సన్మానించారు. ఉన్నత విద్యలో పిహెచ్ డి చేయడం ఎంతో సంతోషకరమని,స్నేహలత ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రధానోపాధ్యాయులు కిషన్ తో పాటుగా పాఠశాల ఉపాధ్యాయులు,స్కూలు కాంప్లెక్స్ కు హాజరైన ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పడమటి శ్రీధర్ రెడ్డి,యూటీఎఫ్ జిల్లా బాధ్యులు వెంకటప్ప,పీఆర్‌టీయూ మండల బాధ్యులు సుదర్శన్,ఎస్టీయూ మండల బాధ్యులు వెంకటయ్య,ఈఎల్‌టీఏ అధ్యక్షులు మొగులయ్య,పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు అనురాధ,డాక్టర్ రూపాదేవి,ఉపాధ్యాయులు అంజయ్య,నరసింహచారి,వేంకటేశ,మాధవి,కవిత,సులక్షణ,శ్రీదేవి,యామిని,కరుణాకర్,రత్నప్రభ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గోర్ బంజారా రత్న అవార్డుకు ఎంపికైన ఎల్ హెచ్ పి ఎస్. ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ జనవరి 8 (అక్షరంన్యూస్)

అఖండ భారత్ బంజారా శస్త్రవీర్ అండ్ రైటర్ భూషణ్ అవార్డు గ్రహీత కళాకారుడు అయినా భూక్య కృష్ణ నాయక్ ద్వారా మహారాష్ట్రలోని పౌరా దేవి సంస్థ నుండి ఆల్ ఇండియా బంజారా రత్న పురస్కారానికి ఎంపిక అయ్యారు. తల్లాడ మండల పరిధిలోని రంగంబంజర్

గ్రామానికి చెందిన ధర్మిక గురువు సన్యాసి డాక్టర్ రామ్ రావు మహారాజ్ బంజారా యొక్క నాలుగో వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం సందర్భంగా సామాజిక సేవ

మరియు సామాజిక సహకారం ద్వారా మీరు చేసిన విశిష్ట కృషికి గౌరవ సూచనంగా జాతీయ సన్యాసి డాక్టర్ రామరావు మహారాజ్ జాతీయ గోర్ బంజారా రత్న అవార్డు సామాజిక అభివృద్ధి సమైక్య (భారతదేశం) మీరు రెండేళ్ల 2025 కి ఎంపికయ్యారు అని తెలిపారు.

బాబు సింగ్ జి మహారాజ్ ఎమ్మెల్యే లెజిస్లేటివ్ కౌన్సెలింగ్ మహారాష్ట్ర తీర్థ క్షేత్రం. పౌర క్షేత్రం మహారాష్ట్ర ఆయన పాద కమలం నుండి. 11.1.25 నా బోర్ బంజారా రత్న అవార్డును మీకు అందించటం జరుగుతుందని తెలియజేశారు.

# బిజెఎంసి పిఅండ్ టీ కాలనీలో సమస్యలను పరిష్కరించాలి

**కమిషనర్ శరత్ చంద్రకు వినతి పత్రం అందించిన కాలనీవాసులు**



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 08/ అక్షరం న్యూస్: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పి అండ్ టీ కాలనీ బ్లాక్ ఏ,బి,సి,డి, స్పెషల్ బ్లాక్ లలో స్లీపింగ్ పనులు జరగడంలేదని సోషల్ వర్క్స్ అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ ఫిరాసత్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి హాఫీజ్ ఖాన్ కుతుబ్బిదిన్, కాలనీవాసులు కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్రకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానికంగా రోడ్లు లైన్లో పై పారిశుద్ధ్యం లోపించిందని అన్నారు. నెలల తరబడి సమస్య ఉన్న స్వీపర్లు శుభ్రపరచడం లేదన్నారు. హిదయ స్కూల్ ఎదురుగా తరచు డ్రైనేజీ పొంగిపొర్లుతున్నందున బీజేఎంసీ సంబంధిత ఇంజనీర్ శానిటేషన్ సిబ్బంది స్పందించాలన్నారు. దీంతోపాటు సి బ్లాక్ లో హైమాస్ట్ పోల్స్ ఏర్పాటు అయ్యేలా చూడాలని కోరారు. ఈ మేరకు అధికారులు సానుకూలంగా స్పందించినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హమీద్, గవర్నమెంట్ ప్రిన్సిపల్, జాఫర్, అసోసియేషన్ ఇతర సభ్యుల ప్రతినిధి బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి నుంచి గౌతమి నగర్ వరకు వెలుగుల జలుగులు





జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్థానిక గౌతమి నగర్ సెంటర్ నుండి ఎన్టీపీసీ ఏ టైప్ గేట్ వరకు స్ట్రీట్ లైట్లు లేక రాత్రి వేళల్లో ఎన్నో ప్రమాదాలు జరిగి, ఎంతో మంది చనిపోయిన ఘటనలు అనేకం..గడిచిన పదేండ్లలో ఏ ఒక్క నాయకుడు పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రస్తుతం ఈ రోడ్ వీధి దీపాల వెలుగుల మయంగా మారింది. నిన్న మొన్నటి వరకు కటిక చీకటిలో ఉన్న ఈ రోడ్లు ఇప్పుడు దీపాలతో వాహనదారులకు ఏ లాంటి ఇబ్బందులు లేకుండా మారింది. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గెలిచిన మొదలు ప్రమాదాలు పునరావృతం కాకూడదనే ఉద్దేశంతో టి యు ఎఫ్ ఐ డి సి నిధులు కేటాయించి త్వరితగతిన పనులు పూర్తయ్యేలా అధికారులను ఆదేశించగా నేడు ఆ స్ట్రీట్ లైట్లు అందుబాటులోకి రావడం జరిగిందనీ కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.

# నిరుద్యోగ నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ వి నరేందర్ రెడ్డి



ఓదెల/పెద్దపల్లి జనవరి 08(అక్షరం న్యూస్) ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి బుధవారం ఓదెలలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయాన్ని దర్శించుకుని ఓదెల లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్లో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ . తనకు సుమారు 55 ఆల్ఫో ర్స్ విద్యా సంస్థలకు ఉన్నాయని ఈసారి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం నుండి పోటీ చేస్తూ ప్రచారంలో భాగంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగిందని మిత్రులందరికీ సహకరించాలని అదేవిధంగా హైదరాబాద్ తరహాలో ఉత్తర తెలంగాణలో మినీ స్టేడియం కోసం ప్రయత్నిస్తానని తెలిపారు. అది లాబాద్ జిల్లాలో గిరిజన యూనివర్సిటీ కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా గ్రంథాల యాల నెలవారీ పే స్కేల్ జూన్ లోగా పెండింగ్ బకాయిలు వచ్చేటట్లు చూస్తానని అన్నారు. పట్టభద్రులు అన్ని రంగాల్లో ముందుండే టట్లు చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రంశెట్టి మునీందర్, తాలపర్తి తిరుపతిరావు, గట్టుయాదవ్, హరిహర ట్రేడర్స్ ఏంబాడి శ్రీకాంత్, మాజీ సర్పంచ్ అంకం రమేష్, బ్రహ్మచారి, బోడకుంట రాజేశం, పల్కపాటి రాజేశం, కొలనూరు మాజీ ఎంపిటిసి దొద్దే శంకర్, విద్యావేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పినపాక ప్రెస్ క్లబ్ పై విజయం సాధించిన బయ్యారం పోలీస్ టీం....

**-క్రీడలతోటి మానసిక ఉల్లాసం... ఎస్సై రాజ్ కుమార్...**



భద్రాద్రికొత్తగూడెం,పినపాక, జనవరి 8(అక్షరంన్యూస్):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం మద్దులగూడెం గ్రామం లో సంక్రాంతి పండుగ సందర్భంగా కొర్సా బాలకృష్ణ సహకారంతో పాయం యువసేన ఆధ్వర్యంలో క్రికెట్ ,వాలీబాల్ టోర్నీలను నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం చివరి లీగ్ మ్యాచ్ పినపాక ప్రెస్ క్లబ్ వర్సెస్ బయ్యారం పోలీస్ మధ్య జరిగింది. ఈ మ్యాచ్ ను ఇ .బయ్యారం ఎస్ఐ రాజ్ కుమార్ టాస్ వేసి ప్రారంభించారు. టాస్ గెలిచిన పినపాక ప్రెస్ క్లబ్ తొలుత బ్యాటింగ్ చేశారు. కెప్టెన్ ఇన్నింగ్స్ తో నాగేంద్రబాబు బ్యాటకు పని చెప్పడంతో నిర్ణీత 10 ఓవర్లలో 64 పరుగులు చేశారు. ఈ టోర్నమెంట్లో ఇదే అత్యధిక స్కోరు చేసిన జట్టుగా పినపాక ప్రెస్ క్లబ్ నిలిచింది. 65 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన పోలీస్ టీం ఓపెనర్లు గా కెప్టెన్ ఎస్సై రాజ్ కుమార్, గోవిందు లు పవర్ ప్లే లో సిక్సర్లు బౌండరీ ల మోత మోగించడంతో మ్యాచ్ వారి చేతిలోకి పూర్తిగా వెళ్లిపోయింది. ప్రెస్ క్లబ్ చివరి వరకు పోరాడినప్పటికీ పరజయం తప్పలేదు తొమ్మిది వికెట్ల తేడాతో బయ్యారం పోలీస్ విజయం సాధించి అత్యధిక స్కోరును చేదించిన జెట్టుగా నిలిచింది.బౌలింగ్లో విఫలం కావడంతో ప్రెస్ క్లబ్ కు ఓటమి చవిచూసింది.ఆరో ఊర్లో చివరి బంతి వేసిన కొంపెల్లి సంతోష్ కు వికెట్ దొరకడంతో ఓపెనర్ల స్పీడ్ కు బ్రేక్ వేసి మరో రికార్డు నమోదు కాకుండా కాపాడారు. ఈ సందర్భంగా ఎస్సై రాజకుమార్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటమి అనేది సహజమేనని ఓటమిపాలైన వారు ఎవరు కూడా నిరుత్సాహ పడకూడదని ఓటమి కూడా ఒక అనుభవంగా స్వీకరించాలని అలా స్వీకరించిన రోజే మరెన్నో విజయాలు పొందుతామని తెలియజేశారు. యువత చెడు మార్గంలో ప్రయాణించకుండా క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని క్రీడలు ఆడడం ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని అనారోగ్య సమస్యలు దరి చేరవని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, కొర్సా బాలకృష్ణ,పినపాక సీనియర్ పాత్రికేయులు బూర శంకర్, తోట గంగాధర్, బిల్లా నాగేందర్, కీసర సుధాకర్ రెడ్డి, ప్రజా గాయకులు సిద్దల హుస్సేన్, కొంపెల్లి సంతోష్, గాడుదుల దిలీప్, రేసు కోటేశ్వరరావు, క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# గోపాల్ పేట గ్రామంలో రూ.1.89 కోట్ల గంజాయి కాల్చివేత...



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 16 (అక్షరంన్యూస్)

ఖమ్మం జి ల్లాలోని మూడు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో 71 కేసుల్లో పట్టుబ డిన 757 కేజీల గంజాయిని బుధవారం కాల్చివేశారు. కాల్చివేసిన గంజాయి విలువ రూ.1.89 కోట్లు ఉంటుందాని అంచనావేశారు. ఖమ్మం ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి అదేశాల మేరకు ఖమ్మం 2, వైరా, సింగరేణి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు నాగేందార్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డిలతోపాటు అసిస్టేంట్ కమిషనర్ జి . గణేష్‌లు ఈ కాల్చివేత కార్యక్రమంలో పాల్గోన్నారు. ఈ గంజాయిని ఖమ్మం జి ల్లా గోపాల్ పేట గ్రామం, తల్లాడ మండలంలోని ఉన్న ఏ డబ్ల్యు ఎం కన్సటింగ్ లిమిటేడ్‌లో కాల్చివేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోటే గ్రామాలకు మెరుగైన రోడ్ సౌకర్యం విజయ రమణారావు



ఓదెల/ పెద్దపల్లి జనవరి 08(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని పొత్కపల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్ వరకు 25 కోట్లతో నిర్మిస్తున్న డబుల్ రోడ్డు నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోటే ప్రతి గ్రామానికి మెరుగైన రోడ్ సౌకర్యం కలుగుతుందని అదేవిధంగా అభివృద్ధితో పాటు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు అదేవిధంగా గ్రామీణ రోడ్లను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యచరణలతో ముందుకు వెళుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి సింగల్ వీడియో డైరెక్టర్ బోంగోని శ్రీనివాస్ కట్కూరి కవిత సోమిరెడ్డి నాయకులు అంబాల కొమరయ్య రెడ్డి రజనీకాంత్ పడాల రాజు అంకం రమేష్ ఆకుల మహేందర్ బోడ కుంటి శంకర్ బోడ కుంటి చిన్నస్వామి చీకట్ల మొండయ్య తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు


# ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం

**మణికొండ మున్సిపాలిటీ అభివృద్ధి పనుల ప్రారంభంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్**

రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 08/ అక్షరం న్యూస్:

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో సమస్యల పరిష్కారమే ధ్యేయమని నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే రూ.50.65 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. అందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 9 వ వార్డు అల్కాపూర్ టౌన్షిప్ లో పార్క్- 1 అభివృద్ధి పనులకు రూ.104 లక్షల అంచనా వ్యయంతో శంకుస్థాపన, 7వ వార్డులో స్పెక్ట్రమ్ విల్లాల దగ్గర రూ.50 లక్షల అంచనా వ్యయంతో బాక్స్ కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన, 7 వ వార్డులోని వెంకటేశ్వర కాలనీలోని అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం, 6 వ వార్డులో 2023-2024 సాధారణ నిధుల నుంచి హెచ్ఆర్‌సికి అలీజాపూర్‌లో సెంట్రల్ లైటింగ్స్ ప్రారంభం, 5 వ వార్డులోని ఫ్రెండ్స్ కాలనీ ప్రధాన రహదారి వద్ద సీసీ రోడ్డు కోసం రూ.50 లక్షల అంచనా వ్యయంతో శంకుస్థాపన, 13వ వార్డులోని పోచమ్మ కాలనీలోని కమ్యూనిటీ హాల్ ను ప్రారంభం,13 వ వార్డులోని లక్ష్మీ నగర్ లో నిర్వహించిన బటర్ ఫ్లై పార్క్ ప్రారంభం, 12 వ వార్డు లో బీఆర్సీ మల్లన్న ఆలయం వద్ద నుండి అశోకా లివియానో అపార్ట్మెంట్ వరకు, బీఆర్సీ బీరప్ప దేవాలయం నుండి లాంకోహిల్స్ సర్కిల్ వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు అభివృద్ధిని విస్తృత పరుస్తున్నానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ శ్వేతా కిరణ్, కమిషనర్ ప్రదీప్ కుమార్, కౌన్సిలర్లు రామకృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ, పురుషోత్తం, శైలజ, కావ్య శ్రీరాములు, లావణ్య నరేష్, వందన, పద్మారావు, కో ఆప్షన్ సభ్యులు అహ్మద్ షా ఖాన్, డిఈ శివ సాయి, ఏఈ సంజయ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్, నాయకులు మల్లేష్, రవికాంత్ రెడ్డి, లక్ష్మి శ్రీ, బాల్ రెడ్డి, కుమార్, అఖిల్, రమేష్, కస్తూరి శ్రవణ్, జగన్, శరత్, శ్రీనివాస్, నిలేశ్, శ్రవణ్, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## రైతుల అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేయాలి..... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రతి వ్యవసాయ క్లస్టర్ పరిధిలో 25 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు..
రైతు బీమా క్లెయిమ్ లు సకాలంలో పూర్తి చేయాలి..
ఎరువుల కొరత ఎక్కడ రాకుండా చర్యలు తీసుకోవాలి..
ఆయిల్ పామ్ సాగు, రైతు భీమా, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్, క్రాప్ బుకింగ్, తదితర అంశాలపై సంబంధిత అధికారులతోసమీక్షించిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 8 (అక్షరంన్యూస్)

జిల్లాలోని రైతుల అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయిల్ పామ్ సాగు, రైతు భీమా, ఎరువుల లభ్యత, క్రాప్ బుకింగ్ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ప్రతి క్లస్టర్ పరిధిలో రైతు భీమా క్రింద వచ్చిన క్లెయిమ్, ఎల్.ఐ.సి. కు సమర్పించిన క్లెయిమ్, చెల్లింపులు ఆలస్యానికి కారణాలు, వాటిని ఎలా సరి చేస్తారు వంటి పలు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,లి ఖమ్మం జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఇప్పటి వరకు రైతు బీమా క్రింద 420 దరఖాస్తులు వస్తే వ్యవసాయ శాఖ నుంచి 347 దరఖాస్తులు ఎల్.ఐ.సి. కు సమర్పించడం జరిగిందని, 311 రైతు కుటుంబాలకు సహాయం క్లెయిమ్ సొమ్ము అందిందని, 36 పురోగతిలో ఉన్నాయని అన్నారు.జిల్లాలో 73 రైతు బీమా దరఖాస్తులు ఎల్.ఐ.సి. కు సమర్పించకపోవడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. వ్యవసాయ అధికారులు సంబంధిత మండలాల తహసిల్దార్ లతో సమన్వయం చేసుకుంటూ డెత్ సర్టిఫికెట్ లు త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. రైతు మరణించిన సమయంలో దుఖంతో ఉండే రైతు కుటుంబాన్ని కొంత ఆదుకునే ఉద్దేశంతో ప్రభుత్వం రైతు బీమా పథకం అమలు చేస్తుందని, నిర్ణిత సమయంలో రైతులకు తప్పనిసరిగా చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. వ్యవసాయ అధికారులు మానవీయ దృక్పథంతో పని చేయాలని, రైతులు అందించిన దరఖాస్తులలో ఏవైనా డాక్యుమెంట్ లేకపోతే మనమే వాటిని సమకూర్చే మార్గం తెలియజేయాలని కలెక్టర్ అన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా హార్టికల్చర్ అధికారి ఎం.వి. మధుసూదన్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, హార్టికల్చర్ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీకి సిద్ధం..

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి..
మల్లేమడుగు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 8 (అక్షరంన్యూస్)

ప్రభుత్వ లక్ష్యం మేరకు సంక్రాంతి లోపుడబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలంలోని మల్లెమడుగు గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. మల్లెమడుగు గ్రామంలో మూడు బ్లాక్ లలో నిర్మిస్తున్న 84 ఇండ్లు, పరిసరాలను కలెక్టర్ తిరిగి క్షుణంగా పరిశీలించారు. ఇండ్ల నిర్మాణం పూర్తి దశలో ఉన్న చిన్న, చిన్న పనులను రెండు రోజులలో పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సంక్రాంతి లోపు అర్హులైన నిరుపేద లబ్దిదారులను ఎంపిక చేసి ఇండ్ల పంపిణీకి సిద్ధం చేయాలని అన్నారు.

డబుల్ బెడ్ రూం ఇండ్లలో నివసించే వారికి కావలసిన మౌళిక సదుపాయాలు సమకూర్చాలని అదేశించారు. మల్లెమడుగులో 84, కూసుమంచి మండలం దుబ్బ తండ లో 29, నేలకొండపల్లి మండలం ఆచార్లగూడెం లో 18, మొత్తం 131 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, వీటిని పేదలలో నిరుపేదలకు, అర్హులైన వారిని ఎంపిక చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి శ్రీనివాసరావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం అర్బన్, రూరల్ మండల తహశీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో సెంట్రల్ లైటింగ్ సిస్టంను ప్రారంభించిన కౌన్సిలర్ శ్వేతా కిరణ్



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 08/ అక్షరం న్యూస్: మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందని మున్సిపల్ కౌన్సిలర్ శ్వేత కిరణ్ అన్నారు. వార్డుకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చొరవ చూస్తానని స్పష్టం చేశారు. బుధవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో హెచ్ఆర్డీసీఎల్ రేడియల్ రోడ్డులో ఏర్పాటు చేసిన లైటింగ్ సిస్టం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డిలతో కలిసి కౌన్సిలర్ శ్వేతా కిరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్వేత కిరణ్ మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నట్లు వివరించారు.ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండగా ముందుకు పోతున్నట్లు వివరించారు.

ఈ మేరకు ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదురైన తన దృష్టికి తీసుకురావాలని పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రదీప్ కుమార్, కౌన్సిలర్లు రామకృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ, పురుషోత్తం, శైలజ, కావ్య శ్రీరాములు, లావణ్య నరేష్, వందన, పద్మ రావు, కో ఆప్షన్ సభ్యులు అహ్మద్ షా ఖాన్, డిఈ శివ సాయి, ఏఈ సంజయ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్, నాయకులు మల్లేష్, రవికాంత్ రెడ్డి, లక్ష్మి శ్రీ, బాలిరెడ్డి, కుమార్, అఖిల్, రమేష్, కస్తూరి శ్రవణ్, జగన్, శరత్, శ్రీనివాస్, నిలేశ్ , శ్రవణ్, భారత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఏర్పాటుతో పదిరెట్లు

# పెరగనున్న ఆస్తిపన్ను

- కార్పొరేషన్ ఏర్పాటుతో ఆగనున్న ఉపాధిహామీ పథకం
- కార్పొరేషన్ ఏర్పాటు ఏకపక్ష నిర్ణయం... సరైంది కాదు
- కొత్తగూడెం,పాల్వంచ మరియు సుజాతనగర్ గ్రామాలు బౌగోళికంగా కలసి వున్న ప్రాంతాలు కావు
- గ్రామపంచాయతీలు అర్బన్ మురికి వాడలుగా మారటం ఖాయం న్యాయవాది :జలసూత్రం శివరాం ప్రసాద్




భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జనవరి.08/అక్షరం న్యూస్: అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ మరియు మున్సిపల్ కార్పొరేషన్ లో మన గ్రామ పంచాయితీలకు కలపటం వలన మౌలిక సదుపాయాలు లేదా సౌకర్యాలలో ఎటువంటి మెరుగుదల లేకపోగా మనపై ఆస్తి పన్నులు మరియు ఇతర ఛార్జీలు ఇప్పుడున్న దానికి 10 రెట్లు పెరుగుతాయి. ఆ విధంగా మనపై భారాలు పెరిగి మనం ఆర్థికంగా నష్టపోవటం తప్ప ఈ కుడా లేదా కార్పొరేషన్ వలన మనకు కలిగే లాభం ఏమీ వుండదు. అంతే కాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు ఐదు వేల మంది ఉపాధి కూలీలు ఉపాధిహామీ పథకం కు దూరం కనున్నారు. వీరంతా నెలకు సుమారు ఏడువేల రూపాయలు సంపాదించి తమ కుటుంబాలను పోషించుకునే వారు కానీ కార్పొరేషన్ ఏర్పాటుతో ఇక కార్పొరేషన్ ఏరియాలలో ఉపాధి హామీ పథకం అమలు కానందున వారి ఉపాధి ప్రశ్నార్థకమే. ప్రధానంగా గ్రామాల్లోని వ్యవసాయ కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించే సంక్షేమ కార్యక్రమం ఉపాధి హామీ పథకంలో నష్టం వాటిల్లడం అనేది అతి ముఖ్యమైన విషయం. మున్సిపల్ మరియు కార్పొరేషన్ ప్రాంతాల్లో ఇటువంటి పథకం అందుబాటులో లేదు, ఇది మన గ్రామస్తులకు నష్టం కలిగిస్తుంది. విలీన ప్రతిపాదన వలన మన గ్రామాలకు చెందిన పేదలు ఉపాధి కోసం దూర ప్రాంతాలకు వలస పోవా ల్సిన దుస్థితి దాపురిస్తుంది.

### కనుమరుగు కానున్న సుజాతనగర్ గ్రామపంచాయతీ

తెలంగాణ ప్రభుత్వం కొత్తగూడెం అర్బన్ డెవలప్ మెంట్ (కుడా) అథారిటీ మరియు కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ లను ఏర్పాటు చేస్తూ మన ఉమ్మడి సుజాతనగర్ గ్రామపంచాయితీ ( ఇప్పటి 7 గ్రామపంచాయతీలు) వాటిలో విలీనం చేస్తూ తీసుకున్న నిర్ణయం మన సుజాతనగర్ గ్రామ అస్థిత్వాన్ని పూర్తిగా మరుగున పర్చేదిగా వుంది, దశాబ్దాల చరిత్ర కలిగిన మన సుజాతనగర్ గ్రామం కనుమరుగు కానున్నదని కొత్తగూడెం పట్టణ ప్రముఖ న్యాయవాది జలసూత్రం శివరాం ప్రసాద్ ఆరోపించారు.




తెలంగాణ ప్రభుత్వం కొత్తగా 22 కొత్త అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలను ఒకే రోజులో ఎటువంటి ముందస్తు ప్రజా సంప్రదింపులు లేకుండా ఏర్పాటు చేసింది. అందులో భాగంగా మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలను మన సుజాతనగర్ గ్రామాన్ని కలిపి కొత్తగూడెం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. అదే విధంగా పై మూడు ప్రాంతాలను కలిపి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ కేబినేట్ తీర్మానించింది. ఈ నిర్ణయాలు అసంబద్ధమైనవే కాకుండా అసమంజసమైవని, కొత్తగూడెం, పాల్వంచ మరియు మన సుజాతనగర్ గ్రామాలు బౌగోళికంగా కలసి వున్న ప్రాంతాలు కావు.మూడు ప్రాంతాల మధ్య 10 కిలో మీటర్ల చొప్పున దూరం వుండటమే కాకుండా వాటి మధ్య షెడ్యూలు ప్రాంత మండలాలైన లక్షీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్ విస్తరించి వున్నాయి.ఇలా బౌగోళికంగా కలసి లేని ప్రాంతాలను కలిపి మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు చేయటం ఏ విధంగా సాధ్యమో ప్రభుత్వం వివరించాలి. ఈ నిర్ణయాలు మన సుజాతనగర్ గ్రామ సుపరిపాలన, పర్యావరణంపై భారీ ప్రతికూల ప్రభావాలను చూపుతాయి. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే గ్రామీణ ప్రాంతమైన మన సుజాతనగర్ ను పట్టణీకరణ చేసింది.ఈ నిర్ణయాలు తీసుకునే ముందు ప్రభుత్వం కానీ స్థానిక శాసనసభ్యులు కానీ ఎటువంటి ప్రజా సంప్రదింపులు నిర్వహించలేదు.

కొత్తగూడెం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ఏర్పాటు,కార్పోరేషన్ లో కలపటం అంతిమంగా రాజ్యాంగం హామీ ఇచ్చిన విధంగా 3వ శ్రేణి పాలనలోని స్థానిక ప్రభుత్వాలలో భాగమైన మన గ్రామపంచాయతీల అధికారాలను లాక్కుంటుంది. చివరికి స్థానిక స్వపరిపాలనను పూర్తిగా తుడిచిపెట్టేస్తుంది. మన గ్రామ పంచాయితీలు స్వయంప్రతిపత్తిని కోల్పోయి అభివృద్ధి రుసుములను యూడీఏలకు, కార్పోరేషన్ కు మళ్లించడంతో అభివృద్ధిని కోల్పోతాయి.

పట్టణ ప్రాంత విస్తరణలో భాగంగా కొత్తగూడెం కార్పోరేషన్ లో సుజాతనగర్ గ్రామాన్ని ఉమ్మడి సుజాతనగర్ గ్రామపంచాయతి ఇప్పటి 7 గ్రామపంచాయతీలు) కలపటం ద్వారా మన గ్రామంలోని సారవంతమైన వ్యవసాయ భూమిని నివాస ప్రాంతాలుగా మార్చడానికి దారితీస్తుంది. భూమి విలువలు పెరుగుతాయి, వ్యవసాయం మరియు చిన్న మరియు గ్రామీణ పరిశ్రమలను దెబ్బతీస్తాయి. అడవులు, చెట్లు, కొండలు, నీటి వనరులు, సహజ నీటి మార్గాలు చివరికి బంజరు భూములుగా మారతాయి. ధనవంతులు తమ ప్రయోజనాల కోసం ఉత్తమమైన భూములను స్వాధీనం చేసుకుంటారు, అవి సాధారణంగా ఉత్పాదకత లేనివిగా మారి సమాజ ప్రయోజనాలకు ఉపయోగపడవు.

ఈ రకమైన మార్పు పర్యావరణం మరియు జీవావరణ శాస్త్రానికి ముప్పుగా ఉంటుంది. ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడిన మన గ్రామాలు విలీనం జరిగితే రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ పథకాలు రెండింటిలోనూ గణనీయమైన ప్రయోజనాలను కోల్పోతాము. ప్రధానంగా గ్రామాల్లోని వ్యవసాయ కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించే సంక్షేమ



కార్యక్రమం ఉపాధి హామీ పథకంలో నష్టం వాటిల్లడం అనేది అతి ముఖ్యమైన విషయం. మున్సిపల్ మరియు కార్పోరేషన్ ప్రాంతాల్లో ఇటువంటి పథకం అందుబాటులో లేదు, ఇది మన గ్రామస్తులకు నష్టం కలిగిస్తుంది. విలీన ప్రతిపాదన వలన మన గ్రామాలకు చెందిన పేదలు ఉపాధి కోసం దూర ప్రాంతాలకు వలస పోవా ల్సిన దుస్థితి దాపురిస్తుంది.

### గ్రామపంచాయతీలు అర్బన్ మురికి వాడలుగా మారటం తప్ప ప్రయోజనం లేదు

బాధిత ప్రజలైన మన గ్రామ పంచాయతీల ప్రజలతో సరైన సంప్రదింపులు లేదా నోటిఫికేషన్ లేకుండా ప్రతిపాదన చేసారు. ప్రతిపాదన అంగీకరించే ముందు గ్రామస్తులను విశ్వాసంలోకి తీసుకోవాలి కానీ అటువంటి ప్రక్రియ లేకుండానే ఏకపక్ష నిర్ణయం తీసుకోవటం సరైనది కాదు. పట్టణ పరిధిలోకి వస్తే రానున్న కాలంలో రియల్ ఎస్టేట్ విస్తరించి జీవనోపాధి కోల్పోతాము. కార్పోరేషన్ వలన దూర ప్రాంతమైన గ్రామీణ ప్రాంతమైన సుజాతనగర్ మరియు ఇతర గ్రామపంచాయతీలు అర్బన్ మురికి వాడలుగా మారటం తప్ప ఎటువంటి అభివృద్ధి వుండదు.సంపద ఇప్పటికే అభివృద్ధి చెందిన కొత్తగూడెం పాల్వంచలలో కేంద్రీక్రితమై అసమానతలకు దారి తీస్తుంది. అంతే కాదు పట్టణ ప్రాంత అవ లక్షణాలైన డ్రగ్స్, గంజాయి,వ్యభిచారం తదితర అవాంఛిత పోకడలకు ఆవాసాలుగా మన గ్రామాలు మారే అవకాశం వుంది. ఈ నిర్ణయాలకు వ్యతిరేకంగా మన సుజాత నగర్ ఉమ్మడి గ్రామం ప్రస్తుత ఏడు గ్రామ పంచాయితీలైన సుజాతనగర్, నర్సింహ సాగర్, నిమ్మలగూడెం, నాయకులగూడెం, కోమటిపల్లి, మంగపేట, లక్ష్మీదేవిపల్లి గ్రామాల ప్రజలు ప్రత్యక్ష పోరటాలకు చేయవలసిన అవసరం వుంది.

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పద్మశాలి సంఘం నాయకులు

రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 08/ అక్షరం న్యూస్:

రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో పద్మశాలి సోదరులకు తన వంతు సహకారం అందిస్తానని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. శంషాబాద్ పద్మశాలి సంఘం సభ్యులు పులిపాటి పాండు ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పద్మశాలి సోదరులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ. పద్మశాలిల సమస్యల పరిష్కారానికి సహకరిస్తానని అన్నారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609

## క్రిస్టియన్ మైనారిటీలు ఉచిత కుట్టు మిషన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలి....

**జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ**

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 8 (అక్షరంన్యూస్)

తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా "ఇందిరమ్మ మహిళా శక్తి పథకం" క్రింద అందించు ఉచిత కుట్టు మిషన్ల కొరకు క్రిస్టియన్ మైనారిటీ మహిళలు ఆన్లైన్ వెబ్ సైట్ %స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% లో ఈ నెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.కనీసం 5వ తరగతి విద్యార్హత కలిగి, 21 నుండి 55 సంవత్సరాల వయస్సు గల నిరుపేద, నిరాశ్రయులు, వితంతువు, విడాకులు అయిన మహిళలు, అనాధ, ఒంటరి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, ఆన్ లైన్ చేసిన తర్వాత దరఖాస్తుతో పాటు బిసి-సి కుల ధృవీకరణ పత్రం/ బాప్టిసమ్ సర్టిఫికేట్, తెల్ల రేషన్ కార్డు / ఆహారభద్రత కార్డ్, తెల్ల రేషన్ కార్డు / ఆహారభద్రత కార్డ్ రెండూ లేకపోతే గ్రామీణ ప్రాంతం వారికి లక్షన్నర, పట్టణ ప్రాంతం వారికి రెండు లక్షలు మించకుండ ఆదాయ ధృవపత్రం, నివాస ధ్రువీకరణకు ఆధార్ కార్డు, వయస్సు ధృవీకరణ కొరకు ఓటర్ ఐడి కార్డ్/ఆధార్ కార్డ్, తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ ద్వారా నేర్చుకున్న టైలరింగ్ సర్టిఫికేట్, విద్యార్హత సర్టిఫికెట్ కాపీలను జత చేసి సమీకృత జిల్లా కలెక్టరేట్ రెండవ అంతస్థు ఎస్-29 లోగల జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి కార్యాలయములో సమర్పించాలని, ఇతర వివరాల కొరకు సెల్ నెంబర్ 9704003002 నందు సంప్రదించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నెహ్రూ యువ కేంద్ర వరంగల్ ఆధ్వర్యంలో యాంటీ నార్కోటిక్స్ అవగాహన కార్యక్రమాలు




వరంగల్ జిల్లా /బొల్లికుంట వాగ్దేవి /అక్షరం న్యూస్ :

గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం పట్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.నెహ్రూ యువ కేంద్ర వరంగల్ ఆధ్వర్యంలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో తెలంగాణ గంజాయి మత్తు పదార్థాల నియంత్రణ పై బొల్లికుంట లోని వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం, సరఫరా, అక్రమ రవాణా, విక్రయం నివారణకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుంది అని అన్నాడు.ఈ చర్యల యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడం, నేర ప్రవర్తనలను అరికట్టడం, యువతను పదార్థాల వలన కలిగే ప్రమాదాల నుంచి కాపాడడం అని తెలిపాడు.గంజాయి,నార్కొటిక్ డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ గా కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నాడు.గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, వినియోగంపై నిఘా ఉంచి సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు చేపట్టాలన్నాడు.యువత గుట్కా,మత్తు పదార్థాలకు అలవాటు పడితే ప్రమాదకరమైన రోగాల బారిన పడి ప్రాణాలకే ప్రమాదమని,తద్వారా కుటుంబాలు రోడ్డు బారిన పడుతారు అని తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో ఉన్నత అధికారులు తదితరులు పాల్గున్నారు.

## లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 08/ అక్షరం న్యూస్:

తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమానికి చొరవ చూపుతున్నట్టు వివరించారు. బుధవారం రాజేంద్రనగర్ తహశీల్దార్ కార్యాలయంలో రాజేంద్రనగర్ మండల షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజలకు షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకాలతో ఆదుకుంటున్నారని అన్నారు. పేదింటి యువతులు వివాహం చేసుకోవడానికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. గత పాలనలో పేదలు ఎన్నో ఇబ్బందులు పడేవారని, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకాలు వచ్చాక పేదలకు ఈ పథకం చేరువ చేయడం సంతోషంగా ఉందన్నారు. 395 షాదీ ముబారక్ చెక్కులు, 87 కళ్యాణ లక్ష్మి మొత్తం 482 చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాములు ఆయా వార్డ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు నాయకులు, ధనంజయ్, భాస్కర్ గౌడ్, పడమటి శ్రీధర్ రెడ్డి, ఎం. ప్రభాకర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చదువుకోసం చేసే సేవ శాశ్వతంగా నిలిచిపోతుంది

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు విద్యార్థులు క్రమ పద్ధతిన కృషి చేయాలి..**
- **ఎన్ఆర్ఐ, సహారా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ల్యాప్‌టాప్ లు, సైకిల్స్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్..**




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 8 (అక్షరంన్యూస్)

సమాజంలో నలుగురికి ఉపయోగపడే పనులు చేస్తూ సేవలు అందించే వారే శాశ్వతంగా నిలిచిపోతారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం సహారా మినిస్టరీ, తానా పౌండేషన్ సహకారంతో డిస్ట్రిక్ ఎన్ఆర్ఐ పౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాలుగు లక్షల విలువ చేసే 8 ల్యాప్‌టాప్‌లు, 4 సైకిల్స్, దివ్యాంగులకు ఎలక్ట్రానిక్ ట్రై సైకిల్స్ లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. రఘునాధపాలెం కేజీబీవి విద్యార్థులకు అవసరమైన 20వేల రూపాయిలతో సమకూర్చిన సైన్స్ ల్యాబ్ పరికరాలను కలెక్టర్ అందజేశారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,లి విద్యార్థుల విద్యా అవసరాలను తీర్చేందుకు ముందుకు వచ్చిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాటలకే పరిమితం కాకుండా విద్యార్థుల శ్రేయస్సు గురించి ఆలోచించి వసతులు కల్పించడం సంతోషకరమని అన్నారు. ఖమ్మం అంటే సేవకు ప్రతిరూపంగా దాతలు ముందుకు వస్తున్నారని కలెక్టర్ కొనియాడారు. సమాజంలో మనం చేసిన సేవే శాశ్వతంగా గుర్తుంటుందని తెలిపారు.

సమాజం కోసం పనిచేసే వారికి విలువ ఉంటుందని అన్నారు. విద్యార్థులు జీవితంలో ఎదగడంతో పాటు ఇతరులకు సహాయం చేసే ఆలోచనతో ఉండాలని, మన గ్రామాలను, జిల్లాను బాగు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జీవిత లక్ష్యాలను నిర్దేశించుకుని, దాన్ని సాధించేందుకు చేయాల్సిన పనులు క్రమ పద్ధతి ప్రకారం పూర్తి చేయాలని అన్నారు.

ఖమ్మం జిల్లా ప్రజలు తాము ఎదుగుతూ, తోటి వారికి చేయతనిచ్చే గొప్ప మనసు కలవారని ఇలాంటి జిల్లాల్లో కలెక్టర్ గా పని చేయడం తనకు ఒక గొప్ప అవకాశంగా భావిస్తున్నానని అన్నారు.

విద్యార్థులు మనతోపాటు మన స్నేహితులు కూడా బాగా చదువుకునేలా ప్రోత్సహించాలని, అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణతో చదివితేనే గొప్ప విజయాలు సాధ్యమవుతాయని కలెక్టర్ అన్నారు.

అవకాశాలను అందిపుచ్చుకొని ఆయుధాలుగా మలుచుకుని అద్భుతాలను సాధించే దిశగా విద్యార్థులు ప్రయాణించాలని ఆకాంక్షించారు.

సహారా మినిస్ట్రీస్, ఎన్ఆర్ఐ ఫౌండేషన్, తానా ఫౌండేషన్, రోటరీ వంటి సంస్థలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దటానికి కృషి చేస్తున్నాయని వారు అందించే సహాయాలను అందిపుచ్చుకొని లక్ష్యాలను చేదించేలా కష్టపడి మంచి జీవితంలోకి అడుగు పెట్టాలని కలెక్టర్ అన్నారు.

విద్యార్థులు ఆధునిక టెక్నాలజీని అవగాహన చేసుకుని సంస్థలు అందించే లాప్ టాప్ లను జీవితపు పురోగమనానికి ఉపయోగించుకోవాలని సూచించారు.

సహారా మినిస్ట్రీస్ అధ్యక్షులు లాల్ బహుదూర్ శాస్త్రి మాట్లాడుతూలి విదేశాలలో సేవలందిస్తున్న సంస్థలు స్థానికంగా తమ సంస్థ కలిసి పని చేయడం ఈ ప్రాంత విద్యార్థులకు కలిసి వచ్చే అంశమని దాతలు అందించే సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎన్నారై ఫౌండేషన్ అధ్యక్షులు బోనాల రామకృష్ణ, కార్యదర్శి బండి నాగేశ్వరరావు, పసుమర్తి రంగారావు, కొంగర పురుషోత్తం, మునుకుంట్ల సుబ్బారావు, మానసిక శిక్షకులు రాణా ప్రతాప్ నున్న కృష్ణప్రియ, తుళ్లూరి నిర్మల, దొడ్డపనేని కృష్ణారావు, వాసిరెడ్డి అర్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం...

- **రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**
- **స్వయం సహాయక సంఘాల ద్వారా వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి..**
- **త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం..**
- **స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై**
- **జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ..ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 8 (అక్షరంన్యూస్)

రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఉదయం ప్రజా భవన్ నుండి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క), దేవాదాయ శాఖామాత్యులు కొండ సురేఖ, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసి వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి, ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిపై జిల్లా కలెక్టర్ లతో ఉప ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో ఖమ్మం క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. లిఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ,లి మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని, అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటు లోకి తెస్తున్నామన్నారు. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు.

మహిళా సంఘాలు సోలార్ ప్లాంట్ల ఏర్పాటులో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని, మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుందని, ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుందని, చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.

వీడియో సమావేశంలో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 4 ప్రదేశాల్లో 24 ఎకరాల స్థలాన్ని సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు గుర్తించినట్లు, ఇంకనూ 150 ఎకరాల మేర స్థలం పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాలతో తదుపరి చర్యలకు కార్యాచరణ చేస్తున్నట్లు తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్డీవో సన్యాసయ్య, విద్యుత్ ఎస్ఇ సురేందర్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిడి విజయలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 08/ అక్షరం న్యూస్:

కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయుల సంక్షేమానికి కట్టుబడి ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాజేంద్రనగర్ మండల శాఖ క్యాలెండర్ను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మౌలిక సదుపాయాలను కల్పించిందని అన్నారు. ఉపాధ్యాయులు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని పరిష్కారానికి చొరవ చూపుతామని వివరించారు. అనంతరం పీహెచ్డీ పట్టా పొందిన మైలార్ దేవ్‌పల్లి ఉన్నత పాఠశాల ఆంగ్లం బోధిస్తున్న ఉపాధ్యాయురాలు సలోమిని ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికై నిరంతరం తపించే నాయకుడు, మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజంలో నిష్ణాతుడు పడమటి



శ్రీధర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పుట్టాపాక ప్రవీణ్ కుమార్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఏవి సుధాకర్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాలకృష్ణ, వెంకటయ్య, నాయకులు సుష్మ, మాధవి స్నేహలత సలోమీ, శివరాంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, నర్సింహ చారి, సీనియర్ ఉపాధ్యయులు అంజయ్య, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యయులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609